


వేములవాడ విచ్చేసిన మంత్రి శ్రీధర్‌బాబుకు ఆయన సతీమణి శైలజా రామయ్యర్ అధికారిణి హోదాలో పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు.

# మనం

జనం కోసం అక్షర యజ్ఞం..

హైదరాబాద్ - శుక్రవారం- 22- నవంబర్ - 2024 సంపుటి : 8 సంచిక : 333 పేజీలు : 8 వెల : రూ.5

HYDERABAD | KARIMNAGAR | NIZAMABAD | NALGONDA | MAHABUBNAGAR | WARANGAL | KHAMMAM | GUNTUR | TIRUPATI | KURNOOL | ELURU | VISHAKAPATNAM | ANANTHAPURAM | KADAPA



మోదీకి గయానా, డొమినికా దేశాల అత్యున్నత పురస్కారాలు

2






లోక్‌మంథన్ 2024 ప్రారంభోత్సవానికి హైదరాబాద్ విచ్చేసిన రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు స్వాగతం పలుకుతున్న సీఎం రేవంత్, డిప్యూటీ సీఎం భట్టి. ప్రదర్శనను ప్రారంభిస్తున్న వెంకయ్య నాయుడు, కళా ప్రదర్శన

## మూసీని అడ్డుకుంటే

# కుక్క సావే..



## బుల్డోజర్లు ఎక్కించైనా ప్రాజెక్టు చేపడతాం

- నది ప్రక్షాళన చేసి తీరుతాం
- మూసీ ఒక వరం కావాలి
- తీర ప్రాంత ప్రజలకు ఉద్యోగ, ఉపాధి, రాజకీయ అవకాశాలు
- నదులను కబ్జా చేస్తే మనుగడే ప్రశ్నార్థకం
- రాబోయే రోజుల్లో యాదవులకు అధిక సీట్లు
- ఎక్స్ వేదికలో సీఎం రేవంత్ రెడ్డి

**హైదరాబాద్, నవంబర్ 21,మనం న్యూస్:** మూసీ పునరుజ్జీవ ప్రాజెక్టును అడ్డుకోవాలని చూసేవారు కుక్కచావు చస్తారని సీఎం రేవంత్ రెడ్డి హెచ్చరించారు. బుల్డోజర్లు ఎక్కించి అయినా ప్రాజెక్టును చేపట్టి తీరతామని ప్రకటించారు.మూసీ నదిని ప్రక్షాళన చేసి హైదరా బాద్‌ను అంతర్జాతీయ స్థాయి నగరంగా అభివృద్ధి చేయాలని ప్రభుత్వం భావిస్తుందని, ఎన్ని శక్తులు అడ్డుపడినా ప్రక్రియ పూర్తి చేసే బాధ్యతను కాంగ్రెస్ పార్టీ తీసుకుంటుందని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు.

**మూసీ ఒక వరం కావాలి..**

''నదుల వెంట నాగరికత వర్ధిల్లాలి నదులను కబళిస్తే.. మనిషి మనుగడే ప్రశ్నార్థకమవుతుంది. ప్రజా ఆరోగ్యం,పటిష్ఠ ఆర్థికం, పర్యావరణ కోణాల్లో ప్రపంచ స్థాయి ప్రమాణాలతో అభివృద్ధి చెందాల్సిన హైదరాబాద్‌కు మూసీ ఒక వరం కావాలి. కానీ, శాపంగా మిగిలిపోకూడదు. మూసీ ప్రక్షాళన చేయాలన్నదే ప్రజా ప్రభుత్వ సంకల్పం. ఈ తరానికే కాదు.. తరతరాలకు మేలు చేసే నిర్ణయం. ఈ నిర్ణయానికి అండగా నిలవాలి'' అని సీఎం రేవంత్ రెడ్డి కోరారు. ఈ మేరకు ట్విట్టర్లో(ఎక్స్)లో రేవంత్ ఓ పోస్ట్ చేశారు.

**ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తాం..**

కాగా.. మూసీ పరీవాహక ప్రాంతం మురికి కూపంగా మారి.. హైదరాబాదీలకు విష వాయువులు అందిస్తుందని, దుర్భరంగా మారిన వారి జీవన విధానం మార్చేందుకు మూసీని ప్రక్షాళన చేసి, పునరుద్ధరించాలని నిర్ణయం తీసుకున్నామన్నారు. మూసీ వెంట నరకం అనుభవిస్తోన్న పేదవారికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తామన్నారు. రాబోయే రోజుల్లో యాదవులకు అత్యధికంగా సీట్లు ఇస్తామని, కార్పొరేటర్లు, ఎమ్మెల్యే, ఎంపీ, ప్రజాప్రతిని దులుగా అవకాశాలు పెంచి నాయకులుగా తీర్చిదిద్దే బాధ్యత ...మిగతా 2లో



## ఆదానీని అరెస్ట్ చేయాలి

సెబీ చీఫ్‌ను విచారించాలి

గౌతమ్‌కు రక్షణగా మోదీ

కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ

2



ఆదానీపై అమెరికాలో

## కేసు..దర్యాప్తు

## 9 నుంచి అసెంబ్లీ

సర్పంచ్ ఎన్నికలపై ప్రత్యేక 'కసరత్తు'


ప్రతిపక్షాలపైనా దాడికి తయారీ



**హైదరాబాద్,నవంబర్ 21(మనం న్యూస్):** డిసెంబర్ 9వ తేదీ నుంచి శాసనసభ సమావేశాలు ప్రారంభం కానున్నాయి. సమావేశాలతో పాటు మంత్రివర్గ విస్తరణ మీద కూడా ప్రభుత్వం ఫోకస్ పెట్టిందని తెలుస్తోంది. ప్రభుత్వ వర్గాలు అందించిన సమాచారం ప్రకారం... సమావేశాల్లో పలు కీలక చట్టాల ఆమోదానికి సర్కారు సిద్ధమవుతున్నది. సర్పంచ్ ఎన్నికలు, ఆసరా పెన్షన్ మొత్తం పెంపు, ఆర్ఓఆర్ చట్టం అమోదం, కులగణన సర్వే, తదితర అంశాలపైనా సమావేశాల్లో చర్చించే అవకాశాలున్నాయి. పంచాయతీ ఎన్నికలపై ప్రభుత్వ కసరత్తు పూర్తయినందున త్వరలో సర్పంచ్ ఎలక్షన్స్ నిర్వహించాలని భావిస్తోందట. ఈ ఎన్నికల్లో గెలవడానికి అవసరమైన నిర్ణయాలను కూడా అసెంబ్లీ సెషన్‌లో తీసుకుంటుందని వార్తలు వినిపిస్తున్నాయి. ఆసరా పెన్షన్, రైతు భరోసా పథకం కింద ఇచ్చే మొత్తాన్ని పెంచేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు సమాచారం. ఎలక్షన్ ముందు పెన్షన్, రైతు భరోసాను పెంచితే ప్రభుత్వానికి మంచి పేరుతో పాటు పార్టీకి మైలేజీ వస్తుందని భావిస్తున్నారట. అసెంబ్లీ సమావేశాలు, పంచాయతీ ఎన్నికల మీద ఫోకస్ పెట్టిన సీఎం రేవంత్.. ఇంకోవైపు ప్రతిపక్షాలను కూడా టార్గెట్ చేయనున్నారు. ఇందులో భాగంగానే కొండపోచమ్మ సాగర్ దగ్గరలోని మాజీ మంత్రి హరీష్ రావు ఫామ్ హౌజ్‌పై విచారణ జరిపించే అంశంపైనా సభలో చర్చించి నిర్ణయం తీసుకోనున్నట్టు వార్తలు వెలువడుతున్నాయి.

## 90శాతం చికిత్స మండల కేంద్రాల్లోనే

దామోదర రాజనర్సింహ



2

ఉక్రెయిన్‌పై

## క్షిపణి దాడి



**మాస్కో, నవంబర్ 21:** రష్యా తొలిసారి ఉక్రెయిన్‌పై ఖండాంతర క్షిపణితో దాడి చేసింది. ఈ విషయాన్ని గురువారం కీవ్ వాయుసేన వెల్లడించింది. డెనిపర్ నగరంలోపై ఈ దాడి జరిగినట్లు పేర్కొంది. కచ్చితంగా ఏ రకం క్షిపణిని ప్రయోగించారో మాత్రం వెల్లడించలేదు. దీంతోపాటు ఎక్స్-47ఎం2 కింజల్ బాలిస్టిక్ క్షిపణిని కూడా ప్రయోగించినట్లు తెలిపింది. మరోవైపు ఉక్రెయిన్ ఆరోపణలపై స్పందించేందుకు రష్యా నిరాకరించింది. దీనిపై చెప్పేందుకు ఏమీ లేదని క్రెమ్లిన్ ప్రతినిధి దిమిత్రి పెస్కోవ్ పేర్కొన్నారు. ఇది తమ సైనికులను అడిగాల్సిన ప్రశ్న అని ...మిగతా 2లో

## కులగణనపై కుట్రలు చేస్తున్నరు

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం: ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క



**హైదరాబాద్, నవంబర్ 21(మనం న్యూస్) :** దేశానికే రోల్ మోడల్‌గా ఉండే విధంగా తెలంగాణలో కులగణనను నిర్వహిస్తున్నామని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. కుల గణన అడ్డుకోవాలని కొందరు ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. ఎందరు, ఎన్ని కుట్ర చేసినా కుల గణనను విజయవంతం చేస్తామని అన్నారు. గురువారం గాంధీభవన్లో మీడియా సమావేశం నిర్వహించారు. తమ ప్రభుత్వం పలు సంక్షేమ పథకాలను అమలు చేస్తుందని చెప్పారు. మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు అందిస్తూ.. ఆ వడ్డీనీ సైతం ప్రభుత్వం కట్టనుందని స్పష్టం చేశారు. మహిళ సంఘాలతో వెయ్యి మెగా ఓల్ట్ విద్యుత్ ఉత్పత్తికి ఒప్పందం చేసుకున్నామని పేర్కొన్నారు.ప్రజా ప్రభుత్వం ప్రజలతో మమేకం అవుతూ ప్రజల సమస్యలు తెలుసుకుంటుందని దానికోసం ముఖాముఖీ జరిగిందని అన్నారు. తమను నమ్మి ఓటేసిన ప్రజల అభిప్రాయాలను,ఇబ్బందులను తెలుసుకునేం దుకు ఈ కార్యక్రమం తీసుకున్నామని ...మిగతా 2లో

లగచర్ల ఘటనపై సీఎస్, డీజీపీకి

# ఎన్‌హెచ్ఆర్సీ నోటీసులు

రెండు వారాల్లో నివేదికకు ఆదేశం.. లగచర్లకు ప్రత్యేక బృందాన్ని పంపాలని నిర్ణయం

**హైదరాబాద్, నవంబర్ 21 (మనం న్యూస్) :** లగచర్ల ఘటనపై జాతీయ మానవ హక్కుల కమిషన్ స్పందించింది. రెండు వారాల్లో నివేదిక ఇవ్వాలని సీఎస్‌కు, డీజీపీకి జాతీయ మానవహక్కుల కమిషన్ నోటీసులు జారీ చేసింది. పరిశీలన కోసం లగచర్లకు బృందాన్ని పంపాలని నిర్ణయించింది. ఔషధ(ఫార్మా) పరిశ్రమల ఏర్పాటుకు స్థలసేకరణ నిమిత్తం వికారాబాద్ జిల్లా దుద్యాల మండలం లగచర్ల గ్రామంలో నిర్వహించ తలపెట్టిన గ్రామసభ రణరంగమైన విషయం తెలిసిందే. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్న కొడంగల్ నియోజకవర్గంలో జరిగిన ఈ ఘటన రాష్ట్రవ్యాప్తంగా కలకలం ...మిగతా 2లో

బీఆర్ఎస్ మహాధర్నాకు

## హైకోర్టు గ్రీన్ సిగ్నల్..


అనుమతి నిరాకరణపై

కేటీఆర్ ఆగ్రహం

నేడు ఖమ్మం మార్కెట్‌లో

పత్తి కొనుగోలు చేయాలని

ఉదయం 7 గంటలకు ధర్నా



2

## పోలీసులపై హైకోర్టులో కోర్టు ధిక్కరణ పిటిషన్

**హైదరాబాద్, నవంబర్ 21:** లగచర్ల ఘటనలో పోలీసులపై హైకోర్టులో కోర్టు ధిక్కరణ పిటిషన్ దాఖలైంది. సుప్రీంకోర్టు మార్గదర్శకాలకు విరుద్ధంగా తన భర్త పట్నం నరేందర్ రెడ్డి అరెస్టు జరిగిందని పట్నం శృతి హైకోర్టులో పిటిషన్ ధాఖలు చేశారు. పోలీసులపై కోర్టు ధిక్కరణ చర్యలు తీసుకోవాలని పిటిషన్‌లో పేర్కొన్నారు. ఒక వ్యక్తిని అరెస్టు చేసే సమయంలో అనుసరించాల్సిన నిబంధనలు పాటించలేదని పిటిషనర్ పేర్కొన్నారు. డీ.కే బసు కేసులో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును పిటిషన్‌లో శృతి పేర్కొన్నారు. ప్రతివాదులుగా ఐజీ వి.సత్యనారాయణ, వికారాబాద్ ఎస్పీ కె. నారాయణరెడ్డి, బొమ్మరాస్‌పేట ఇన్‌స్పెక్టర్ శ్రీధర్రెడ్డి, ఎస్ఐ మహమ్మద్ అబ్దుల్ రవూఫ్‌లను పిటిషనర్ చేర్చారు. ...మిగతా 2లో

# మోదీకి గయానా, డొమినికా దేశాల అత్యున్నత పురస్కారాలు

(మొదటి పేజీ తరువాయి)

అవార్డులను భారతీయులకు అంకితం చేసిన ప్రధాని

జార్జిటౌన్, నవంబర్21: భారత ప్రధానమంత్రి నరేంద్రమోదీ మరో అరుదైన గౌరవం లభించింది. గయానా, డొమినికా దేశాలు ప్రధానిని తమ అత్యున్నత పురస్కారాలతో సత్కరించాయి. ప్రస్తుతం గయానా పర్యటనలో ఉన్న మోదీ ఈ రెండు పురస్కారాలను అందుకున్నారు.

ప్రపంచ దేశాలకు మోదీ అందిస్తున్న సహాయ సహకారాలకు గానూ.. గయానా కూడా తమ దేశ అత్యున్నత పురస్కారం 'ది ఆర్డర్ ఆఫ్ ఎక్సెలెన్స్'ను ప్రకటించింది. ఈ అవార్డును ఆ దేశాధ్యక్షుడు మహమ్మద్ ఇర్ఫాన్ ప్రధాని మోదీకి అందించారు. ఈ అత్యున్నత పురస్కారం స్వీకరించిన నాలుగో విదేశీ నేత మోదీనే కావడం విశేషం.



అంతకుముందు.. డొమినికా కూడా ప్రధానికి పురస్కారాన్ని అందజేసింది. కొవిడ్ సమయంలో తమ దేశానికి భారత్ అందించిన సహకారాన్ని గుర్తిస్తూ ఆ దేశ అధ్యక్షురాలు సిల్వానీ బర్టన్.. ప్రధాని మోదీని నేడు 'డొమినికా అవార్డ్ ఆఫ్ ఆనర్'తో సత్కరించారు. ఈ సందర్భంగా రెండు దేశాలకు ప్రధాని మోదీ క తజ్ఞతలు తెలియజేశారు. ఈ పురస్కారాలను కోట్లాది మంది భారత ప్రజలకు అంకితం చేస్తున్నట్లు తెలిపారు.

# ఆదానీని అరెస్ట్ చేయాలి

**ఢిల్లీ, నవంబర్ 21:** లంచం ఆరోపణలపై అమెరికాలో కేసు నమోదైన అదానీ గ్రూప్ ఛైర్మన్ గౌతమ్ అదానీని తక్షణమే అరెస్ట్ చేయాలని కాంగ్రెస్ అగ్రనేత, ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ డిమాండ్ చేశారు. సెబీ చీఫ్ మాధభి పురీబచ్ పైనా విచారణ జరిపించాలన్నారు. గురువారం పార్టీ కేంద్ర కార్యాలయంలో పార్టీ ప్రధాన కార్యదర్శి జైరాం రమేశ్‌తో కలిసి మీడియాతో మాట్లాడారు. ఈసందర్భంగా ప్రధాని మోదీపై మరోసారి విమర్శలు ఎక్కుపెట్టారు.



అమెరికా, భారత చట్టాలను అదానీ ఉల్లంఘించారనే విషయంపై ఇప్పుడు స్పష్టత వచ్చిందని రాహుల్ గాంధీ అన్నారు. మోదీ, అదానీల బంధం భారత్‌తో ఉన్నంత వరకే సురక్షితమన్నారు. తాజా ఆరోపణలపై తక్షణమే జేపీసీతో విచారణ జరిపించాలన్నారు. శీతకాల సమావేశాల్లో ఈ అంశాన్ని లేవనెత్తుతామన్నారు. తన అవినీతి ద్వారా దేశ ఆస్తులన్నీ అదానీ కొల్లగొట్టారని ఆరోపించారు. ఆయనను వెంటనే అరెస్ట్ చేసి విచారిస్తే విషయాలన్నీ బయటపడతాయన్నారు. ఆయనను రక్షిస్తున్న సెబీ చీఫ్‌ను ఆ పదవి నుంచి తొలగించి ఆమె పైనా విచారణ జరపాలని డిమాండ్ చేశారు. లంచం ఆరోపణలు ఎదుర్కొంటున్న రాష్ట్రాల్లో ఏ పార్టీ అధికారంలో ఉన్నా సంబంధం లేకుండా విచారణ జరిపించాలని రాహుల్ గాంధీ కోరారు. అదానీ అరెస్టు కాదని, ఆయనపై విచారణ జరగదని నేను గ్యారంటీ ఇస్తాను. ఎందుకంటే ఆయన్ను మోదీ కాపాడుతున్నారు అని రాహుల్ గాంధీ ఆరోపించారు.


**ఆ ఆరోపణలు నిరాధారం.. అదానీ గ్రూపు స్పందన**

తమపై వచ్చిన ఆరోపణలపై అదానీ గ్రూప్ స్పందించింది. సోలార్ పవర్ కాంట్రాక్టులు దక్కించుకోవడానికి లంచం ఇవ్వజూపారంటూ వచ్చిన అభియోగాలను తోసిపుచ్చింది. అదానీ గ్రూపుపై అమెరికా ప్రాసిక్యూటర్లు చేస్తున్న ఆరోపణలు నిరాధారమని కొట్టి పారేసింది. చట్టాలకు లోబడి తమ పేర్కొన్నది.

సోలార్ పవర్ ప్రాజెక్టులు దక్కించుకోవడంలో భాగంగా అదానీ గ్రూపు రూ.2,100 కోట్లు భారత అధికారులకు లంచం ఇవ్వజూపిందన్న ఆరోపణలతో పాటు, దాని గురించి ఇన్వెస్టర్లకు తప్పుడు సమాచారం ఇచ్చారంటూ అమెరికాలో అభియోగాలు నమోదయ్యాయి. గౌతమ్ అదానీ సహా మరో ఏడుగురిపై కేసులు నమోదైనట్లు అక్కడి అధికారులు పేర్కొన్నారు. ఈనేపథ్యంలో అదానీ గ్రూపు స్టాక్స్ భారీగా పతనమయ్యాయి. ఈ వ్యవహారం రాజకీయంగానూ దుమారం రేపింది. దీంతో కాంగ్రెస్, బీజేపీల మధ్య మాటల యుద్ధానికి దారితీసింది.

అదానీ గ్రూపుపై పెద్దఎత్తున ఆరోపణలు రావడంపై ఆ గ్రూపు స్పందించింది. అవి కేవలం నేరారోపణలు మాత్రమేనని అదానీ గ్రూపు ప్రతినిధి పేర్కొన్నారు. దోషులుగా రుజువయ్యే వరకు నిందితులను నిర్దోషులుగానే భావించాల్సి ఉంటుందన్నారు. పాలనా వ్యవహారాల్లో, పారదర్శకత విషయంలో అదానీ గ్రూపు ఎప్పుడూ అత్యున్నత ప్రమాణాలు పాటిస్తుందన్నారు. తాము కార్యకలాపాలు నిర్వహించే ప్రతిచోటా వీటిని పాటిస్తూ వస్తున్నామన్నారు. చట్టాలను గౌరవిస్తూ, వాటికి లోబడి నడుచుకుంటున్నందున వాటాదారులు, భాగస్వాములు, ఉద్యోగులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అదానీ గ్రూపు ఓ ప్రకటనలో పేర్కొంది.

# బీఆర్ఎస్ మహాధర్నాకు హైకోర్టు గ్రీన్ సిగ్నల్..



**హైదరాబాద్, నవంబర్ 21, మనం న్యూస్:** మహబూబాబాద్‌జిల్లా కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ చేపట్టనున్న గిరిజన రైతు మహా ధర్నాకు హైకోర్టు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. గిరిజన రైతు ధర్నాకు అనుమతించింది. ఇందుకు సంబంధించి ఉత్తర్వులు జారీ చేసింది హైకోర్టు. సోమవారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు ధర్నా చేపట్టేందుకు హైకోర్టు అనుమతి ఇచ్చింది. వెయ్యి మందితో ధర్నా చేపట్టొచ్చని న్యాయస్థానం స్పష్టం చేసింది. అయితే బీఆర్ఎస్ మాత్రం 50 వేల మందితో మహా ధర్నా చేపడతామని మొదట ప్రకటించింది. ఇప్పుడు హైకోర్టు తీర్పుతో.. తక్కువ మందితోనే ధర్నా కార్యక్రమం నిర్వహించే అవకాశం ఉంది.

మహబూబాబాద్‌లో గిరిజన రైతుల మహాధర్నాకు అనుమతి కోరుతూ బీఆర్ఎస్ పార్టీ పోలీసుల అనుమతి కోరింది. కానీ, పోలీసులు ఈ ధర్నాకు అనుమతి నిరాకరించారు. తొలుత పోలీసులు ఎలాంటి నిర్ణయం ప్రకటించకపోవడంతో.. బీఆర్ఎస్ ముఖ్యనేతలంతా జిల్లా ఎస్పీ కార్యాలయం ముందు బైఠాయించి ధర్నా చేపట్టారు. మహా ధర్నాకు అనుమతి ఇచ్చే వరకు కదిలేది లేదని భీష్మించుకున్నారు. చివరకు ధర్నాకు పోలీసులు అనుమతి నిరాకరించడంతో హైకోర్టును ఆశ్రయించారు బీఆర్ఎస్ నేతలు. వాదనలు విన్న ధర్మాసనం.. బీఆర్ఎస్ మహా ధర్నాకు అనుమతి ఇస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.

**బీఆర్ఎస్ ధర్నాకు పోలీసులు అనుమతి** నిరాకరించడంపై ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్ తీవ్రంగా స్పందించారు. సీఎం రేవంత్‌రెడ్డి తనదైన శైలిలో విరుచుకుపడ్డారు. సోషల్ మీడియా ఎక్స్‌లో పోస్ట్ చేసిన ఆయన.. ఇదేం పాలన అంటూ సీఎంపై ఘాటైన విమర్శలు చేశారు.

**కేటీఆర్ పోస్టు సారాంశం..**

'ఇప్పుడు అక్కడ ఎన్నికలు లేవు-మరి ఈ పోలీసుల లాంగ్ మార్చ్ ఏంటి? అక్కడ గొడవలు ఏం జరగలేదు ?మరి పోలీసుల హెచ్చరికలు ఎందుకు? అసలు మహబూబాబాద్ జిల్లా మానుకోటలో ఏం జరుగుతుంది ? శాంతియుతంగా సభ నిర్వహించుకుంటామంటే అవకాశం కూడా ఇవ్వని దుస్థితి ఎందుకు వచ్చింది ? ఇది ప్రజాపాలన ఎలా అవుతుంది ? ఇది ముమ్మాటికీ నిర్బంధ పాలన, నిరంకుశ పాలన, కంచెల పాలన, కక్ష్యల పాలన, ఆంక్షల పాలన.. మొత్తంగా రాక్షస పాలన.. ఖబర్దార్ రేవంత్.. ఇది తెలంగాణ. ఎంత అణచివేస్తే అంత తిరుగుబాటు వస్తుంది. జై తెలంగాణ.' అంటూ పోస్ట్ చేశారు కేటీఆర్.

**ఖమ్మం మార్కెట్లో ధర్నా..**

బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఖమ్మం మార్కెట్లో ధర్నా చేపట్టనున్నారు. ఈ ధర్నాలో మాజీ మంత్రులు పువ్వాడ అజయ్, హరీష్ రావు, గంగుల కమలాకర్, ఖమ్మం జిల్లా బీఆర్ఎస్ నేతలు పాల్గొననున్నారు. గురువారం రాత్రికే ఖమ్మం చేరుకోనున్నారు మాజీ మంత్రులు హరీష్ రావు, గంగుల కమలాకర్. శుక్రవారం ఉదయం 7 గంటలకు పత్తి కొనుగోలు చేయాలంటూ ధర్నా చేపట్టనున్నారు.

# మూసీని అడ్డుకుంటే కుక్క సావే..

(మొదటి పేజీ తరువాయి)

కాంగ్రెస్ పార్టీ తీసుకుంటుందని సీఎం తెలిపారు.

మూసీ కాలుష్యం వల్ల ఆ నది పరీవాహక ప్రాంత ప్రజలు అణుబాంబుతో కలిగే ప్రమాదం కంటే ఎక్కువ దుష్పరిణామాలను ఎదుర్కొంటున్నారని తెలిపారు. వరంగా ఉండాల్సిన మూసీ.. శాపంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. మూసీ పునరుజ్జీవంతోనే వారికి ఆ సమస్య నుంచి విముక్తి కలుగుతుందని చెప్పారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ గంగా, సబర్మతి నదులను రూ.40 వేల కోట్లతో సుందరీకరణ చేసుకుంటే, తాను తెలంగాణ ముఖ్యమంత్రిగా మూసీ పునరుజ్జీవం చేయొద్దా? అని ప్రశ్నించారు. ప్రధాని చేసిన పనిని మెచ్చుకుంటూ.. మూసీ ప్రక్షాళనపై నకిలీ బీజేపీ నేతలు అవాకులు చవాకులు పేలుతున్నారని మండిపడ్డారు. కమీషన్ల కోసమే మూసీ ప్రాజెక్టు చేపట్టానని బీఆర్ఎస్ అంటోందని, ఈ మూసీ ప్రక్షాళన చేయకపోతే తన జన్మ దండగ అని భావోద్వేగానికి లోనయ్యారు. 'రూ.1.50 లక్షల కోట్లతో రేవంత్ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.



# లగచర్ల ఘటనపై సీఎస్, డీజీపీకి ఎన్‌హెచ్ఆర్సీ నోటీసులు

(మొదటి పేజీ తరువాయి)

రేపింది. జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, అదనపు కలెక్టర్ లింగ్యానాయక్, సబ్ కలెక్టర్ ఉమాశంకర్ ప్రసాద్, కొడంగల్ ఏరియా డెవలప్మెంట్ అథారిటీ(కడా) ప్రత్యేకాధికారి వెంకట్ రెడ్డిపై ఆయా గ్రామాల రైతులు కర్రలు, రాళ్లతో దాడులకు యత్నించారు. కలెక్టర్, అదనపు కలెక్టర్ త్రుటిలో తప్పించుకోగా కడా ప్రత్యేకాధికారి వెంకట్ రెడ్డికి తీవ్ర గాయాలయ్యాయి. ఆయన్ను తప్పించేందుకు యత్నించిన డీఎస్పీ శ్రీనివాస్రెడ్డిపైనా దాడి జరిగింది. రాష్ట్ర ప్రభుత్వం ఆర్నెల్ల కిందట దుద్యాల మండల పరిధిలో ఔషధ పరిశ్రమల స్థాపనకు శ్రీకారం చుట్టింది. రెవెన్యూ అధికారుల సర్వేలో మొత్తం 1,314.21 ఎకరాల భూమి అవసరమవుతుందని తేల్చారు. హకీంపేట గ్రామంలోపట్టా భూములు 366.34 ఎకరాలు, పోలెపల్లిలో 130.21, లగచర్లలో 156.05 ఎకరాలు సేకరించాలని నిర్ణయించారు. మిగతా 637.36 ఎకరాలు అసైన్డ్ భూములుగా గుర్తించారు.

# ఆదానీపై అమెరికాలో కేసు.. దర్యాప్తు

**న్యూఢిల్లీ:** భారత్లో భారీ సోలార్ ఎనర్జీ ప్రాజెక్టును దక్కించుకొనేందుకు గౌతమ్ అదానీ, మరో ఏడుగురుతో కలిసి అధికారులకు లంచాలు ఆఫర్ చేసినట్లు అమెరికా ఫెడరల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ ప్రకటించింది. అదే సమయంలో బ్యాంకులు, ఇన్వెస్టర్లకు తప్పుడు సమాచారం ఇచ్చి నిధులను సమీకరించేందుకు యత్నించినట్లు ప్రధానంగా ఆరోపణలు చేస్తోంది. ఈ ఆరోపణల్లో అమెరికా ఇన్వెస్టర్ల నిధులు కూడా ఉండటంతో ఆ దేశం దర్యాప్తు ప్రారంభించింది. ముఖ్యంగా రెండు అంశాలకు సంబంధించినవి. 2 బిలియన్ డాలర్ల విలువైన రెండు సిండికేట్ రుణాలకు సంబంధించిన అంశం వీటిల్లో ఒకటి. ఇక అంతర్జాతీయ ఫైనాన్షియల్ సంస్థలు ఇచ్చిన భరోసాను చూపి అమెరికా, ఇతర ప్రదేశాల్లోని మదుపర్లకు ఆఫర్ చేసిన 1 బిలియన్ డాలర్ల విలువైన బాండ్లకు సంబంధించినది రెండో ఆరోపణ.



**స్కామ్‌లో జగన్ సర్కారు పేరు?**

సోలార్ ఎనర్జీ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్తో జరిగిన ఒప్పందం స్కామ్‌లో జగన్ సర్కారు పేరు ప్రముఖంగా వినిపిస్తోంది. గత ప్రభుత్వ హయాంలో కొందరు అధికారులు 228 మిలియన్ డాలర్ల (దాదాపు రూ.1750కోట్లు) లంచాలను పుచ్చుకొన్నట్లు బ్రూక్లిన్ కోర్టులో చేసిన ఆరోపణల్లో ఉంది. ఈ స్కామ్ మొత్తం 2019-24 మధ్య చోటు చేసుకోగా.. ఆ సమయంలో జగన్ ప్రభుత్వం అధికారంలో ఉంది. 2021లో గౌతమ్ అదానీ వ్యక్తిగతంగా నాటి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌తో భేటీ అయ్యారు. నాడు విద్యుత్తు సరఫరా ఒప్పందంపై చర్చలు జరిగాయి. అదే సమయంలో 7,000 మెగావాట్ల కొనుగోలు డీల్ కుదరడానికి 'అవసరమైన ప్రతిపాదనలు' ముందుకొచ్చినట్లు ఆరోపణల్లో పేర్కొన్నారు. 2019-24 మధ్య పనిచేసిన ఓ అత్యున్నత స్థాయి వ్యక్తి హస్తం ఉన్నట్లు ఈ అభియోగాల్లో ప్రస్తావించారు.

**భారీగా విలువ కోల్పోయిన షేర్లు..**

అదానీ గ్రూప్లోని పలు కంపెనీల షేర్లు భారీగా పతనం అయ్యాయి. ఏసీసీ 10%, అదానీ ఎనర్జీ సొల్యూషన్స్ 20%, అదానీ ఎంటర్ ప్రైజెస్ 20%, అదానీ గ్రీన్ ఎనర్జీ 18%, అదానీ పోర్ట్స్ 15%, అదానీ పవర్ 14%, అదానీ టోటల్ గ్యాస్ 15%, అదానీ విల్మార్ 10%, అదానీ సిమెంట్స్ 12% నష్టపోయాయి. మొత్తంగా గ్రూప్ కంపెనీల మార్కెట్ విలువ రూ.14.28 లక్షల కోట్ల నుంచి 12.42 లక్షల కోట్లకు పడిపోయినట్లు ఫార్చ్యూన్ కథనంలో పేర్కొంది. ఈ గ్రూపులో పెట్టుబడిదారు అయిన అమెరికాకు చెందిన జీక్యూజీ పార్టనర్స్ షేర్లు కూడా 25% కుంగినట్లు సీఎన్బీసీ పేర్కొంది.

**అదానీ గ్రీన్ ఎనర్జీ ఎక్స్ఛేంజీ ఫైలింగ్..**

తాజాగా అదానీ గ్రూప్ అమెరికా డాలర్ డినామినేటెడ్ బాండ్ ఆఫరింగ్‌లో ముందుకువెళ్లకూడదని నిర్ణయించుకొంది. ఈ విషయాన్ని గురువారం స్టాక్ మార్కెట్కు అందజేసిన ఫైలింగ్లో పేర్కొంది. 'అమెరికా జస్టిస్ డిపార్ట్మెంట్, ఎస్ఈసీలు గౌతమ్ అదానీ, సాగర్ అదానీ సహా మా బోర్డు సభ్యులపై నేరాభియోగాలు మోపాయి. దీంతో ప్రతిపాదిత డాలర్ డినామినేషన్ బాండ్ల విషయంలో ముందుకువెళ్లకూడదని మా అనుబంధ సంస్థ నిర్ణయించింది'' అని పేర్కొంది. ఈ ఆఫర్ విలువ 600 మిలియన్ డాలర్లు.

**దూకుడుగా దర్యాప్తు..**

జస్టిస్ డిపార్ట్మెంట్ డిప్యూటీ అసిస్టెంట్ అటార్నీ లీసా హెచ్ మిల్లర్ స్పందిస్తూ తమ దర్యాప్తు దూకుడుగా కొనసాగుతుందని పేర్కొన్నారు. ప్రపంచంలో ఏమూలైనా అమెరికా చట్టాలను ఉల్లంఘించినా సహించబోమని వెల్లడించారు. ఇప్పటివరకు ఎఫ్బీఐ న్యూయార్క్ కార్పొరేట్, సెక్యూరిటీస్ అండ్ కమోడిటీస్ ఫ్రాడ్ అండ్ ఇంటర్నేషనల్ కరప్షన్ యూనిట్స్ దీన్ని దర్యాప్తు చేశాయి.

**ఎఫ్‌సీపీఏ చట్ట ఉల్లంఘన.**

ఈ వ్యవహారంలో అమెరికాలోని ఫారెన్ కరప్ట్ ప్రాక్టిసెస్ యాక్ట్ (ఎఫ్‌సీపీఏ) ఉల్లంఘన జరిగినట్లు అక్కడి ఏజెన్సీలు చెబుతున్నాయి. అమెరికా కంపెనీలు, వ్యక్తులు విదేశాల్లో అవినీతి పనుల్లో భాగం కాకుండా చూడటమే దీని లక్ష్యం. దీని ఉల్లంఘన అక్కడ తీవ్రమైన నేరం కింద పరిగణిస్తారు. ఈ ఆరోపణలపై అదానీ గ్రూప్ ప్రతినిధి స్పందిస్తూ త్వరలోనే తాము ఓ ప్రకటన జారీ చేస్తామని వెల్లడించినట్లు ఒక పత్రిక పేర్కొన్నది.

# పోలీసులపై హైకోర్టులో కోర్టు ధిక్కరణ పిటిషన్

(మొదటి పేజీ తరువాయి)

ప్రతివాదులుగా ఉన్న పోలీసులపై కోర్టు ధిక్కరణ చర్యలు తీసుకోవాలంటూ పట్నం శృతి కోరారు. ఈ పిటిషన్ను హైకోర్టు రేపు విచారించే అవకాశం కనిపిస్తోంది.

కాగా.. వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్‌పై దాడి ఘటన రాష్ట్ర వ్యాప్తంగా సంచలనంగా మారింది. ఈ దాడిలో పాల్గొన్న నిందితుల్లో ఒకరు.. కొడంగల్ మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ నేత పట్నం నరేందర్‌రెడ్డితో ఎక్కువసార్లు ఫోన్లో మాట్లాడినట్లు పోలీసులు గుర్తించారు. దీంతో ఈ కేసులో మాజీ ఎమ్మెల్యేను పోలీసులు అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే. హైదరాబాద్‌లోని కేబీఆర్ పార్క్లో మార్నింగ్ వాక్ చేస్తుండగా ఆయనను అదుపులోకి తీసుకున్నారు. ప్రస్తుతం చర్లపల్లి జైల్లో నరేందర్ రెడ్డి ఉన్నారు.

అయితే అరెస్ట్ సమయంలో పోలీసులు కనీస నిబంధనలు పాటించలేదంటూ పట్నం నరేందర్ రెడ్డి హైకోర్టులో క్వాష్ పిటిషన్ను దాఖలు చేశారు. దీనిపై నిన్న వాదనలు ముగిశాయి. తీర్పును హైకోర్టు రిజర్వ్ చేసింది. అరెస్టు సమయంలో పోలీసులు కనీస నిబంధనలు పాటించలేదని తెలిపారు. అరెస్టు విషయాన్ని కనీసం కుటుంబసభ్యులకు కూడా చెప్పలేదన్నారు. సుప్రీం కోర్టు తీర్పులను కింది కోర్ట్ కనీసం పరిగణలోకి తీసుకోలేదని.. అరెస్ట్ గ్రౌండ్స్‌ను చూడకుండానే పట్నం నరేందర్ రెడ్డికి రిమాండ్ విధించారని తెలిపారు. పట్నం నరేందర్‌ది అక్రమ అరెస్ట్ అని న్యాయవాది వాదించారు. 11వ తేదీ సంఘటన జరిగినప్పుడు నరేందర్ రెడ్డి అక్కడ లేరని.. సురేష్ అనే నిందితుడి కాల్ డేటా ఆధారంగా అరెస్ట్ చేశామని పోలీసులు చెబుతున్నారని పిటిషనర్ తరపు న్యాయవాది గండ్ర మోహన్ రావు వాదనలు వినిపించారు.

సీఎం రేవంత్ సంచలన నిర్ణయం

లగచర్ల ఘటనలో ప్రభుత్వాన్ని అస్థిర పరించేందుకు కుట్ర చేశారని పబ్లిక్ ప్రాసిక్యూటర్ వాదనలు వినిపించారు. కలెక్టర్ మీద, అధికారుల మీద దాడులు చేయించారని.. అన్నింటికీ ప్రధాన సూత్రధారి పట్నం నరేందర్ రెడ్డి అని వాదించారు. నరేందర్ రెడ్డి తన అనుచరులతో కలిసి స్కెచ్ వేశారని కోర్టుకు పీపీ తెలియజేశారు. ఎవరు అనుచరులు.. అతని హోదా ఏంటి అని ధర్మాసనం మరో ప్రశ్న వేయగా.. సురేష్ అనే వ్యక్తి పట్నం నరేందర్ రెడ్డి ప్రధాన అనుచరుడు అని తెలిపారు. సంఘటన జరిగిన రోజు సురేష్ ... నరేందర్ కాల్స్ మాట్లాడుకున్నారని చెప్పారు. నరేందర్‌రెడ్డిని తన ఇంట్లో అరెస్ట్ చేశామని కోర్టుకు పీపీ తెలిపారు. వాదనలు ముగిసిన అనంతరం తీర్పును హైకోర్టు ధర్మాసనం రిజర్వ్ చేసింది.

# వరుస ట్వీట్లతో ప్రభుత్వంపై దుమ్మెత్తిపోస్తున్న కేటీఆర్

**హైదరాబాద్, నవంబర్ 21:** మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ట్వీట్ల పరంపర కొనసాగుతూనే ఉంది. వరుస ట్వీట్లతో ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పిస్తున్నారు మాజీ మంత్రి. ఎక్కడా తగ్గేదేలే అన్నట్లు ప్రతీ సమస్యపై ట్విట్టర్ వేదికగా విమర్శలు గుప్పిస్తున్నారు. ప్రభుత్వానికి అనేక ప్రశ్నలు సంధిస్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ పాలనపై మాటల తూటాలు పేలుస్తూనే ఉన్నారు. తాజాగా గురుకుల పాఠశాలలో విద్యార్థుల పరిస్థితిపై, అదానికి తెలంగాణలో పెట్టుబడులకు అనుమతి ఇవ్వడంపై, అలాగే మహబూబాబాద్ జిల్లా మానుకోటలో బీఆర్ఎస్ మహాధర్నాకు అనుమతి నిరాకరించడంపై ట్వీట్లు పెడుతూ ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు. గురుకుల పాఠశాలలో విద్యార్థుల పరిస్థితి దయనీయంగా ఉందని, సరైన భోజన సౌకర్యంలేక అల్లాడిపోతున్నారన్నారు. విద్యార్థులకు అన్నం పెట్టలేని వారు.. మహిళలను కోటీశ్వరులను చేస్తారట అంటూ ఎద్దేవా చేశారు. తెలంగాణలో విద్యార్థులు, రైతులు, నిరుద్యోగుల పరిస్థితి దారుణంగా ఉందంటూ మాజీ మంత్రి ట్వీట్ చేశారు.

**కేటీఆర్ ట్వీట్లు ఇవే..**

'తల్లికి బువ్వ పెట్టనోడు చిన్నమ్మకు బంగారు గాజులు చేయించాడట! విద్యార్థులకు పరిశుభ్రమైన ఆహారం అందించలేని రేవంత్.. మహిళలను కోటీశ్వరులను చేస్తాడట! రోజుకో గురుకుల పాఠశాలలో ఆహారం వికటించి విద్యార్థుల అస్వస్థత. ఎన్నడూ లేనిది గురుకుల పాఠశాలలలో ఇప్పటి వరకు 40 మందికి పైగా విద్యార్థులు మరణం. పిల్లలు పిట్టల్లా రాలుతుంటే దిద్దుబాటు చర్యలు తీసుకోకుండా వేదికల మీదికెక్కి పిట్టలదొర మాటలు చెబుతుండు. దవాఖానల్లో విద్యార్థులు. చెరసాలలో రైతన్నలు. ఆందోళనలో నిరుద్యోగులు. జాగో తెలంగాణ'' అంటూ కేటీఆర్ ట్వీట్ చేశారు.

**అదానీతో అనుబంధం.. అరిష్టం**

''అగ్రరాజ్యం అమెరికానే మోసం చేయాలని చూసిన ఘనుడు. భారత ప్రభుత్వ అధికారులకు లంచం ఇవ్వజూపిన మోసగాడు. అదానితో కాంగ్రెస్ - బీజేపీ అనుబంధం.. దేశానికి అవమానం..అరిష్టం. రామన్నపేటలో సిమెంట్ ఫ్యాక్టరీ ఏర్పాటు కోసం ఎంత ఇవ్వజూపిండో,



మూసీలో అదానీ వాటా ఎంతో. ఇలాంటి మోసగాడికి.. దగాకోరుకా.. తెలంగాణలో పెట్టుబడుల అనుమతులు. తక్షణం అంబుజా సిమెంట్ ఫ్యాక్టరీ అనుమతులను రద్దు చేయండి. మీరు అదానీతో చేసుకున్న చీకటి ఒప్పందాలు అన్నీ బయట పెట్టాలి. తెలంగాణా ఆస్తులను కొల్లగొట్టే మీ కుయుక్తులలో మీ బడే భాయ్ వాటాఎంత.. మీ అదానీ భాయ్ వాటా ఎంత.. మీ హైకమాండ్ వాటా ఎంత?'' అని ప్రశ్నిస్తూ ట్వీట్ చేశారు కేటీఆర్.



# కులగణనపై కుట్రలు చేస్తున్నరు

(మొదటి పేజీ తరువాయి)

వివరించారు. కేసీఆర్ ప్రభుత్వం నిరంతరం గడీల ఉండే పాలన చేసిందని విమర్శించారు. కానీ, తమ ప్రభుత్వం ప్రజా పాలన చేస్తుందని ఉద్ఘాటించారు. విద్య, వైద్యం మీద ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ పెట్టి ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మిస్తున్నామని తెలిపారు. పెరిగిన ధరలకు అనుగుణంగా హాస్టల్ విద్యార్థులకు డైట్ చార్జీలు 40 శాతం పెంచి అందిస్తున్నామని చెప్పారు..చాలా పథకాలతో ప్రభుత్వం ముందుకు వెళ్తుందని స్పష్టం చేశారు.

**ఉద్యోగాలు కల్పించేలా చర్యలు..**

'కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే టీజీపీఎస్సీ ప్రక్షాళన చేసి.. 50వేల ఉద్యోగాలు భర్తీ చేశాం. పదేళ్లలో గ్రూప్- 1 పరీక్షలు సరిగ్గా నిర్వహించలేక గాలికి వదిలేశారు. బీఆర్ఎస్ నేతల కుటిల ప్రయత్నాలను తట్టుకొని ఉద్యోగాల భర్తీ చేస్తున్నాం. 60 ఐటీఐలను అడ్వాన్స్‌డ్ టెక్నాలజీతో ముందుకు వెళ్లేలా చర్యలు చేపట్టాం. ఇది పేద బడుగు బలహీన వర్గాల ప్రభుత్వం. వనరులు ప్రజలకు సమానంగా పంచాలని కోరుకునే వారు కుల గణనకు మద్దతు తెలపాలని భట్టి కోరారు.

# 90శాతం చికిత్స మండల కేంద్రాల్లోనే

**మంచిర్యాల,నవంబర్ 21, మనం న్యూస్:** రోగులకు 90శాతం చికిత్స మండల కేంద్రాల్లోనే జరగాలని తెలంగాణ వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ అన్నారు. ప్రభుత్వ వైద్యులు రోగిని తమ క్లయింట్‌గా భావించాలని చెప్పారు. మంచిర్యాలలో రూ.360 కోట్లతో చేపట్టనున్న సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రికి మంత్రులు దామోదర రాజనర్సింహ, శ్రీధర్ బాబు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో రాజనర్సింహ మాట్లాడారు. ఆస్పత్రిలో వైద్య సిబ్బంది అందుబాటులో లేరనే విమర్శ రావొద్దని వైద్యాధికారులకు సూచించారు. ఈ ప్రభుత్వం ఇప్పటికే 7 వేలకుపైగా నర్స్ పోస్టులను భర్తీ చేసిందన్న ఆయన.. ప్రతి మండలానికి 2 అంబులెన్స్‌లు సిద్ధంగా ఉండేలా చూసుకోవాలని చెప్పారు. ప్రతి 30 కిలోమీటర్లకు ఒక ట్రామా సెంటర్ ఉండేలా చర్యలు చేపడతామన్నారు.

# ఉక్రెయిన్‌పై క్షిపణి దాడి

(మొదటి పేజీ తరువాయి)

ఆయన పేర్కొన్నారు. వాస్తవానికి ఖండాంతర క్షిపణి దీర్ఘశ్రేణి ఆయుధంగా పరిగణిస్తారు. కనీసం 5,500 కిలోమీటర్ల దూరంలోని లక్ష్యాలను ఛేదించగల సామర్థ్యం ఉంటేనే దీనిని ప్రయోగిస్తారు. భూగర్భంలో ఏర్పాటు చేసిన సిలోస్ నుంచి లేదా మొబైల్ వాహనాల పై నుంచి ప్రయోగించే అవకాశం ఉంది. ముఖ్యంగా ఘన ఇంధన ఐసీబీఎంను అత్యంత ప్రమాదకారిగా పేర్కొంటారు. 1957లో తొలిసారిగా సోవియట్ యూనియన్ దీనిని ప్రయోగించింది. ఆ తర్వాత అమెరికా 1959లో వీటిని విజయవంతంగా పరీక్షించింది. ఇక 3,000 కిలోమీటర్ల నుంచి 5,000 కి.మీ. లక్ష్యాలను ఛేదించే వాటిని మధ్యశ్రేణి బాలిస్టిక్ క్షిపణులుగా పరిగణిస్తారు. ఉక్రెయిన్‌కు తాము అందిస్తున్న దీర్ఘశ్రేణి క్షిపణులను రష్యా భూభాగంపై దాడికి వినియోగించుకునేందుకు ఆ దేశానికి అనుమతిస్తున్నట్లు బైడెన్ సర్కారు ప్రకటించింది. ఈ నిర్ణయంపై రష్యా తీవ్రంగా స్పందించింది. అధ్యక్షుడు పుతిన్ అణ్వస్త్ర ప్రయోగానికి మార్గం సుగమం చేసేలా ఓ దస్త్రంపై సంతకం చేశారు. దీంతో పాటు ఉక్రెయిన్‌కు సహకరించే దేశాలను యుద్ధంలో ప్రత్యర్థులుగానే భావిస్తామని హెచ్చరికలు జారీ చేశారు. ఈ నేపథ్యంలో రష్యా భారీగా దాడి చేయవచ్చన్న నిఘావర్గాల సమాచారంతో నిన్ననే కీవ్‌లోని అమెరికా సహా పలు దౌత్యకార్యాలయాను మూసివేశారు.

# రాష్ట్రంలో మహిళా సాధికారతకు పెద్దపీట

## సిద్దమవుతున్న 22 మహిళా శక్తి భవనాలు • ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి



హైదరాబాద్ నవంబర్ 21(మనంన్యూస్): రాష్ట్రంలో మహిళలను కోటీశ్వరులను చేయాలన్న ముఖ్యమంత్రి సంకల్పంలో భాగంగా మహిళా స్వయం సహాయక బృందాలచే బస్సుల కొనుగోలు, సోలార్ ప్లాంట్ ల ఏర్పాటు, శిల్పా రామంలో ఇందిరా మహిళా శక్తి బజార్ ల ఏర్పాటు పనులు ముమ్మరం చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి సంబంధిత అధికారులను ఆదేశించారు. ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం అమలుపై నేడు సచివాలయంలో ఉన్నతస్థాయి సమావేశంలో సమీక్షించారు. ఈ సందర్భంగా సి.ఎస్ శాంతి కుమారి మాట్లాడుతూ, 22 ఇందిరా మహిళ శక్తి భవనాల నిర్మాణం పనులు మొదులుపెట్టి, 8 మాసాలలో పూర్తి చేయాలనీ ఆదేశించారు.రాష్ట్రంలోని స్వయం సహాయక మహిళల ఉత్పత్తులకు మార్కెటింగ్ కల్పించడానికై శిల్పారామంలో ఇందిరా మహిళా శక్తి బజార్ ను ఏర్పాటు చేస్తున్నట్టు తెలిపారు. దాదాపు 106 షాప్ లతో ఏర్పాటు చేస్తున్న ఈ బజార్ నిర్మాణ పనులు ముమ్మరంగా కొనసాగుతున్నాయని, డిసెంబర్ మొదటి వారంలోగా ఈ పనులు పూర్తి చేసి ప్రారంభోత్సవానికి సిద్ధం చేయాలని పేర్కొన్నారు. ఈ ఇందిరా మహిళా శక్తి బజార్లో నిత్యం వివిధ సాంస్కృతిక సామాజిక కార్యక్రమాలు చేయటానకి మహిళలకు ఆర్థిక చేయూతకై నగరంలోని ఐ.టి సంస్థలు, ఇతర ప్రముఖ వాణిజ్య, వ్యాపార సంస్థలకు భాగస్వామ్యం కల్పించాలన్నారు. మహిళా సంఘాల ద్వారా 4000 మేఘావాట్ల సామర్థ్యం గల సోలార్ పవర్ ప్లాంట్లను ఏర్పాటు చేయించాలని లక్ష్యంగా పెట్టుకున్నామని, మొదటి దశలో 1000 మెగా వాట్ల సామర్థ్యం గల సోలార్ ప్లాంట్లు ఏర్పాటు చేయిస్తున్నామని వివరించారు. ఈ ప్లాంట్లను నీటిపారుదల శాఖ, దేవాదాయ, ఆటవీ శాఖలో నిరుపయోగంగా ఉన్న కాళీ భూములను లీజ్ పద్ధతిన సేకరించి ఏర్పాటు చేయనున్నట్టు వెల్లడించారు. ఈ సోలార్ ప్లాంట్ల ఏర్పాటుకు మహిళా సంఘాలకు జీరో వడ్డీ రుణాలను కూడా అందిస్తున్నట్టు తెలిపారు. ఈ ప్లాంట్ల ఏర్పాటు అనంతరం వీటి నిర్వహణా భాద్యతలను తెలంగాణ రెడ్కో, విధ్యుత్ డిస్కం లు చేపడుతాయని స్పష్టం చేశారు. ఇందిరా మహిళా శక్తి కార్యక్రమంలో భాగంగా చేపడుతున్న ఈ ప్రాజెక్టుల ద్వారా స్వయం సహాయక మహిళా సంఘాల మహిళలకు పెద్ద మొత్తం లో ఆదాయం లభిస్తుందని సి.ఎస్ తెలిపారు. రవాణా, రోడ్లు, భవనాల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వికాస్ రాజ్, పీసీసీఎఫ్ ఆర్.యం.డోబ్రియల్, రెవెన్యూ శాఖ ముఖ్య కార్యదర్శి నవీన్ మిట్టల్, ఎండోమెంట్స్ ముఖ్య కార్యదర్శి శైలజా రామయ్యర్, పర్యావరణ, అటవీ శాఖ కార్యదర్శి అహ్మద్ నదీమ్, నీటిపారుదల శాఖ కార్యదర్శి రాహుల్ బొజ్జా, పంచాయత్ రాజ్ మరియు గ్రామీణాభివృద్ధి శాఖ కార్యదర్శి డి.ఎస్.లోకేష్ కుమార్, గిరిజన సంక్షేమ శాఖ కార్యదర్శి శరత్, సెర్ప్ సీఈవో దివ్య తదితరులు పాల్గొన్నారు.



## మౌలిక సదుపాయాలే నా ధ్యేయం

శేరిలింగంపల్లి, నవంబర్ 21 (మనం న్యూస్): శేరిలింగంపల్లి నియోజకవర్గం గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని ఎన్టీఆర్ నగర్ లోని వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు సీనియర్ నాయకులు, కాలనీ వాసులు ఈ రోజు గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి గారిని గచ్చిబౌలి కార్పొరేటర్ కార్యాలయం లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తమ కాలనీలో ఎన్నాళ్లుగానో ఉన్న డ్రైనేజీకి అవుట్ లెట్ సమస్య చర్యలు తీసుకోవాలని అసంపూర్తిగా మిగిలిపోయిన సి సి రోడ్డు, యూజీడీ పైప్ లైన్ నిర్మాణము పనులను పూర్తి చేయాలని, మంచి నీటి వసతిని మెరుగుపరచాలని విద్యుత్ సమస్యలను, విధి దీపాలు సక్రమంగా పనిచేసేలా చూడలని, పారిశుధ్యం పనులు సక్రమంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి ని కోరగా.. కార్పొరేటర్ తక్షణమే స్పందించి సంబంధిత అధికారులతో ఫోన్లో మాట్లాడి సత్వరమే.. సమస్యని పరిష్కరించాలని అధికారులకు ఆదేశించారు. కాలనీ వాసులకు ఇబ్బందులు లేకుండా డ్రైనేజీకి అవుట్ లెట్ ను ఏర్పాటుచేసి అందుకు కావలసిన ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు. ప్రతిపాదనలు సిద్ధం కాగానే నిధులు మంజూరు చేయించి త్వరగా పూర్తి చేసి ప్రజల కష్టాలు తీరుస్తామని తెలిపారు. అనంతరం గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ మాట్లాడుతూ పెరుగుతున్న జనాభా దృశ్య భూగర్భ డ్రెయినేజీ పైప్ లైన్ డయా పెంచి లెవల్స్ తో అనుసంధానం చేస్తూ ఒక్క కాలనీ నుండి మరొక కాలనీ కి మధ్యన ఇబ్బందులు తల్లెత్తకుండ పనులు ప్రణాళిక బద్ధంగా అన్ని కాలనీలకు దశలవారీగా మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తానని అన్నారు. అసంపూర్తిగా మిగిలిపోయిన రోడ్ల సమస్యను త్వరితగతిన పరిష్కరిస్తామని. దశల వారిగా చెప్పటి పూర్తి స్థాయిలో రోడ్ల నిర్మాణం పనులు చేపట్టి ప్రజలకు అందుబాటులో కి తీసుకువస్తామని, డ్రైనేజి వ్యవస్థను,మంచి నీటి వ్యవస్థను మెరుగుపరుస్తామని కార్పొరేటర్ తెలియచేసారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు రాజు నాయక్, శ్రీనివాస్, నరసింహ స్వామి, బాలకృష్ణ, వేంకటేశ్వర రెడ్డి, నారాయణ, కృష్ణ, లాల్ సింగ్, విజయ్, హీర్య, మోహన్ బాబు, వెంకటేష్ నాయక్, రాజు,సురేష్, గోపాల కృష్ణ,సత్యనారాయణ రాజు, కళ్యాణ్ నాయక్, రమేష్, హాసన్ భాయ్, ఎన్టీఆర్ నగర్, సోఫా కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.



## పార్కు నిర్వహణకు ఉత్తమ అవార్డు

కూకట్‌పల్లి, నవంబర్ 21, (మనం న్యూస్) : బాలాజీ నగర్ లోని మహిళా పార్కును సుందరంగా నిర్వహించినందుకు స్థానిక కాంగ్రెస్ నాయకురాలు బండి సుధకు నేషనల్ కాన్ఫరెన్స్ ఆఫ్ రెసిడెంట్ వెల్ఫేర్ అసోసియేషన్ సంస్థ ప్రతినిధులు ఆమెకు ఉత్తమ పార్కు నిర్వహణ అవార్డును ఈ నెల 10న గచ్చిబౌలిలో అందజేశారు. అవార్డుతో బండి సుధ బుధవారం కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ ని బాలనగర్ పార్టీలోని కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా బండి రమేష్ మహిళను అభినందించారు మరిన్ని పార్కుల నిర్వహణను చేపట్టి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నాగిరెడ్డి, కుక్కల రమేష్, మధు గౌడ్ రాజేందర్, రమాదేవి, కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల నుంచి అన్ని వినతులను స్వీకరించాలి

• బీసీ కమిషన్ ఛైర్మన్ నిరంజన్




రంగారెడ్డి, నవంబర్ 21(మనంన్యూస్): రంగారెడ్డి జిల్లాలో సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని సమావేశ మందిరంలో ఉదయం పదిగంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు వెనుకబడిన తరగతుల స్థితిగతుల గురించి బీసీ కమిషన్ చైర్మన్ నిరంజన్ బహిరంగ విచారణ నిర్వహించారు. దాదాపు ఎనిమిది వందల మంది వరకు పాల్గొనడం జరిగింది. ప్రజలు, వివిధ కుల సంఘాలు, రాజకీయ నాయకులు తమ తమ దరఖాస్తులను సమర్పించడం జరిగింది. బహిరంగ విచరణలో రంగా రెడ్డి: 44, మేడ్చల్ మల్కాజిగిరి: 19, వికారాబాద్:9 మొత్తం 72 వినతులు, సలహాలు, సూచనలు అఫిడవిట్ రూపంలో కమిషన్ కి సమర్పించారు. ఈ వినతులలో భాగంగా మొత్తంగా బీసీ లకు జనాభా దామాషాలో రిజర్వేషన్లు కల్పించాలని విన్నవించడం జరిగింది. వివిధ కుల సంఘాల ప్రతినిధులు తమ సమస్యలను, వెనుకబాటు తనాన్ని కమిషన్ దృష్టికి తీసుకువచ్చా రు. ముఖ్యంగా రాష్ట్ర బీసీ జాబితాలో కులాల గ్రూపుల మార్పు, వివిధ కులాల ఫెడరేషన్ల ఏర్పాటు మరియు బలోపేతం వంటి పలు అంశాలను కమిషన్ దృష్టికి తీసుకువచ్చారు. నేటి పబ్లిక్ హియరింగ్ వివరాలను వెల్లడించారు. ఇంకా తమ తమ వినతులను సమర్పించాలనుకున్నవారు కమిషన్ కార్యాలయాన్ని నేరుగా గాని లేదా పోస్టులో గాని సంప్రదించవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో , సభ్యులు రాపోలు జయప్రకాష్, తిరుమలగిరి సురేందర్ , బాలలక్ష్మీ రంగు, డిప్యూటీ డైరెక్టర్ యు. శ్రీనివాస రావు, స్పెషల్ ఆఫీసర్ జి సతీష్ కుమార్ లతో పాటు రంగా రెడ్డి జిల్లా అడిషనల్ కలెక్టర్ ప్రతిమా సింగ్, మేడ్చల్ అడిషనల్ కలెక్టర్ విజయేందర్ రెడ్డి, రంగా రెడ్డి బీసీ వెల్ఫేర్ డిప్యూటీ డైరెక్టర్ బీ. కేశురాం, మేడ్చల్ జిల్లా బీసీ వెల్ఫేర్ అధికారి ఇందిర తదితరులు పాల్గొన్నారు.

## నాసా ప్రాజెక్ట్‌కు 52మంది విద్యార్థుల ఎంపిక



కాప్రా సర్కిల్, 21 నవంబర్ (మనం న్యూస్): శ్రీ చైతన్య పాఠశాల బిఎస్ రావు భవన్, కృష్ణా నగర్, మౌలాలి బ్రాంచ్ యందు 52 మంది విద్యార్థులు నాసా ప్రాజెక్టులు చేయడానికి అవకాశాన్ని పొందారనీ ప్రిన్సిపల్ మల్లికా తెలిపారు. విద్యార్థులు ఆరు గ్రూపులుగా విభజించబడ్డారనీ, వీరందరికీ నాసా దుస్తులు, పుస్తకాలు, పెన్స్ కిట్టును డాక్టర్ సహాయం బిఏఆర్ సి విశ్రాంత సైంటిస్టు ఆధ్వర్యంలో ఎంతో అట్టహాసకంగా జరిగిందనీ పేర్కొన్నారు. సైంటిస్ట్ బిఏఆర్ సిలో తన అనుభవాలను సైంటిస్టుగా తను చేసిన సేవలను విద్యార్థులకు వివరించారనీ తెలిపారు. నాసా ఇస్రో విశిష్టతలను తెలియజేస్తూ విద్యార్థులలోని సృజనాత్మకతను వెలికి తీసే విధంగా ప్రాజెక్టులు ఉండాలని ప్రిన్సిపాల్ మల్లిక సూచించారు. ఈ సందర్భంగా జోన్ ఏజీఎం కృష్ణ మాట్లాడుతూ ప్రోగ్రాంలో పాల్గొనే విద్యార్థులకు అభినందనలు తెలుపుతూ ఆశీర్వదించారు. ఆర్ఐ శ్రీరామ్ రెడ్డి, హరి, కోఆర్డినేటర్ జైపాల్, పాఠశాల ప్రిన్సిపాల్, డీన్స్, ఇన్చార్జిలు, ఉపాధ్యాయులు ప్రాజెక్టులలో పాల్గొనే విద్యార్థులను అభినందనలు తెలిపారు.



## సుదర్శన్ రావు సంచిక మంత్రికి అందజేత

రంగారెడ్డి,నవంబర్ 21(మనం న్యూస్) : ప్రముఖ స్వాతంత్ర సమరయోధుడు పెంటమ రాజు సుదర్శన్ రావు సంచిక -2024 ను తెలంగాణ రాష్ట్ర ఎక్సైజ్, సాంస్కృతిక , పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు కు ఎస్ ఆర్ ఆర్ ట్రస్ట్ చైర్మన్ రామచంద్రరావు బుధవారము శిల్పకళా వేదికలో అందజేశారు. ఈ సందర్భంగా జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ సుదర్శన్ రావు సాంప్రదాయ కుటుంబంలో పుట్టిన వారు సామాజిక స్పృహత అంటరానితనం పై పోరాటం చేసి దళితులకు ఆలయ ప్రవేశం కల్పించిన సంఘ సంస్కర్తని కొనియాడారు. మంత్రిగా స్వాతంత్ర దినోత్సవం గణతంత్ర దినోత్సవం లను పురస్కరించుకొని వారిని సత్కరించే అవకాశం కలిగిందని గుర్తుకు చేసుకున్నారు.

## పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి

- వేడి ఆహారాన్ని అందించాలి
- సరుకుల నాణ్యత పరిశీలించాలి
- గిరిజన సంక్షేమ శాఖ కార్యదర్శి, కమిషనర్ ఎ. శరత్



హైదరాబాద్, నవంబర్ 21(మనంన్యూస్): పిల్లలకు అప్పుడే వండిన సురక్షిత వేడి ఆహార పదార్థాలను వడ్డించాలని గిరిజన సంక్షేమ శాఖ కార్యదర్శి, కమిషనర్ ఎ. శరత్ అధికారులను ఆదేశించారు. గురువారం జిల్లా గిరిజనాభివృద్ధి అధికారులు, జిల్లా గిరిజనాభివృద్ధి అధికారులు, ఆర్సీవోలు, గిరిజన గురుకులం ప్రిన్సిపాల్ లు, ప్రధానోపాధ్యాయులు, వార్డెన్‌లతో వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడారు. సరుకులు మొదలుకొని ఆహారం వండి వడ్డించే వరకు నాణ్యత ప్రమాణాలు పాటించాలన్నారు. సరుకుల నాణ్యత పరిశీలించి, నాణ్యత సరిగా లేని వాటిని తిరస్కరించి, మంచి వాటిని మాత్రమే అనుమతించాలని ఆదేశించారు. గురకులాలు, ఆశ్రమ పాఠశాలలు ఆ హాస్టళ్ళలో పనిచేస్తున్న వంటవారు, కామాటిలకు శుచి, శుభ్రత పాటించడం గురించి శిక్షణ ఇవ్వాలని సూచించారు. పరిశుభ్రమయిన మంచినీటిని త్రాగడానికి అందుబాటులో పెట్టాలన్నారు. వంట చేసే ప్రదేశం, మరియు పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా చూడాలని, కూరగాయలు, పళ్ళు, మాంసాహారము, గుడ్లు మొదలగునవి సరియైన నాణ్యత లేనిచో తిరస్కరించి కేసు బుక్ చేయాలనితెలిపారు. హైదరాబాద్ గురుకులం హెల్త్ కమాండ్ సెంటర్ పనితీరు తరచూ పరిశీలించడం జరుగుతుందన్నారు. సెలవు రోజులలో, పాఠశాల తరువాత ఉపాధ్యాయులకు డ్యూటీలు వేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు సంచాలకులు విట్ట సర్వేశ్వర్ రెడ్డి, ట్రైకార్ జీఎం శంకర్ రావు, డిటిఆర్ఐ సముజ్వల, గిరిజన సంక్షేమ గురుకులం అదనపు కార్యదర్శి మాధవి దేవి, గిరిజన సంక్షేమ విద్య ఉప సంచాలకులు చందన పాల్గొన్నారు.



## గుజ్జ సత్యం జన్మదిన వేడుకలు

రంగారెడ్డి,నవంబర్ 21(మనం న్యూస్) : బీసీ భవనంలో బీసీ సంఘం జాతీయ అధ్యక్షులు ఆర్ కృష్ణయ్య ఆధ్వర్యంలో బీసీ సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షుడు గుజ్జ సత్యం జన్మదిన వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్ కృష్ణయ్య మాట్లాడుతూ బీసీ నాయకులంతా ఏకమై చట్ట సభలలో 50శాతం రిజర్వేషన్లు సాధించాలని పిలుపునిచ్చారు. బీసీలు రాజకీయంగా బలపడినప్పుడే అనుకున్న రిజర్వేషన్లను పొందుతాం అన్నారు. అనంతరం గుజ్జసత్యం బర్త్ డే సందర్భంగా ప్రముఖ గాయకులు రూపొందించిన ఆల్బమ్ను విడుదల చేశారు. బీసీ సంక్షేమ సంగం జాతీయ కన్వీనర్ గుజ్జ కృష్ణ, గొరిగ మల్లేష్ ,వేముల రామకృష్ణ ,అంజి, పగిల సతీష్ , పృధ్వి, సురేష్ సూర్యనారాయణ ఆర్య , నరేందర్, ఉదయ్, నిఖిల్ తదితరులు పాల్గొన్నారు.

## వెంటనే రోడ్డు విస్తరణ పనులు చేపట్టాలి



• ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి

రంగారెడ్డి,నవంబర్ 21(మనం న్యూస్): బి.ఎన్.రెడ్డి.నగర్ డివిజన్ పరిధిలోని తెలంగాణ చౌరస్తా వద్ద తక్షణమే రోడ్డు ప్రక్కనే ఉన్న కృష్ణ వాటర్ ఛాంబర్,ట్రాన్స్ఫార్మర్స్,స్తంభాలు వెనక్కు జరిపి రోడ్డు విస్తరణ పనులు చేపట్టాలని ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవీ రెడ్డి సుదీర్ రెడ్డి అధికారులకు సూచించారు. బుధవారం పర్యటించి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ చౌరస్తా మీదుగా దాదాపు 50 కాలనీవాసులు నిత్యం రాకపోకలు సాగిస్తారు. నేపథ్యంలో ఉదయం, సాయంత్రం వేళల్లో వివాహాలు ఉన్న రోజుల్లో ప్రజలు తీవ్రమైన ట్రాఫిక్ ఇబ్బందులు ఎదుర్కొనడం జరుగుతుంది. పనులు పూర్తి అయితే ప్రజలకు ట్రాఫిక్ సమస్యల నుంచి విముక్తి లభిస్తుంది అని తెలిపారు.ఈ కార్యక్రమంలో బి.ఎన్.రెడ్డి.నగర్ భారస పార్టీ అధ్యక్షులు కటికరెడ్డి అరవింద్ రెడ్డి,సుమన్ గౌడ్,అనిల్ చౌదరి,ప్రభాకర్ రెడ్డి,పొగుల రాంబాబు, శివ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## టీడబ్ల్యూజేఎఫ్ సభ్యత్వ నమోదు



కూకట్‌పల్లి, నవంబర్ 21 (మనం న్యూస్): జర్నలిస్టుల సమస్యలపై నిరంతరం పోరాడుతూ, జర్నలిస్టుల పక్షాన నిలిచిన ఏకైక జర్నలిస్టుల సంఘం తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ ( టీడబ్ల్యూజేఎఫ్) అని ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు మామిడి సోమయ్య అన్నారు. ట్రేడ్ యూనియన్ గా కార్మిక శాఖలో నమోదై ప్రభుత్వ గుర్తింపు పొందిన టీడబ్ల్యూజేఎఫ్ లో సభ్యులుగా చేరే జర్నలిస్టులకు సంఘం అన్ని విధాలుగా అండగా ఉంటుందని అన్నారు. గురువారం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కూకట్ పల్లి అసెంబ్లీ నియోజకవర్గంలో ఫెడరేషన్ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మామిడి సోమయ్య మాట్లాడుతూ, యూనియన్ లో చిన్న, పెద్ద భేదం లేకుండా, ప్రతి జర్నలిస్టుకు సభ్యత్వం, సమానత్వం కల్పించడం జరుగుతుందని అన్నారు. ప్రభుత్వం ద్వారా హెల్త్ కార్డులు, అర్హులైన వారికి అక్రెడిటేషన్ కార్డులు ఇప్పించేందుకు ఫెడరేషన్ కృషి చేస్తుందని చెప్పారు. ముఖ్యంగా జర్నలిస్టులకు ఇళ్ల స్థలాల సాధన కోసం రాష్ట్రవ్యాప్తంగా ఫెడరేషన్ పోరాటం చేస్తుందని, జిల్లా, మండల, నియోజకవర్గ కేంద్రాలలో ఇళ్ల స్థలాల సాధనకు పోరాటం చేయడానికి ఫెడరేషన్ సిద్దమవుతుందని తెలిపారు. గత ప్రభుత్వం హయాంలో జర్నలిస్టులకు తీరని అన్యాయం జరిగిందని, ఈ ప్రభుత్వంలో కూడా అలాగే జరిగితే పోరాటం చేయక తప్పదని అన్నారు. అన్ని జిల్లాల్లో ఫెడరేషన్ మహాసభలు త్వరలో పూర్తి చేసి రాష్ట్ర మహాసభలు పెద్ద ఎత్తున జరిపేందుకు సన్నద్దమవ్వాలని, అదేవిధంగా రాష్ట్ర కేంద్రంతో పాటు జిల్లా, మండల, నియోజకవర్గ కేంద్రాలలో పనిచేస్తున్న జర్నలిస్టులు ఫెడరేషన్ లో సభ్యత్వం తీసుకుని తమ హక్కుల సాధన కోసం జరిగే పోరాటాల్లో భాగస్వాములు కావాలని మామిడి సోమయ్య పిలుపునిచ్చారు.మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాలో ఫెడరేషన్ బలంగా ఉందని, త్వరలో అన్ని నియోజకవర్గాల్లో మహాసభలు పూర్తి చేసి జిల్లా మహాసభను విజయవంతంగా జరపాలని కోరారు. సీనియర్ జర్నలిస్టు కట్టెల మల్లేశం అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి తన్నీరు శ్రీనివాస్, నేషనల్ కౌన్సిల్ సభ్యుడు పద్మారెడ్డి, జిల్లా కోశాధికారి బెలిదె అశోక్, కుత్బుల్లాపూర్ అధ్యక్ష, కార్యదర్శులు గడ్డమీది అశోక్, శంకర్, కూకట్పల్లి జర్నలిస్ట్ బొమ్మ గోపి, లక్మన్ గౌడ్, నజీర్, రెహ్మాన్, బలరాం, వినీల్ గౌడ్, నగేష్ తదితరులు పాల్గొన్నారు.



## పత్తి కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

- దళారుల చేతుల్లో పత్తి రైతులు మోసపోవద్దు
- సిసిఐ పత్తి కొనుగోలు కేంద్రాల్లోనే పత్తిని విక్రయించాలి
- చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య

చేవెళ్ల,నవంబర్ 21 (మనం న్యూస్): రైతులు పత్తి పంటను సీసీఐ కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించి ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర పొందాలని చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య అన్నారు. గురువారం చేవెళ్ల మండల పరిధిలోని దామరగిద్ద శివారులో గల జిన్నింగ్ మిల్ లో,ఆలూరు గ్రామంలో పత్తి కొనుగోలను కేంద్రాలను ఆయన స్థానిక నాయకులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... రైతులు దళారులను ఆశ్రయించి మోసపోవద్దని ఆయన సూచించారు.పత్తికి క్వింటాల్‌కు రూ.7,521 ప్రభుత్వం ధర ప్రకటించిందని, 8 శాతం తేమ ఉన్నప్పుడే ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర చెల్లించడం జరుగుతుందని, తేమ శాతం పెరిగినచో మద్దతు ధర తగ్గుతుందన్నారు. రైతులు ఆరబెట్టిన పత్తిని తీసుకు వచ్చి ప్రభుత్వ మద్దతు ధర పొందాలని సూచించారు. పత్తి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించడం ఈ ప్రాంత రైతులకు అనుకూలంగా ఉంటుందన్నారు.ఈ కార్యక్రమంలో పొల్యూషన్ బోర్డు మెంబర్ సత్యనారాయణ రెడ్డి,జిల్లా గ్రంథలయ చైర్మన్ మధు సుదన్ రెడ్డి,మార్కెట్ కమిటీ చైర్మన్ పెంటయ్య, వైస్ చైర్మన్ రాములు, మండల పార్టీ అధ్యక్షులు వీరేందర్ రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్లు దేవర వెంకట్ రెడ్డి,ప్రతాప్ రెడ్డి,మార్కెట్ కమిటీ పాలక వర్గ,కాంగ్రెస్ నాయకులు ,తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో ప్రతి ఒక్కరి ఆరోగ్య బాధ్యత ప్రభుత్వానిదే

## జిల్లాలో వైద్య సేవలను మరింత విస్తృతం చేస్తాం ● మంత్రి దామోదర రాజనర్సింహా





**మంచిర్యాల, నవంబర్ 20 (మనం న్యూస్):** తెలంగాణ రాష్ట్రంలో ప్రతి ఒక్కరి ఆరోగ్య బాధ్యత ప్రభుత్వానిదే అని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ స్పష్టం చేశారు. గురువారం మంచిర్యాల జిల్లా కేంద్రంలోని ఆర్ అండ్ బి స్థలంలో 650 పడకల సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి, మాత శిశు ఆసుపత్రి నిర్మాణం కోసం ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు, ఎమ్మెల్యే ప్రేమ సాగర్ రావు లతో కలిసి దామోదర్ రాజనర్సింహ భూమి పూజ చేసి, శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత వైద్య సేవలను మరింత విస్తృతం చేస్తున్నామన్నారు. ఆరోగ్య శ్రీ పథకాన్ని 2007 లోనే అప్పటి తమ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రారంభించిందని తెలిపారు. పేద ప్రజలు విద్య వైద్యం కోసం ఇతర ప్రాంతాలకు వెళ్లకుండా మంచిర్యాల జిల్లాలోనే నాణ్యమైన వైద్యాన్ని అందించడం కోసం 300 కోట్లతో 650 పడకల సామర్థ్యం గల ఆసుపత్రి నిర్మిస్తున్నామని, అందులో 425 పడకల సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి 225 పడకలు మాతా శిశు ఆసుపత్రి నిర్మాణం జరుగుతుందని తెలిపారు. ఈ ఆస్పత్రి నిర్మాణం పూర్తయితే ఇక్కడ 15 లక్షల మందికి వైద్య సేవలు అందుతాయన్నారు. ఇక్కడి ప్రభుత్వ ఆసుపత్రిలో 10 పడకల డయాలసిస్ సెంటర్ ఉందని దానిని 30 పడగలకు డయాలసిస్ సెంటర్ గా ఎమ్మెల్యే ప్రేమ సాగర్ రావు విజ్ఞప్తి మేరకు అప్ గ్రేడ్ చేయనున్నట్లు తెలిపారు. ప్రతి 30 కిలోమీటర్లకు ఒక ట్రామా సెంటర్ ఉండేలా, రాష్ట్ర వ్యాప్తంగా 74 ట్రామా సెంటర్లను ఏర్పాటు చేయనున్నట్లు ఆయన వివరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమ కోసం అహర్నిశలు కృషి చేస్తుందని , అందరికి అన్ని పతకాలు అందేలా చూసామని ,రైతు భరోసా , రైతులకు రుణ మాఫీ ఇత్యర అంశాలపై ప్రతి పక్షాలు చేస్తున్న విమర్షలు పట్టించుకోనవసరం లేదని , ఇచ్చిన హామీ మేరకు తమ ప్రభుత్వం చేపట్టిన పథకాలన్నీ అమలు చేస్తుందని రాజనర్సింహ స్పష్టం చేశారు. ప్రజల సంక్షేమం, తెలంగాణ ప్రజల ఆకాంక్ష మేరకు సోనియా గాంధీ తెలంగాణ రాష్ట్రం ఇస్తే 10 ఏళ్ల పాటు గత బి ఆర్ ఎస్. ప్రభుత్వం ప్రజలను మోసం చేసిందని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 54 వేల ఉద్యోగాలు ఇచ్చిందన్నారు. ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ బిఆర్ఎస్, బిజెపిలు పది సంవత్సరాల కాలంలో ప్రజలకు చేసిన మేలు ఏమీ లేదని, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన 11 నెలల కాలంలో అనేక ప్రజా సంక్షేమ కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు. యంగ్ ఇండియా ప్రభుత్వ రెసిడెన్షియల్ స్కూలు ప్రారంభించడానికి ప్రభుత్వం నిర్ణయించగా అందులో ఫస్ట్ ఇంటిగ్రేటెడ్ స్కూలును మీ ఎమ్మెల్యే మంచిర్యాల ప్రాంతానికి తీసుకువచ్చారన్నారు . మంచిర్యాలలో ఇండస్ట్రియల్ హబ్ ఏర్పాటు చేయడానికి ఎమ్మెల్యే ప్రేమ సాగర్ రావు అడుగుతున్నారని, ఇక్కడ చిన్న, మధ్యతరగతి పరిశ్రమల ఏర్పాటుకు తన వంతుగా కృషి చేస్తానని హామీనిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే ప్రేమ్‌సాగర్‌రావు, కలెక్టర్ కుమార్ దీపక్, వేతనాల కమిటీ చైర్మన్ జనక్ ప్రసాద్, మున్సిపల్ చైర్మన్ రావుల ఉప్పలయ్య, డీసీసీ అధ్యక్షురాలు సురేఖ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ చైతన్య కళాశాలలో ఘనంగా ఫార్మసీ వారోత్సవాలు



**తిమ్మాపూర్, నవంబర్ 21 (మనం న్యూస్):** కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండల కేంద్రంలోని స్థానిక శ్రీ చైతన్య ఫార్మసీ కళాశాలలో గురువారం 63వ జాతీయ ఫార్మసీ వారోత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా ముందుగా కళాశాల చైర్మన్ ముద్దసాని రమేశ్ రెడ్డి జ్యోతి ప్రజ్వాలన చేసి వారోత్సవాలను ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఫార్మసీ ఉత్సవాలతో ప్రజలకు ఔషధాలు, మందులు వాడకం, ఆరోగ్య సూత్రాలు, మంచి అల్లవాట్లతో ప్రజలందరు ఆరోగ్యంగా ఏలా ఉండాలో అవగాహన కల్పించారు. విద్యార్థులందరూ క్రమశిక్షణ, పట్టుదలతో కృషిచేసి మంచి నైపుణ్యా లను పెంపొందించుకొని జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ఫార్మసీ కళాశాల పిన్సిపాల్ డాక్టర్ రామ నర్సింహరెడ్డి మాట్లాడుతూ ఈ వారోత్సవాల ప్రధాన ఉద్దేశం థింక్ హెల్త్, థింక్ ఫార్మసీ అనే అంశం విశిష్టతను వివరించి, ఫార్మాసిస్టులు ప్రధానంగా ప్రజలకు ఒక వారధిగా ఉండి సేవ చేయాలని, ఫార్మసీ విద్యార్థులందరు సేవాభావంతో స్పష్టమైన నైపుణ్యాలతో ప్రజలకు ఉపయోగపడే విధంగా కృషి చేయాలని కోరారు. ప్రముఖ సైక్రియాట్రిక్ వైద్యులు దిలీప్ కుమా ర్ మాట్లాడుతూ విద్యార్థులందరికీ మనోధైర్యం కల్పించే విధంగా నైపుణ్యం, స్కిల్ డెవలప్‌మెంట్ వంటి పలు అంశాల ఆవశ్యకత పై అవగాహన కల్పించి ఉత్తేజపరిచారు. అనంతరం ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు చైర్మన్ బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రొఫెసర్ అప్పారావు, కళాశాల డైరెక్టర్ నరేందర్ రెడ్డి, వివిధ విభాగాల అధిపతులు, అధ్యాపకులు, విద్యార్థిని, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.



# సిఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

**గంభీరావుపేట, నవంబర్ 21 (మనం న్యూస్):** గంభీరావుపేట మండలం సముద్రలింగాపూర్‌లో గురువారం ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను పలువురు బాధితులకు పంపిణీ చేశారు. ఈ సందర్భఃగా అల నారాయణ కు 60వేలు, తాటికొండ శ్రీలత తిరుపతికి 20వేలు, బానోత్ లత గంగారాం నాయక్‌కు 60వేల రూపాయ విలువ చేసే చెక్కులను కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు కూరెల్లి రామచంద్రం ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబ సభ్యులు ముఖ్యమం త్రి ఎనుముల రేవంత్ రెడ్డి, జిల్లా అధ్యక్షులు ప్రభుత్వ విప్ అది శ్రీనివాస్, నియోజకవర్గ ఇంచార్జి కె కె మహేందర్ రెడ్డి ల కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పూజం భూమరాజు, ఎర్ర కిషన్ గౌడ్,సంతోష్ ,షానూర్, రామా గౌడ్, ఎస్ రాజయ్య, సత్తయ్య, టి తిరుపతిచారి, పి నాగభూషణం, నాంపల్లి, పూజారి రాజయ్య, టి. స్వామిలు లతోపాటు పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# డ్రగ్స్, గంజాయి కట్టడిపై ప్రత్యేక దృష్టి సారించాలి

- **ఎక్సైజ్ ఎన్ ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ కమలాసన్ రెడ్డి**




**కరీంనగర్ బ్యూరో, నవంబర్ 21 (మనం న్యూస్):** డ్రగ్స్, గంజాయి కట్టడిపై ప్రత్యేక దృష్టి సారించాలని ఎక్సైజ్ ఎన్ ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ వి.బి.కమలాసన్ రెడ్డి ఆదేశించారు. గురువారం కరీంనగర్ ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ కార్యాలయంలో డివిజన్ ఎక్సైజ్ అధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా కరీంనగర్, పెద్దపల్లి, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల ఎక్సైజ్ సూపరింటెండెట్ల పరిధిలో జరుగుతున్న పని తీరును సమీక్షించారు. ఎక్సైజ్ అధికారులు డ్రగ్స్, గంజాయి, నాన్ డ్యూటీ పెయిడ్ లిక్కర్‌తోపాటు నాటుసారా తయారీ, రవాణ, అమ్మకాలపై ప్రత్యేకంగా నిఘా పెట్టాలన్నారు. పోలీస్ స్టేషన్లలో వివిధ కేసుల్లో పట్టుబడిన గంజాయి, డ్రగ్స్ డిస్పోజల్ అధికారి అనుమతితో కాల్చివే యాలన్నారు. ఇతర రాష్ట్రాల నుంచి మద్యం రాకుండా చర్యలు తీసుకోవాలన్నారు. స్టేషన్లలో చార్జిషీట్ వేయని కేసుల్లో వెంటనే చార్జిషీట్స్ వేయాలని కేసుల్లో శిక్షలు పడే విధంగా చర్యలు చేపడితే ఎక్సైజ్ క్రైమ్ చేయాలంటే నేరస్థులు భయపడుతారన్నారు. మద్యం ఎంఆర్పీ ధరలు కంటే ఎక్కువ ధరలకు అమ్మకాలు జరిపే విషయంపై కూడ చర్యలు చేపట్టాలన్నారు. ఎక్సైజ్ సిబ్బందికి తగిన సూచనలు సలహాలు ఇస్తూ మంచి ఫలితాలను రాబట్టాలన్నారు. ఈ ఎక్సైజ్ సమీక్షా సమావేశంలో కరీంనగర్ డిప్యూటి కమిషనర్ టి.డేవిడ్ రవికాంత్, అసిస్టెంట్ కమిషనర్ కె.వరప్రసాద్, కరీంనగర్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, పెద్దపల్లి ఎక్సైజ్ సూపరింటెండెంట్లు పి.శ్రీనివాసరావు, ఏ.సత్యనారాయణ, ఎస్.పంచాక్షరీ, ఆర్.మల్లారెడ్డిలు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో నైపుణ్యంతో కూడిన విద్య



- **కలెక్టర్ పమేలా సత్పతి**

**కరీంనగర్ బ్యూరో, నవంబర్ 21 (మనం న్యూస్):** ప్రభుత్వ పాఠశాలల్లో నైపుణ్యంతో కూడిన విద్యను అందిస్తున్నామని, ఇందుకోసం ఉపాధ్యాయులకు ప్రత్యేక శిక్షణ ఇస్తున్నామని, తద్వారా విద్యార్థులు భవిష్యత్తులో వివిధ రంగాల్లో నైపుణ్యం సాధించి నిష్ణాతులవుతారని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. కొత్తపల్లి(హవేలీ) లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం ఉదయం ప్రార్థన కార్యక్రమానికి కలెక్టర్ హాజరయ్యారు. విద్యార్థులతో కలిసి ప్రార్థన చేశారు. పాఠశాలలో విద్యా విధానం గురించి విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు.ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జన్య ఫౌండేషన్ ఆధ్వర్యంలో జిల్లాలోని వంద ప్రభుత్వ పాఠశాలల్లోని 200 మంది ఉపాధ్యాయులకు లైఫ్ స్కిల్స్ పై శిక్షణ ఇస్తున్నామని తెలిపారు. ఈ ఉపాధ్యాయులు విద్యార్థులకు తరగతి గది తో పాటు ప్రయోగాత్మక విద్యను బోధిస్తారని అన్నారు. ముఖ్యంగా భూమి విస్తీర్ణం, నేల రకం, కాలానికి అనుగుణంగా పంటల ఎంపిక, సేంద్రియ ఎరువులు, వాతావరణం అంచనా, మార్కెటింగ్ వంటి అంశాలపై విద్యార్థులకు ప్రయోగాత్మక బోధన ఈ లైఫ్ స్కిల్స్ విద్యలో భాగమని తెలిపారు. తద్వారా విద్యార్థులు చదువుతోపాటు అన్ని రంగాలలో అవగాహన పెంపొందించుకొని భవిష్యత్తులో ఆయా రంగాలలో నిష్ణాతులవుతారని తెలిపారు. వారికి నచ్చిన రంగాన్ని ఎంచుకొని స్థిరపడతారని పేర్కొన్నారు. అనంతరం పాఠశాల ఆవరణలో విద్యార్థులు స్వయంగా ఏర్పాటు చేసిన కిచెన్ గార్డెన్ లో విత్తనాల నాటుతున్న విధానాన్ని పరిశీలించారు. విద్యార్థులకు పలు సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో కొత్తపెల్లి మున్సిపల్ చైర్మన్ రుద్రరాజు, జిల్లా విద్యాధికారి జనార్దన్ రావు, సైన్స్ అధికారి జైపాల్ రెడ్డి, జన్య ఫౌండేషన్ మేనేజర్ సురేంద్ర కుమార్, ఎంఈఓ అజీమ్, తహసీల్దార్ రాజేష్, ప్రధానోపాధ్యాయురాలు వెంకట పద్మాదేవి పాల్గొన్నారు.

# దీక్షా దివాస్‌ను ఘనంగా నిర్వహిస్తాం..



- **కవులు, కళాకారులు, ఉద్యమవీరులంతా పాల్గొనాలి**
- **మాజీమంత్రి, ఎమ్మెల్యే గంగుల కమలాకర్**

**కరీంనగర్ టౌన్, నవంబర్ 21 (మనం న్యూస్):** ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఉద్యమానికి ఊపిరినందించి, జవసత్వాలు కూడగట్టిన నవంబర్ 29వ తేదీన దీక్షా దివాస్‌ను కరీంనగర్ గడ్డ మీద ఘనంగా నిర్వహించనున్నట్లు మాజీ మంత్రి, కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ తెలిపారు. ఈ కార్యక్రమానికి కవులు, కళాకారులు, ఉద్యమ వీరులంతా పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.కార్యక్రమ ఏర్పాట్లలో భాగంగా గురువారం నగర మేయర్ యాదగిరి సునీల్ రావు, బీఆర్ఎస్ జిల్లా అద్యక్షులు జీవి. రామకృష్ణరావు, నగర అధ్యక్షులు చల్ల హరిశంకర్, పలువురు బీఆర్ఎస్ కార్పొరేటర్లలతో కలిసి సుభాష్ నగర్, అలుగునూరు ప్రాంతాల్లో ఆయన పర్యటించారు. కరీంనగర్ లోనే దీక్షాదివాస్ కార్యక్రమం ఘనంగా నిర్వహించాలనే బీఆర్ఎస్ పార్టీ అధిష్టానం నిర్ణయం మేరకు రెండు చోట్లా దీక్షాదివాస్ సభ కోసం స్థల పరిశీలన చేశారు. ఈ సందర్భంగా గంగుల కమలాకర్ మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం గత 60 సంవత్సరాలుగా పోరాటం చేసినా ఆనాటి రాజకీయ నాయకులు వారి స్వలాభం కోసం ఉద్యమాన్ని వాడుకున్న పరిస్థితులు కళ్లారా చూశామన్నారు. కానీ తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రత్యేక తెలంగాణ ఏర్పాటు కావాలని కేసిఆర్ సచ్చుడో తెలంగాణ వచ్చుడో అనే గొప్ప నినాదం తో ఆనాడు కరీంనగర్ జిల్లా నుండే నవంబర్ 29 న ఆమరణ నిరహార దీక్ష కోసం సిద్దిపేట బయలు దేరారని గుర్తు చేశారు. దీక్షకు బయదేరిన కేసిఆర్ అలుగునూరు ప్రాంతాల్లో అరెస్టు అవడంతోనే ఉద్యమం ఉవ్వెత్తున సాగి తదనంతరం తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని ఆయన తెలిపారు. నగరంలోని తీగలగుట్టపల్లి నుండే కేసిఆర్ దీక్షను చేపట్టేందుకు బయలుదేరారు కాబట్టే ఆ రోజును దీక్షాదివాస్‌గా జరుపుకుంటున్నట్లు వివరించారు. నవంబర్ 29 న పెద్ద ఎత్తున దీక్షాదివాస్ కార్యక్రమం చేపట్టబోయేందుకు నగరంలో రెండు చోట్లా సభ కోసం స్థల పరిశీలన చేసినట్లు గంగుల తెలిపారు. అనువైన స్థలాన్ని గుర్తించి అధిష్టానానికి పంపించనున్నట్లు తెలిపారు. దీక్షాదివాస్ సభ కోసం సుభాష్ నగర్, అలుగునూరు ప్రాంతాల్లో రెండు చోట్ల స్థలాలను చూసినట్లు, అందులో ఒక చోట కార్యక్రమం నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు కంసాల శ్రీనివాస్, నక్క పద్మ కృష్ణ, నాంపల్లి శ్రీనివాస్, బిఆర్ఎస్ నాయకులు కర్ర సూరి, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు ఐడికార్డులు పంపిణి



**వీణవంక, నవంబర్21(మనంన్యూస్):** మండలంలోని గంగారం గ్రామానికి చెందిన అంకటి సురేందర్‌రెడ్డి (లాయర్) జడ్పిహెచ్ఎస్ పాఠశాల విద్యార్థులకు గురువారం గుర్తింపుకార్డులు, టై,బెల్టులు పంపిణీ చేసి ఉధారతను చాటుకున్నారు. విద్యార్థులతో తన అమూల్యామైన అనుభవాలను పంచుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విధ్యార్థులు బాగా చదువుకొని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షించారు. స్వగ్రామంలో ని ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు ఏదో ఒక సాయం చేయాలనే ఉద్దేశ్యంతో ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టామన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు చంద్రకళ, ఏపిసి చైర్మన్ రాణి, ఎస్టియు జిల్లా బాధ్యులు శ్రీనివాస్, ఉపాధ్యాయ బృందం,విద్యార్థులు పాల్గొన్నారు.

# విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు

## జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్



**నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి, నవంబర్ 21(మనం న్యూస్):** విద్యార్థుల పట్ల నిర్లక్ష్యంవహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ అధికారులను హెచ్చరించారు. వెల్దండ మండల కేంద్రంలోని బీసీ బాలుర వసతి గృహాన్ని జిల్లా కలెక్టర్ గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా స్టోర్ రూమ్, కిచెన్, టాయిలెట్స్, ఆఫీస్, స్టాఫ్ రూమ్ పరిశీలించారు. స్టోర్ రూమ్లో నిల్వ ఉంచిన సన్నబియ్యం, ఇతర సరుకుల నాణ్యతను, విద్యార్థుల కోసం వండిన మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. అనంతరం హాస్టల్ విద్యార్థులతో మాట్లాడి వారికి మెనూ ప్రకారం భోజనం పెడుతున్నదీ లేనిదీ తెలుసుకున్నారు. బీసీ బాలుర వసతి గృహాన్ని కలియ తిరిగి అక్కడి పారిశుద్ధ్య పరిస్థితులను పరిశీలించారు. వంట గదిని పరిశీలించి పరిశుభ్ర వాతావరణంలో ఆహారం తయారు చేస్తున్నదీ లేనిదీ ఆరా తీశారు. హాస్టల్ సంక్షేమ అధికారి, వంట వారితో మాట్లాడి విద్యార్థులకు అందిస్తున్న ఆహారంలో నాణ్యత పాటిస్తున్నదీ లేనిదీ తెలుసుకున్నారు. విద్యార్థులకు ఆరోగ్యకరమైన ఆహారాన్ని పరిశుభ్ర వాతావరణంలో వండించి ఇవ్వాలని కలెక్టర్ హాస్టల్ సంక్షేమాధికారిని ఆదేశించారు. మెనూ ప్రకారం ఆహారం అందించకపోతే తమకు తెలియజేయాలని విద్యార్థులకు కలెక్టర్ సూచించారు. బీసీ బాలుర వసతి గృహంలో ఉన్న 150 మంది విద్యార్థులు వినియోగించే మరుగుదొడ్లను అత్యంత పరిశుభ్రంగా ఉంచుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. వసతి గృహంలో డ్రైనేజీ వ్యవస్థను నిర్వహణ ఏర్పాటు చేయాలని సూచించారు. విద్యార్థుల గదుల్లో ఫ్యాన్లు, విద్యుత్ లైట్లు రిపేరు ఉంటే తక్షణమే చేయించాలని కలెక్టర్ ఆదేశించారు. కలెక్టర్ వెంట జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారి ఖాజా అఫ్సర్ నాజిమ్ అలీ, కల్వకుర్తి ఆర్డీవో శ్రీను, వెల్దండ తహసిల్దార్ కార్తీక్ కుమార్, ఎంపీడీవో సత్యపాల్, వార్డెన్ రామకృష్ణ ఉన్నారు.

# శిక్షణ పూర్తి చేసుకున్న 248 మంది ఏఆర్ కానిస్టేబుళ్లు

- **పాసింగ్ ఔట్ పరేడ్‌కు ముఖ్య అతిథిగా హాజరైన కమలాసన్‌రెడ్డి**




**కరీంనగర్ క్రైం, నవంబర్ 21 (మనం న్యూస్):** కరీంనగర్ లోని సిటీ ట్రైనింగ్ సెంటర్‌లో రాచకొండ కమీషనరేట్ కి చెందిన 248 మంది ఏఆర్ కానిస్టేబుళ్లకు తొమ్మిది నెలల పాటు బేసిక్ ఇండక్షన్ ట్రైనింగ్ కార్యక్రమం పూర్తయింది. ఈ సందర్భంగా గురువారం నిర్వహించి పాసింగ్ ఔట్ పరేడ్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డ్రగ్ కంట్రోల్ అడ్మినిస్ట్రేషన్ డైరెక్టర్ జనరల్ విబి.కమలాసన్ రెడ్డితో పాటు కరీంనగర్ పోలీస్ కమీషనర్ అభిషేక్ మొహంతి హాజరయ్యారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథి కమలాసన్‌రెడ్డికి పరేడ్ కమాండర్ గౌరవ వందనం అందజేశారు. అనంతరం తెలంగాణ రాష్ట్ర గీతాన్ని ఆలపించారు. అనంతరం సీటీసీ ప్రిన్సిపాల్ శిక్షణ పూర్తి చేసిన ట్రైనీ కానిస్టేబుళ్ళచే పోలీస్ శాఖలో ఎంతో నిజాయితీ తో, అంకిత భావంతో ప్రజలకు సేవలందిస్తామని ప్రమాణం చేయించారు. అనంతరం శిక్షణ పూర్తి చేసుకున్న కానిస్టేబుళ్లు అద్భుతమైన దీక్షంత్ పరేడ్ చేసారు. పరేడ్ అనంతరం సీటీసీ ప్రిన్సిపాల్ ట్రైనింగ్ సెంటర్ విశిష్టత, అందులో కొనసాగుతోన్న శిక్షణ గురించి వివరించారు. వీరికి శిక్షణ రెండు సెమిస్టర్లుగా అందించామని అందులో భాగంగా ఇండోర్ లో నూతన చట్టాలైనా భారత న్యాయ సంహిత, భారత నాగరిక సురక్ష సంహిత , భారతీయ సాక్ష్య అదినియం, స్పెషల్ లోకల్ చట్టాలు, పర్సనాలిటీ డెవలప్మెంట్, శాంతి భద్రతలు , భద్రత , పోలీస్ అడ్మినిస్ట్రేషన్ మరియు అవుట్ డోర్ లో భాగంగా డ్రిల్, ఫైరింగ్ , బేస్ క్యాంపు , అరమ్స్ ట్రైనింగ్,యోగ , ఫిసికల్ ట్రైనింగ్ , కరాటేలపై శిక్షణ అందించామన్నారు.ఈ కార్యక్రమంలో సీటీసీ వైస్ ప్రిన్సిపాల్ ఏసీపీ వేణుగోపాల్ తో పాటు కమీషనరేట్ చెందిన అధికారులు, సీటీసీ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# మార్కుల కోసం కాదు జ్ఞానం కోసం చదవాలి



- జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి

సంగారెడ్డి, నవంబర్ 21 (మనం న్యూస్ ప్రతినిధి): పాఠశాల విద్యాశాఖ సంగారెడ్డి ఆధ్వర్యంలో మూడు రోజుల జిల్లా స్థాయి బాల వైజ్ఞానిక ప్రదర్శన మరియు జిల్లా స్థాయి ఇన్స్పైర్ అవార్డుల ప్రదర్శన జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు క్రాంతి చేతుల మీదుగా అట్టహాసంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులందరూ కూడా సైన్స్ గణిత శాస్త్రాలను ఇష్టపడి చదవాలని వాటికి పట్టి పట్టకూడదని మార్కుల కోసం కాకుండా జ్ఞానం కోసం చదవాలని అదే ముందు ముందు మనకు ఉన్నత శిఖరాలకు చేరుస్తుందని తెలియజేశారు. జిల్లా విద్యాశాఖ అధికారి మాట్లాడుతూ ఈ సంవత్సరం జరగబోయే వైజ్ఞానిక ప్రదర్శనకు సంబంధించి 11 కమిటీలను నియమించడం జరిగినదని ఈ సంవత్సరం అన్ని యాజమాన్యాల పాఠశాలలు కలిపి సుమారు 850వరకు ఎక్స్ బిట్స్ ప్రదర్శనకు వచ్చాయని, ఇన్స్పైర్ కు సంబంధించి 95 ఎగ్జిబిట్స్ వచ్చాయని ఇందులో నుండి అత్యుత్తమంగా ఉన్నటువంటి 30 ప్రదర్శనలు రాష్ట్రస్థాయికి ఎంపిక చేయబడతాయని తెలియజేశారు.

# మల్లన్న పూజకు పువ్వులు కరువాయే


## ఆలయ భూములున్నా అధికారుల నిర్లక్ష్యం • పువ్వుల కోసం గడప గడపకు పయనం



కొమురవెల్లి, నవంబర్ 21, మనం న్యూస్: ప్రసిద్ధిగాంచిన పుణ్యక్షేత్రం కొమురవెల్లి శ్రీ మల్లికార్జున స్వామి వారి ఆదాయం ప్రతి సంవత్సరం 20 కోట్ల రూపాయలు పైగా స్వామి వారి ఖాతాలో జమకూరుతాయి. అలాగే మల్లికార్జున స్వామి వారి పేరుమీద గ్రామంలో, చుట్టుప్రక్కల గ్రామలల్లో ఎన్నో ఎకరాల భూములు ఉన్నా ఏలాంటి ప్రయోజనం లేకుండా పోతుంది. మల్లికార్జున స్వామి వారి గర్భగుడిలో పూజలు చేసేందుకు పూవుల కోసం ఆలయ ఉద్యోగి, తోటమాలీలు గ్రామంలో గడప గడపకు తిరుగుతూ పువ్వులు కోసుకొస్తున్నారు. దేవాలయ భూములలో పూల మొక్కలు నాటేందుకు అధికారులు ఎందుకు ఇంత అలసత్వం వహిస్తున్నారో అర్థం కావడం లేదని ప్రజలు వాపోతున్నారు. మల్లికార్జున స్వామి వారి పేరు మీద భూములు ఉన్నా పూవులకు మాత్రం జాగ కరువైపోయింది. గర్భగుడిలో పూజకు పూవుల కోసం గ్రామంలో ఉన్నటువంటి ప్రతి ఇంటి గడప గడపకు తిరుగుతూ పూవులు కోసుకొస్తేనే పూజలు జరుగుతున్న వైనం. పూవుల కోసం వెళ్లి గంటల తరబడి తిరుగుతూ కాలం గడుపుతున్నారు ఆలయ తోటమాలీలు. ప్రతి సంవత్సరం మల్లన్నకు వస్తున్న ఆదాయంలో నుండే వేతనాలు పొందుతారు. స్వామి వారికి కానుకలుగా సమర్పించే హుండీ ఆదాయం నుండే ఉద్యోగులు వేలల్లో లక్షలలో వేతనాలు తీసుకుంటున్నారు. కానీ ఆలయ భూములలో పూల మొక్కలు నాటి స్వామి వారి పూజ పువ్వులను అందిస్తామన్న కనీస ఆలోచన లేకుండా పోయింది. ఆలయ అధికారులు సిబ్బంది ఇప్పటికైనా స్వామి వారి పేరుమీద వున్న ఆలయ భూములలో పూవుల మొక్కలు నాటి మల్లన్న పూజకు పువ్వులు కరువై పోకుండాశ్రద్ధ చూపాలని ప్రజలు, భక్తులు కోరుతున్నారు. గత కొన్ని సంవత్సరాల క్రితం తోట బావి దగ్గర నుండి తోటలో పువ్వులు కోసుకొని నిండు బిందెతో నీళ్లు తీసుకొని భాజాభజంత్రీలతో స్వామివారి గర్భ గుడిలో పూజలు చేసేవారు. ఇప్పుడు ఆ భాజా భజంత్రీ కొత్త నీళ్లు పువ్వులు తీసుకురావడం తోటలో పువ్వులు కరువై పోయాయి. అధికారులు ఇప్పటికైనా తమ వైఖరి మార్చుకొని స్వామి వారికి నిత్యపూజలు ఎప్పటిలాగే నిర్వహించేలా చూడాలని పలువురు కోరుతున్నారు.

# తరుగు పేరిట రైస్ మిల్లర్ల దోపిడీ

- అధికారులు చర్యలు తీసుకోవాలి
- నార్సింగి రైతుల ఆవేదన




పాపన్నపేట, నవంబర్ 21, మనం న్యూస్: తరుగు పేరుతో కొందరు రైస్ మిల్లర్లు దోపిడీకి పాల్పడుతున్నారని అట్టి రైస్ మిల్ యజమానులపై చర్యలు తీసుకోవాల్సిందిగా పాపన్నపేట మండల పరిధిలోని వివిధ గ్రామాల రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రైతులు తమ వరి ధాన్యాన్ని లక్ష్మీ నగర్ శివారులో గల దత్త సాయి రైస్ మిల్ కు తీసుకెళ్తే తరుగుపేరిట దోపిడీ చేస్తున్నారని, తాము ప్రతి సంచికి 42 కిలోల 200 గ్రాముల చొప్పున తూకం వేసి పంపినప్పటికీ తరుగు పేరిట దోపిడీ చేస్తున్నారని మండల పరిధిలోని నార్సింగి రైతులు ఆ వేదన వ్యక్తం చేస్తున్నారు. నార్సింగి గ్రామానికి చెందిన నర్సింలు అనే రైతు తమ వద్ద రెండు క్వింటాళ్ల 70 కిలోలు తరుగు తీశాడని ఆరోపించారు. ఒక క్వింటాల్ 70 కిలోల తరుగు తీసాడని అదే గ్రామానికి చెందిన మరో రైతు దశరథ్ ఆరోపించాడు. దత్తసాయి రైస్ మిల్ యాజమాన్యం రైతుల వద్ద తరుగు పేరిట పెద్ద ఎత్తున దోపిడీ చేస్తున్నారని అధికారులు విచారణ చేపట్టి చర్యలు తీసుకోవాల్సిందిగా మండల పరిధిలోని రైతులు విజ్ఞప్తి చేస్తున్నారు.

## అమీన్ పూర్ మున్సిపాలిటీలో
# ఏసీబీ సోదాలు

- విలీన గ్రామాల రికార్డుల అవకతవకలపై విచారణ



పటాన్‌చెరు, నవంబర్ 21, మనం న్యూస్: అమీన్ పూర్ మున్సిపాలిటీ కార్యాలయం పై ఏసీబీ అధికారులు దాడి చేశారు. అమీన్ పూర్ మున్సిపాలిటీలో ఇటీవల విలీనమైన గ్రామాలలో ఇంటి అనుమతులతో పాటు నిధుల అవకతవకలపై అందిన ఫిర్యాదులపై ఏసీబీ అధికారులు మున్సిపల్ కార్యాలయంలో సోదాలు నిర్వహించారు నిర్వహిస్తున్నట్లు తెలుస్తోంది. గతంలో ఐలాపూర్ గ్రామపంచాయతీ కార్యదర్శిగా పనిచేసిన సచిన్ ని అదుపులోకి తీసుకున్న ఏసీబీ అధికారులు ఐలాపూర్ పంచాయతీ రికార్డుల అవకతవకల పై విచారణ చేస్తున్నట్లు సమాచారం. ఈ సోదాల విషయంలో ఏసీబీ అధికారులు త్వరలోనే పూర్తి వివరాలు వెల్లడించే అవకాశం ఉంది.

# వరి ధాన్యం కొనుగోలులో రైతులను మోసగిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

- మాజీ మంత్రి హరీష్ రావు



జోగిపేట, నవంబర్ 21 (మనం న్యూస్): కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఆరు గ్యారెంటీల పథకాల పేరుతో ప్రజలను రైతులను మోసగించడమే గాక వరి ధాన్యం కొనుగోలులో రైతులను మోసగించిందని సంగారెడ్డి జిల్లా ఆందోల్ మండలం పరిధిలోని మా సానిపల్లి గ్రామ శివారులో మాజీ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ పి .నారాయణ ఆధ్వర్యంలో నిర్మించిన పెద్దమ్మ ఆలయంలో విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమంలో గురువారం హాజరైన బి ఆర్ ఎస్ మాజీ మంత్రి హరీష్ రావు అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజలు ఎంత మోసగించాలని ప్రయత్నించిన ప్రజలకు అండగా బిఆర్ఎస్ పార్టీ ఉంటుందని అన్నారు. ప్రజలకు అధికారంలోకి చేపడతామన్న సంక్షేమ పథకాలు ఒకటి కూడా చేపట్టలేదని రైతుబంధు, రైతు భరోసా, రుణమాఫీ పూర్తి స్థాయిలో చేయకుండా రైతులను ప్రజలను మోసగిస్తుందని ప్రజలకు న్యాయం జరిగే విధంగా పోరాడుతామని కెసిఆర్ నాయకత్వం ప్రజలకు అండగా ఉంటుందని అన్నారు. రాష్ట్రంలో వరి ధాన్యము కొనుగోలు జరగక ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నారని మంత్రి 90 లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం కొనుగోలు చేస్తామని ప్రకటిస్తే సివిల్ సప్లై కమిషనర్ చౌహన్ 70 లక్షల మెట్రిక్ టన్నుల కొనుగోలు చేసేసామని రైతులను తప్పుడుతో పట్టించడానికి నిదర్శనం అని అన్నారు . 20 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం మధ్యధరార్లకు లబ్ధి పొందడానికి నిదర్శనమని అన్నారు. తనకు అక్రమంగా భూములు కొనుగోలు చేశారని అప్పుడు ప్రచారం చేస్తుందని నేను కేవలం రైతుల వద్ద 13వ ఎకరాల భూమి కొనుగోలు చేసిన వాస్తవమే అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మాజీ ట్రేడ్ కార్పొరేషన్ చైర్మన్ మఠం భిక్షపతి, అంజల్, మాజీ ఎమ్మెల్యే క్రాంతి కిరణ్, రాష్ట్ర బీఆర్ఎస్ నాయకులు సాయిలు, జోగిపేట మాజీ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ బిక్షపతి, బిఆర్ఎస్ నాయకులు వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

# శాంతి భద్రతల పరిరక్షణలో పోలీసుల సేవలు మరువలేనివి

- జిల్లా కలెక్టర్ వల్లూరి క్రాంతి
- నిజాయితీ నిబద్ధతతో విధులు నిర్వహించాలి
- పోలీస్ శాఖకు మంచి పేరు తీసుకురావాలి
- జిల్లా ఎస్పీ చెన్నూర్గు రూపేష్



సంగారెడ్డి, నవంబర్ 21, మనం న్యూస్ ప్రతినిధి: తొమ్మిది నెలల ప్రాథమిక శిక్షణ పూర్తి చేసుకున్న ఐదు జిల్లాలకు చెందిన ట్రైన్ కానిస్టేబుల్ పాసింగ్ అవుట్ దీక్షిత్ పెరేడ్ ను సంగారెడ్డి జిల్లా పోలీస్ శిక్షణ కేంద్రంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి విమెన్ సేఫ్టీ వింగ్ రాజేశ్వరరావు ఐపిఎస్ జిల్లా కలెక్టర్ వల్లూరి క్రాంతి, ఎస్పీ చెన్నూరు రూపేష్ ముఖ్య అతిథులుగా హాజరై ట్రైన్ కానిస్టేబుల్ నుండి గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ శిక్షణ పూర్తి చేసుకున్న కానిస్టేబుళ్ళకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఎన్నో విపత్కర పరిస్థితుల్లోనూ పోలీస్ శాఖ సమర్ధవంతంగా విధులు నిర్వహిస్తూ ప్రజల మన్ననలను అందుకోవడం జరుగుతుందని అన్నారు. మహిళల భద్రతకు ప్రజల ధన మాన ప్రాణ రక్షణలో పోలీస్ శాఖ అహర్నిశలు కృషి చేస్తుందని అన్నారు. ఎన్నో పండుగలు, ఉత్సవాలు, ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరుపుకుంటున్నామంటే అందుకు కారణం పోలీస్ శాఖ అని అన్నారు. సైబర్ నేరాలు, మాదగ్రద్వ్యాల నిర్మూలనకు ప్రజలలో వివిధ రకాల అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని సంఘ విద్రోహ శక్తులకు ఎదురుండి నిలబడి సామాన్య ప్రజల్లో ఒక భరోసా కల్పిస్తున్నది పోలీస్ శాఖ అని గుర్తు చేశారు వీరందరూ పూర్తిస్థాయి కానిస్టేబుల్స్ గా విధులు నిర్వహిస్తూ తెలంగాణ రాష్ట్ర పోలీస్ శాఖకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. జిల్లా ఎస్పీ చెన్నూరు రూపేష్, ములుగు భద్రాది కొత్తగూడెం పి పి ఎల్ అంబర్ పేట్ రాజన్న సిరిసిల్ల మొత్తం ఐదు జిల్లాలకు చెందిన 224 మంది ట్రైని ఆర్మూర్ రిజర్వ్ పోలీస్ కానిస్టేబుల్స్ 9 నెలలు శిక్షణ నిమిత్తం సంగారెడ్డి జిల్లా పోలీస్ ట్రైనింగ్ సెంటర్ చిదురుపల్లి లో రిపోర్ట్ చేయడం జరిగిందని వీరికి శిక్షణలో భాగంగా నూతన చట్టాలతో పాటు స్పెషల్ అండ్ లోకల్ లాస్ క్రైమ్ ఇన్వెస్టిగేషన్ ఇంటలిజెన్స్ ఇంటర్నల్ సెక్యూరిటీ పర్సనాలిటీ డెవలప్మెంట్ ఆర్మూర్ లారీ డ్రీమ్ వాంటింగ్ నేర్పించడం జరిగిందని అన్నారు. పోలీస్ శాఖ అంటేనే క్రమశిక్షణకు మారుపేరులాంటిదని పోలీస్ శాఖలో నేటి నుండి పూర్తిస్థాయి కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తూ మంచి ప్రవర్తనను కలిగి ప్రజలకు సేవ చేయాలని సూచించారు. ఈ తొమ్మిది నెలల ట్రైనింగ్ తో శారీరకంగా మానసికంగా పెట్టుగా ఉండటానికి తోడ్పడుతుందని రోజు వ్యాయామం చేస్తూ ఫిట్నెస్ కొనసాగించాలని అన్నారు. నిజాయితీ నిబద్ధతతో విధులు నిర్వర్తిస్తూ తెలంగాణ రాష్ట్ర పోలీస్ శాఖకు మంచి పేరు తీసుకురావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు ఏ ఎస్ పి సంజీవరావు డిటిసి ప్రిన్సిపాల్ శ్రీనివాసరావు వాయిస్ ప్రిన్సిపాల్ రమేష్ డిఎస్పి ఇండోర్ ఔట్డోర్ శిక్షణలకు ఎస్పి ఇన్స్పెక్టర్ విజయ్ కృష్ణ జిల్లా డిఎస్పీలు ఇన్స్పెక్టర్లు ఆర్యులు ట్రైనీ కానిస్టేబుల్స్ తదితరులు పాల్గొన్నారు.




# పోషక ఆహారలోపం పై అవగాహన

వీణవంక, నవంబర్21(మనంన్యూస్): ఎదిగే పిల్లల్లో పోషక ఆహార లోపం పై మాల్లారెడ్డి విశ్వవిద్యాలయం (స్కూల్ ఆఫ్ అగ్రికల్చరల్ సైన్సెస్) విద్యార్థుల ఆధ్వర్యంలో గురువారం మండలకేంద్రం లోని అంగన్‌వాడి కేంద్రంలో విద్యార్థుల తల్లిదండ్రులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పిల్లల ఆరోగ్య అభివృద్ధికి అత్యంత ప్రధానమైనది మాలన్యూట్రిషియన్ అని శరీరంలో పోషకాల కొరత అది వారి శారీరక,మానసికత్వంపై ప్రతికూల ప్రభావం చూపుతుందని అన్నారు. పిల్లలకు పౌష్టికాహారం అందించాలని లేని యెడల వారి ఎదుగుదలకు అడ్డంకిగా మారుతుందని అన్నారు. పిల్లలకు సరైన ఆహారం అందించడం, తల్లిపాలు పెంచడం, పోషకాలు అవసరమైనప్పుడు ఇవ్వడం,పిల్లలకు పర్యావరణ, ఆరోగ్యసేవలనుఅందించాలని, పిల్లలకు ఆరోగ్యకరమైన భవిష్యత్ ఇవ్వాలంటే మాల న్యూట్రిషన్ ఇవ్వడం ఎంతో అవసరమని తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడి ఉపాధ్యాయురాలుఅన్నపూర్ణ, యూనివర్సిటీ విద్యార్థులు రుచిత, మ్యారి, షారోన్,పద్మజరెడ్డి, మానస,నీలిమ తదితరులు పాల్గొన్నారు.

## ఆత్మకూర్(ఎస్)పిఎస్
# తనిఖీ చేసిన ఎస్పీ

- షీటర్స్ పై నిఘా ఉంచాలి

ఆత్మకూర్, నవంబర్ 21(మనం న్యూస్): పోలీస్ స్టేషన్ తనిఖీలో భాగంగా జిల్లా ఎస్పి సన్ ప్రీత్ సింగ్ గురువారం ఆత్మకూరు పోలీస్ స్టేషన్ ను సందర్శించారు సిబ్బంది పరేడ్ ను పరిశీలించారు. ఎస్పికి డీఎస్పీ రవి, సీఐ సురేందర్ రెడ్డి, ఆత్మకూరు స్టేషన్ సిబ్బంది స్వాగతం పలికారు. ముందుగా స్టేషన్ అవరనంలో మొక్కలు నాటారు, సిబ్బందితో మాట్లాడి సమస్యలను తెలుసుకున్నారు, అనంతరం స్టేషన్ రికార్డ్స్, పరిసరాలు పరిశీలించి తనిఖీ చేసి పోలీస్ స్టేషన్ మ్యాప్ ను, గ్రామాల హద్దులను, కేసు ఫైల్స్ ను, కోర్టు వ్యవహారాలు, రిసెప్షన్, కేసుల్లో సీజ్ చేసిన వాహనాలు పరిశీలించారు. ఎన్ఫోర్స్మెంట్ గురించి సమీక్షించారు, రౌడి షిటర్స్, సస్పెక్ట్ పై నిఘా ఉంచాలి అన్నారు. కేసులు, పిర్యాదులు పెండింగ్ ఉంచకుండా ఎప్పటికపపుడు పరిష్కరించాలి అన్నారు పోలీస్ స్టేషన్ ను పరిశుభ్రంగా ఉంచాలని, ప్రతి విషయమును రికార్డుల యందు జాగ్రత్తగా నమోదు పరచాలని, పోలీస్ స్టేషన్ కు వచ్చే వారిని మర్యాద పూర్వకముగా చూసి, వారి సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు. పోలీస్ స్టేషన్ పరిధిలో తనిఖీలు క్షుణ్ణంగా చేయాలి, కొత్త వ్యక్తుల కదలికలపై నిఘా ఉంచాలి అన్నారు. సామాజిక అంశాలు దొంగతనాలు, రోడ్డు ప్రమాదాల నివారణ, సైబర్ మోసాల నివారణ, బాలకార్మిక వ్యవస్థ, ఇఇ కెమెరాల ఏర్పాటు మొదలగు అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించాలి అన్నారు.ఎస్పి వెంట డి.ఎస్.పి రవి, సిఐ సురేందర్ రెడ్డి, ఎస్సై శ్రీకాంత్, డి సి ఆర్ బి ఎస్ ఐ. యాకూబ్, పోలీస్ ట్రాన్స్పోర్ట్ ఆర్ఎస్ఐ సురేష్, డి సి ఆర్ బి సిబ్బంది అంజన్ రెడ్డి, శేఖర్ రెడ్డి, ఎస్పి సీసీ సందీప్ ఉన్నారు.



# మరోసారి ఎమ్మెల్సీగా నర్సిరెడ్డిని గెలిపించాలి




మధిర, నవంబర్21(మనం న్యూస్): మరోసారి ఎంఎల్‌సిగా నర్సిరెడ్డిని గెలిపించాలని టీఎస్ యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి పారుపల్లి నాగేశ్వరరావు కోరారు. మధిరలోని తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ ప్రాంతీయ కార్యాలయంలో కార్యదర్శి షేక్ నాగూర్ వలి అధ్యక్షతన నూతన ఉపాధ్యాయులకు సర్వీస్ మేటర్స్ పై అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సదస్సులో నూతన ఉపాధ్యాయుల సమక్షంలో గత ఐదున్నర సంవత్సరాలుగా తెలంగాణ రాష్ట్ర శాసనమండలి లో విద్యారంగ అభివృద్ధిని కాంక్షిస్తూ నల్గొండ- వరంగల్- ఖమ్మం ఉపాధ్యాయ నియోజకవర్గ శాసనమండలి సభ్యులు అలుగువెల్లి నర్సిరెడ్డి చేసిన కృషిని తెలుపుతూ 'అలుగుబల్లి నర్సిరెడ్డి విద్యా రంగంపై ప్రస్తావించిన అంశాలు' పేరుతో పుస్తకాన్ని గౌరవ అతిథులు టీఎస్ యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి పారుపల్లి నాగేశ్వరరావు, విద్యావేత్తలు శీలం వెంకట రెడ్డి, అనుమోలు భాస్కరరావు, మధిర ఎర్రుపాలెం మండలాల టీఎస్ యుటిఎఫ్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఏ వినోద రావు, బి నాగరాజు, ఈ వీరయ్య, ఈ కోటేశ్వరరావు లు ఆవిష్కరించారు. పుస్తక ఆవిష్కరణ అనంతరం వారు మాట్లాడుతూ నర్సిరెడ్డి శాసనమండల్లో ఉపాధ్యాయుల పక్షాన విద్యాభివృద్ధిని కాంక్షిస్తూ సూచనలు, సలహాలు అందించటమే కాక అవసరమైన సందర్భంలో ఆనాటి ప్రభుత్వాన్ని నిలదీస్తూ మాట్లాడిన అనేక విషయాలు ఈ పుస్తకంలో నిక్షిప్తం చేయడం జరిగిందన్నారు. శాసనమండలి లోనే కాక శాసనమండలి బయట కూడా నిరంతరం ఉపాధ్యాయుల పక్షాన గళం వినిపించారన్నారు. ప్రత్యేకించి సుదీర్ఘకాలం పెండింగ్లో ఉన్న బదిలీలు, పదోన్నతులు, నియామకాల సాధనకై వారు చేసిన కృషి మరువలేమన్నారు. అలాంటి వారిని శాసనమండలికి మరో మారు పంపించాలన్నారు. అందుకే రాబోయే రోజుల్లో జరగనున్న ఎన్నికల్లో ప్రథమ ప్రాధాన్యత ఓటుతో అలుగుబెల్లి నర్సిరెడ్డి ని గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో ప్రాంతీయ కార్యాలయం కన్వీనర్ రావిరాల లక్ష్మణరావు, పూర్వ జిల్లా కార్యదర్శి తాళ్లూరి ఆంజనేయులు, మధిర, ఎర్రుపాలెం మండలాల నాయకులు నంద్రు వెంకటేశ్వరరావు, షేక్ ఇబ్రహీం, బి చెన్నయ్య, దైవం భీమ శంకరరావు,మల్లా రాజు, లంకా నాగేశ్వరరావు, జి బి ఎం ఎస్ రాణి, కాజా సునీత, మాచారపు కళావతి, దనిశెట్టి భాస్కరరావు, వూట్ల కొండలరావు, కూరపాటి రమేష్, బొబ్బిలిపాటి రమేష్, చెరుకూరి వెంకటరావు, మాగునూరి విజయ్ కుమార్, స్వర్గం శ్రీనివాసరావు ఉన్నారు.



## బంధువుల ఇంటికి వెళ్తు
# అనంత లోకాలకు

- బైక్ అదుపు తప్పి ఒకరు మృతి, ఒకరికి గాయాలు

మద్రిగూడ, నవంబర్ 21(మనం న్యూస్): బైక్ అదుపు తప్పి ఒకరు మృతి చెందిన సంఘటన మర్రిగూడ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. మర్రిగూడ ఎస్ఐ ఎం. కృష్ణారెడ్డి తెలిపిన వివరాల ప్రకారం మాడ్గుల మండలం సుద్దపల్లి గ్రామానికి చెందిన ఇద్దరు యువకులు గ్యార నర్సింహ,ఎర్పుల శివ బుధవారం రోజు రాత్రి హైదరాబాద్ నుండి బయలుదేరి తిరుగండ్లపల్లి గ్రామంలోని వారి బంధువుల ఇంటికి వెళ్తుండగా మార్గం మధ్యలో మాల్ తిరుగండ్లపల్లి గ్రామాల మధ్య ఇప్ప బండ మూల మలుపు వద్ద బైక్ నడుపుతున్న ఎర్పుల శివ అనే వ్యక్తి బైక్ ని అతి వేగంగా, అజాగ్రత్తగా నడపటం వల్ల బైక్ అదుపు తప్పి రోడ్డు పక్కన గల చెట్ల పొదల్లో వారు పడిపోయినారు.ఈ ప్రమాదంలో బైక్ వెనకాల కూర్చున్న గ్యార నర్సింహ తలకి బలమైన గాయం కావడం వలన అతను అక్కడికక్కడే మృతి చెందాడు.బైక్ డ్రైవింగ్ చేసిన ఎర్పుల శివకి గాయాలయ్యాయి. మృతుడు గ్యార నర్సింహ తండ్రి అయిన గ్యార అంజయ్య ఇచ్చిన పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# సర్వే వివరాలు పకడ్బందీగా ఆన్‌లైన్‌చేయాలి

- జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్



భద్రాద్రి కొత్తగూడెం, నవంబర్ 21 (మనంప్రతినిధి): జిల్లాలో ఈ నెల 9 నుంచి చేపట్టిన ఇంటింటి సర్వే కార్యక్రమంలో స్వీకరించిన కుటుంబాల వివరాలను అత్యంత పకడ్బందీగా ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని డేటా ఎంట్రీ ఆపరేటర్లకు జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్ సూచించారు. గురువారం ఐడీఓసీ కార్యాలయంలో కంప్యూటర్ ఆపరేటర్లకు నిర్వహించిన అవగాహన కార్యక్రమానికి ఆయన హాజరై తగు సూచనలు చేశారు. జిల్లాలో సర్వే విజయవంతంగా జరుగుతుందని, అదే తరహాలో ఎలాంటి పొరపాట్లు జరగకుండా ఆన్‌లైన్ లో ప్రతి కుటుంబ వివరాలను నమోదు చేసేందుకు చర్యలు చేపట్టబోతున్నామని చెప్పారు. ఇందులో డేటా ఎంట్రీ ఆపరేటర్లు అత్యంత కీలకంగా వ్యవహరించాలని చెప్పారు. కుటుంబాల వివరాలు అంశాల వారీగా ప్రత్యేక ఫార్మేట్ లో నమోదు చేసేటప్పుడు ఎలాంటి తప్పులు చోటు చేసుకోకుండా జాగ్రత్తలు వహించాలని అన్నారు. అంశాల వారీగా ఒకటికి రెండుసార్లు సరిచూసుకొని ఆన్‌లైన్‌లో నమోదు చేయాల్సిన బాధ్యత ఆపరేటర్ల పై ఉందని అన్నారు. ఒక్కొక్క ఆపరేటర్ కు నిర్దేశించిన కుటుంబాల సంఖ్య ఆధారంగా ఆన్‌లైన్‌లో వారి వివరాలను నమోదు చేస్తారని చెప్పారు. వివరాలను ఆన్‌లైన్ నమోదు ప్రక్రియను సూపర్‌వైజర్లు, ప్రత్యేక అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తారని తెలిపారు. ఆన్‌లైన్ నమోదు ప్రక్రియ విషయంలో డేటా ఎంట్రీ ఆపరేటర్లు పూర్తిస్థాయిలో అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సీపీఓ సంజీవరావు, మాస్టర్ ట్రైనీలు పాల్గొన్నారు.

# సమాజం పట్ల విశ్వసనీయత పెంపొందించేలా

- ప్రజాసేవకు అంకితం కావలి
- మల్టీ జోన్ -1 ఐజీపీ ఎస్. చంద్రశేఖర్ రెడ్డి
- ఘనంగా ట్రైనీ కానిస్టేబుళ్ల పాసింగ్ అవుట్ పరేడ్



ఖమ్మం, నవంబర్ 21(మనం బ్యూరో): సమాజం పట్ల విశ్వసనీయత పెంపొందించేలా ప్రజాసేవకు అంకితం కావాలని మల్టీ జోన్ -1 ఐజీపీ ఎస్. చంద్రశేఖర్ రెడ్డి అన్నారు. తొమ్మిది నెలల బేసిక్ ఇండక్షన్ శిక్షణను పూర్తి చేసుకున్న 263 ఏఆర్, సివిల్ ట్రైనీ పోలీసు కానిస్టేబుళ్ల పాసింగ్ అవుట్ పరేడ్ (దీక్షాంత్ పరేడ్) గురువారం సిటీ పోలీస్ శిక్షణ కేంద్రంలో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి పోలీస్ కమిషనర్ సునీల్ దత్, భద్రాద్రి కొత్తగూడెం ఏస్పీ రోహిత్ రాజ్ హాజరైయ్యారు. ముఖ్య అతిథిగా హాజరైన మల్టీ జోన్-1 ఐజీపీ ముందుగా ట్రైనీ కానిస్టేబుళ్ల నుంచి గౌరవవందనం స్వీకరించారు. అనంతరం విధి నిర్వహణలో వివక్ష చూపమనీ, తమ సేవలతో దేశ ప్రతిష్ట పెంచుతామని శిక్షణ పూర్తి చేసుకున్న కానిస్టేబుళ్లు ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా ఐజీపీ మాట్లాడుతూ..సమాజానికి అత్యున్నతమైన సేవలు అందించే అవకాశం వున్న పోలీస్ శాఖలో చేరి శిక్షణ పూర్తి చేసుకున్న కానిస్టేబుళ్లు పోలీస్ శాఖలో పూర్తి భాధ్యతలు నిర్వహించేందుకు నియమించబడ్డారని అన్నారు. అప్పగించిన భాధ్యతలు సక్రమంగా సద్వినియోగం చేసుకొవాలని సూచించారు. ప్రధానంగా ప్రజల రక్షణ మన భాధ్యత అని, వారి హక్కులను, ఆత్మగౌరవం భంగం కలగకుండా ప్రజలతో మంచి నడవడికను అలవాటు చేసుకోవాలన్నారు. ముఖ్యంగా పోలీస్ ఉద్యోగంలో క్రమశిక్షణ అనేది చాల ముఖ్యమనే విషయాన్ని ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాలన్నారు. నిత్యం పని వత్తిడి, ప్రతికూల పరిస్థితులలో భాధ్యతలు నిర్వహించాల్సి వుంటుంది కాబట్టి ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి ఫిట్నెస్ చాల ముఖ్యమైనదన్నారు. అవినీతి ఆరోపణలు లేకుండా, ప్రలోభాలకు గురికాకుండా నీతి నిజాయితీతో విధులు నిర్వహిస్తే ప్రజలు అదరిస్తారని అన్నారు. పట్టుదలతో శిక్షణ పూర్తి చేసుకున్న కానిస్టేబుళ్లు అంకిత భావంతో సేవలు అందిస్తూ వృత్తిపరమైన జీవితంలో ఉన్నత స్థాయికి చేరాలని ఆకాంక్షించారు. శిక్షణలో నేర్చుకున్న అంశాలను క్షేత్రస్థాయిలో అమలు చేయాలని కోరారు. నేరాల నియంత్రణ , కొత్త టెక్నాలజీ వినియోగంలో తెలంగాణ రాష్ట్ర పోలీసులకు మంచి గుర్తింపు వుందని, ఈ తొమ్మిది నెలల శిక్షణ కాలంలో నేర్చుకున్న కొత్త చట్టాలను సమర్థవంతంగా అమలు చేయాలని అన్నారు. తొమ్మిది నెలల శిక్షణలో పోలీసు పరిపాలన, డాక్యుమెంటేషన్, వ్యక్తిత్వ వికాసం. లా అండ్ ఆర్డర్,ఇంటెలిజెన్స్, అంతర్గత భద్రత, క్రిమినల్ చట్టం బిఎన్ఎస్, బిఎస్ఏ, క్రిమినల్ లా, బిఎన్ఎస్ఎస్, ఎస్ఎల్ఎల్, నేరం విచారణ, ఫోరెన్సిక్ సైన్స్, ఫోరెన్సిక్ మెడిసిన్, అదేవిధంగా అవుట్డోర్స్ ఫిజికల్ ట్రైనింగ్, స్క్వాడ్ డ్రిల్, ఆరమ్స్ డ్రిల్, లాఠీ డ్రిల్, టియర్ గ్యాస్, మాబ్ ఆపరేషన్లు, వెపన్ ట్రైనింగ్, ఫీల్ క్రాఫ్ట్ ట్రాఫిక్ డ్రిల్, ఫస్ట్ ఎయిడ్, డ్రిల్, ఇండోర్, అవుట్ డోర్ అన్ని అంశాలను క్రమపద్ధతిలో నేర్చుకొని శిక్షణను విజయవంతంగా పూర్తి చేశారని అన్నారు. ఈ ఏడాది ఫిబ్రవరి 21న ప్రారంభమైన 8 వ బ్యాచ్లో రాచకొండ చెందిన ఏఆర్ కానిస్టేబుళ్లు -92, రామగుండం, వికారాబాద్ చెందిన సివిల్ కానిస్టేబుళ్లు- 171 శిక్షణ పూర్తి చేసుకుని విధుల్లో చేరడానికి సిద్ధమయ్యారు. శిక్షణలో ప్రతిభ కనబర్చిన అభ్యర్థులకు జ్ఞాపికలు అందజేశారు.

### జ్ఞాపికలు అందుకున్న ట్రైనీ కానిస్టేబుళ్ల వీరే..

రాచకొండ కు చెందిన ఏఆర్ కానిస్టేబుళ్లు పి.రఘు, కె.కిశోర్, రామగుండం కు చెందిన సివిల్ కానిస్టేబుళ్లు జి.ప్రశాంత్, యం. నవీన్ కుమార్, డి.ప్రదీప్, బెస్ట్ అల్ రౌండర క. హరిష్ వున్నారు. కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ అడ్మిన్ నరేష్ కుమార్, అడిషనల్ డీసీపీ లా ఆర్డర్ ప్రసాద్ రావు, ఏఆర్ అడిషనల్ డీసీపీలు కుమారస్వామి, విజయబాబు, ఏసీపీలు రమణమూర్తి, తిరుపతి రెడ్డి, రఘు, రహెమాన్, రవి, శ్రీనివాసులు, సాంబరాజు, నర్సయ్య, సుశీల్ సింగ్, పోలీస్ అసోసియేషన్ అధ్యక్షుడు శ్రీనివాస్, డాక్టర్ జీతేందర్ పాల్గొన్నారు.

# భవిత కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి



- జిల్లా సమ్మిళిత విద్యా కోఆర్డినేటర్, యస్. కె. సైదులు

కొత్తగూడెం, నవంబర్ 21(మనం న్యూస్): కొత్తగూడెం పట్టణంలోని భవిత కేంద్రాన్ని జిల్లా సమ్మిళిత విద్యా కోఆర్డినేటర్ యస్. కె. సైదులు సందర్శించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ, ప్రతివారం జిల్లాలోని అన్ని మండలాలలో నిర్వహించబడుతున్న ఫిజియోథెరపీ శిభిరాన్ని, శారీరక వైకల్యంతో పాటు ఇతర వైకల్యాలు కలిగిన పిల్లలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఫిజియోథెరపిస్టులు అందిస్తున్న మెరుగైన సేవలను ఉచితంగా పొంది, తద్వారా దివ్యాంగ పిల్లలు సత్ఫలితాలను సాధిస్తున్నారని అన్నారు. శిభిరం లో హాజరైన పిల్లల తల్లిదండ్రులతో మాట్లాడి, పిల్లల ప్రగతిని అడిగి తెలుసుకున్నారు.జిల్లాలోని 23 మండలాలలో నిర్వహిస్తున్న 30 భవిత కేంద్రాలలో పని చేస్తున్న 36 మంది సమ్మిళిత విద్యా రిసోర్స్ పర్సన్ లు, 21 రకాల వైకల్యాలు కలిగిన పిల్లలందరికీ తగిన శిక్షణను ఇస్తున్నారని, దివ్యాంగ పిల్లలలో వారి సామర్థ్యాలను పెంచేందుకు భవిత కేంద్రాలు ఎంతగానో తోడ్పడుతున్నాయని అన్నారు. భవిత కేంద్రాలలో ఇచ్చే శిక్షణతో మెరుగుపడిన దివ్యాంగ పిల్లలను, తదుపరి సాధారణ పాఠశాలలో చేర్పిస్తారని అన్నారు.ఈ సందర్భంగా ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల, రైటర్ బస్తీలో నిర్వహిస్తున్న మధ్యాహ్న భోజన కార్యక్రమాన్ని పరిశీలించారు. మధ్యాహ్న భోజనంలో మెనూ పాటించాలని, నాణ్యత కలిగిన ఆహారాన్ని పిల్లలకు అందించే విధంగా చూడాలని ప్రధానోపాధ్యాయులకు, ఇంప్లీమెంటింగ్ ఏజెన్సీ లకు సూచించారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు వరప్రసాద్, సమ్మిళిత విద్యా ఉపాధ్యాయురాలు దుర్గా మాధవి, సమ్మిళిత విద్యా రిసోర్స్ పర్సన్లు శ్రీరామ్, అరుణ కుమారి, ఫిజియోథెరపిస్ట్ వసీం అహ్మద్, తల్లిదండ్రులు, దివ్యాంగ విద్యార్థులు పాల్గొన్నారు.

# రేవంత్ రెడ్డి నువ్వెంత పిరికివాడివో తెలిసిపోయింది



- ఎమ్మెల్సీలు తక్కెళ్లపల్లి, సత్యవతి

మహబూబాబాద్ నవంబర్ 21 (మనం ప్రతినిధి): రేవంత్ రెడ్డీ...నువ్వెంత పిరికివాడివో తెలిసిపోయిందని ఎమ్మెల్సీలు తక్కెళ్ళపల్లి రవీంద్రరావు సత్యవతి రాథోడ్ పేర్కొన్నారు. గురువారం టిఆర్ఎస్ కార్యాలయంలో పార్టీ జిల్లా అధ్యక్షులు మాలోత్ కవిత ఆధ్వర్యంలో జరిగిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ.. మానుకోట లో ధర్నా అంటేనే వణికిపోయి, పోలీస్‌లను అడ్డుపెట్టుకొని కేటీఆర్ మహాధర్నాకు అనుమతి రాకుండా చేసి, నిన్న అర్ధరాత్రి దాకా నిదురపోకుండా గడిపిన నిన్ను చూసి జనం నవ్వుకుంటున్నారని విమర్శించారు. కేసిఆర్ నామజపం చేసుకుంటూ సంవత్సరం నుండి కాలం వెళ్లదీస్తున్న రేవంత్ రెడ్డి నీ.. భయం, వణుకు, తెలంగాణ ప్రజలకు తెలిసిపోతోందన్నారు. నీ..శక్తినంతా ఉపయోగించి కేటిఆర్ రాకను అడ్డుకొని ఉండవచ్చు,, ఇది తాత్కాలికమే అని హెచ్చరించారు. అన్ని అనుమతులతో శాంతియుతంగా ఇదే మానుకోటలో కేటిఆర్ సభ జరిపి తీరుతామని ఉద్ఘాటించారు. మరిచిపోకు రేవంత్ రెడ్డి.. మనది ప్రజాస్వామ్య దేశం. నువ్వెంత కాలం ముఖ్యమంత్రి గా ఉంటావో చూద్దామని అన్నారు. మీ పార్టీ అధికారంలో ఉండేది మాత్రం ఇంకా కేవలం నాలుగు సంవత్సరాలేనని గుర్తు చేశారు. త్వరలోనే మహబూబాబాద్ లో సభ పెట్టి తీరుతామని, ఆ సభలో టిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యేలు బాణోత్ శంకర్ నాయక్, డిఎస్ రెడ్యా నాయక్, మున్సిపల్ చైర్మన్ పాల్వాయి రామ్మోహన్ రెడ్డి, వైస్ చైర్మన్ మార్నేని వెంకన్న, టిఆర్ఎస్ నాయకులు యాకుబ్ రెడ్డి, తేళ్ల శ్రీనివాస్, జేరిపోతుల వెంకన్న, మంగళంపల్లి కన్నా, బాణోత్ రవికుమార్, యాల్లా మురళీధర్ రెడ్డి, పరకాల శ్రీనివాస్ రెడ్డి, ఎండి ఫరీద్ తదితరులు పాల్గొన్నారు.

### బిఆర్ఎస్ మహాధర్నాకు అనుమతి ఇచ్చిన హైకోర్టు

మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో టిఆర్ఎస్ పార్టీ తలపెట్టిన మహా ధర్నా కు పోలీసులు అనుమతి ఇవ్వలేదు. ఈ మహాధర్నాను పెట్టుకోవడానికి తెలంగాణ హైకోర్టు అనుమతి ఇచ్చినట్టు తెలుస్తోంది. ఈ నెల 25న సోమవారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1గంట వరకు సభ నిర్వహణకు అనుమతి లభించినట్లు సమాచారం.

# నీటి సరఫరాను పరిశీలించిన ఈఈ



కారేపల్లి, నవంబర్ 20(మనం న్యూస్): సింగరేణి గ్రామపంచాయతీలో నీటి సరఫరాను ఖమ్మం జిల్లా గ్రామీణ నీటి సరఫరా ఇంట్రా విభాగం అధికారి పుష్పలత గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పంచాయతీ కార్యాలయంలో ఆర్డబ్ల్యూఎస్ విభాగానికి సంబంధించిన దస్రాల్ని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా గ్రామంలో ఉన్న నీటి సరఫరా విధానాన్ని కార్యదర్శి నవీన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కు వివరించారు. నీటి సరఫరాలో ఇబ్బందులు తలెత్తకుండా పరిస్థితిని గమనిస్తూ ఎప్పటికప్పుడు ప్రత్యామ్నాయ మార్గాలను అనుసరించాలని అన్నారు. నీటి సరఫరాకు సంబంధించిన పలు సూచనలను కార్యదర్శి నవీన్ కు తెలిపారు. ప్రతినెల 1, 11, 21 వ తేదీలలో మంచినీటి ట్యాంకులను శుభ్రం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉప కార్యనిర్వాహక ఇంజనీరు నరసింహారావు, ఎంపిఓ రవీంద్ర ప్రసాద్, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ నరేందర్ తదితరులు పాల్గొన్నారు.



# సింగరేణిలో ఘనంగా మత్స్యకారుల దినోత్సవం

కారేపల్లి, నవంబర్ 20(మనం న్యూస్): అంతర్జాతీయ మత్యకారుల దినోత్సవాన్ని గురువారం కారేపల్లి లోని ముదిరాజ్ లు ఘనంగా నిర్వహించారు. స్థానిక పెద్దమ్మ తల్లి ఆలయం నుంచి ముదిరాజ్ జెండాలు చేత పట్టుకుని కారేపల్లి ప్రధాన రహదారులలో ర్యాలీ నిర్వహించి, స్థానిక బస్టాండ్ సెంటర్లో ముదిరాజ్ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సింగరేణి మండల అధ్యక్షుడు తురక నారాయణ మాట్లాడుతూ ముదిరాజులందరి ఐక్యత ను చాటే విధంగా అంతర్జాతీయ మత్స్యకారుల దినోత్సవం రోజున కారేపల్లిలో ఘనంగా జెండా పండుగను నిర్వహించామన్నారు. అనంతరం సమా వేశం ఏర్పాటు చేసుకొని ముదిరాజుల అభివృద్ధికి సలహాలు, సూచనలు సేకరించామన్నా రు. ప్రభుత్వం నుంచి ముదిరాజులకు రావలసిన పథకా లు, ఇతర అంశాలను చర్చించామన్నారు. ఈ కార్యక్రమంలో తురక రాంబాబు, తురక సాంబయ్య, చింతల సంపత్ కుమార్, గంగారబోయిన సత్యనారాయణ, పెద్దమ్మ సత్యం, గంగరబోయిన యాదగిరి, దుండి సీతారాములు, బోళ్ళ మల్సూర్, పేర్ని వెంకటేశ్వర్లు, అక్కుల నాగరాజు, అక్కుల శ్రీను, పిట్టల బాలరాజు, గంగరబోయిన శ్రీను, బోళ్ళ మలుసూర్, గిరిబోయిన వెంకన్న, గొడుగు శ్రీనివాసరావు, ఉడతల సంపత్, ఉడతల సారంగపాణి, గంగరబోయిన మురళి, తురక లక్ష్మీనారాయణ, తురక రవి, తురక కోటేశ్వరరావు, పెద్దమ్మ పుల్లయ్య, గూని వెంకన్న, తురక రాజు తదితరులు పాల్గొన్నారు.

# ఏసీబీకి చిక్కిన అవినీతి అధికారిణి

- భూ రికార్డుల విషయంలో 20వేల లంచం తీసుకుంటూ పట్టుబడ్డ జ్యోతి

మహబూబాద్, నవంబర్ 21 (మనం ప్రతినిధి): మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఏసీబీ అధికారులు దాడులు చేపట్టారు. గురువారం జరిగిన ఏసిబి దాడులలో అవినీతి అధికారి ఎసిబి కి చిక్కారు. ఆర్టీఐ ద్వారా సమాచారం కోరిన బాధితుని వద్ద 20 వేలు లంచం అడిగి తీసుకుంటుండగా అవినీతి నిరోధక శాఖ అధికారులు పట్టుకున్నారు.

కలెక్టరేట్ లోని భూ సర్వే రికార్డుల శాఖలో డ్రాఫ్ట్మన్ గా జ్యోతి శర్మ భాయ్ పనిచేస్తున్నారు. బాధితుడు వరంగల్ కి చెందిన కార్తీక్ గుండ్రతిమడుగు రెవిన్యూ పరిధిలో 2,1/2 ఎకరాల భూమి కొనుగోలు చేసి దానికి సంబందించిన డ్రాఫ్ట్ కాపీ అడుగాడు. టి పా కింద 5వేలు రూపాయలు కట్టారు. 20 వేల రూపాయలు తనకు ఇస్తేనే డ్రాఫ్ట్ మ్యాప్ ఇస్తానని డిమాండ్ చేయడం తో ఏసీబీని ఆశ్రయించారు. డిఎస్పీ సాయిలు, సిఐ లు రాజు, రఘు లు పాల్గొని భాదితుడు 20 వేల రూపాయలు ఇస్తుండగా అధికారిని పట్టుకున్నారు. సదరు ఉద్యోగి ఉద్యోగుల సంఘం ప్రతినిధిగా వుంటూ ఇలాంటి అవినీతి చేయడంతో ఇదేమి పద్ధతి అని మిగతా ఉద్యోగులు ముక్కున వేలేసుకుంటున్నారు. ఈమె కాక ఇంకా చాలా మంది అవినీతి పాల్పడే ఉద్యోగులు కలెక్టరేట్ లో తిష్ట వేసి కూర్చున్నారని గుసగుసలు వినిపిస్తున్నాయి.



### లంచం అడిగితే 1064 కాల్ చేయండి

ప్రభుత్వ ఉద్యోగులు ఎంతటి వారైనా లంచం అడిగితే 1064 కాల్ చేయాలని ఏసీబీ అధికారులు సూచించారు. మహబూబాబాద్‌లో భూ సర్వే రికార్డ్ లో పట్టుబడ్డ జ్యోతి శర్మ బాయ్ ని అరెస్ట్ చేసి వరంగల్ కోర్టులో శుక్రవారం హాజరు పరుస్తామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రభుత్వ అధికారులు ప్రజలకు పని చేయవలసిన బాధ్యత ఉంది. ఎవరు కూడా లంచాల ఆశించి పని చేయకూడదని సూచించారు. ఒకవేళ ఎవరైనా లంచాలు డిమాండ్ చేస్తే 1064 కాల్ చేయాలని పేర్కొన్నారు.

# క్షయ నివారణకు బీసీసీ వ్యాక్సిన్ తో చెక్:డాక్టర్ రవి



మరిపెడ, నవంబర్ 21(మనం న్యూస్): మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గురువారం క్షయ(టీబీ)వ్యాధి నిర్ధారణకు 2 వారాలు నుండి తగ్గని దగ్గు,జ్వరం ఉన్న వారి నుండి పలు గ్రామాలలో తేమడ(కళ్ళె)45 శాంపిల్స్ తీసుకొని రావడం జరిగిందని వైద్యాధికారి డాక్టర్ గుగులోతు రవి తెలిపారు.ఈ శాంపిల్స్ జిల్లా కేంద్రానికి పంపి టీబి నిర్ధారణ అయితే 6 నెలలు ఉచిత చికిత్స,500 పారితోషకం ఇస్తామని అన్నారు.మరిపెడ పీహెచ్సీ పరిధిలో ప్రతి నెల 60 మంది టీబీ రోగులకు ఉచితంగా మందులు ఇస్తున్నామని,మండల పరిధిలో టిబి వ్యాధిని అంతం చేయడానికి సర్వే నిర్వహించామని త్వరలోనే వయోజన బీసీజీ వ్యాక్సిన్ ఇస్తామని డాక్టర్ రవి అన్నారు.ఈ కార్యక్రమంలో సూపెర్వైసోర్ సుదర్శన్,ఆచార్యలు,ల్యాబ్ టెక్నీషియన్ అనిత,రవికుమార్,హెల్త్ అసిస్టెంట్ నర్సయ్య,ఆశ ఆరోగ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

# చదువుతోనే సమాజంలో ఉన్నత స్థానం...

- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్
- పందిళ్ళపల్లి హైస్కూల్‌ను సందర్శించిన కలెక్టర్



ఖమ్మం, నవంబర్ 21(మనం న్యూస్): చదువు తోనే సమాజంలో ఉన్నత స్థానం సాధించవచ్చని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. గురువారం కలెక్టర్, చింతకాని మండలం పందిళ్ళపల్లి లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆకస్మిక తనిఖీ చేశారు. కలెక్టర్, పాఠశాల నందు తరగతి గదులు తిరుగుతూ, విద్యా భోధన ప్రకియను పరిశీలించారు. పాఠశాలలో ఆరవ తరగతి క్లాస్ రూం లోకి వెళ్లి ఉపాధ్యాయురాలు ఇంగ్లీష్ బోధిస్తున్న తీరును పరిశీలించి, విద్యార్థులతో కలిసి ఇంగ్లీష్ పాఠాన్ని విన్నారు. అనంతరం టీచర్ లా బోర్డుపై ఇంగ్లీష్ పాఠాన్ని, గ్రామర్ ను పిల్లలకు సులువుగా అర్థమయ్యే విధంగా కలెక్టర్ బోధించారు. పుస్తకంలో ఉన్న పాఠ్యాన్ని పిల్లలతో ఉచ్చరిస్తూ చదివించారు. విద్యార్థులతో ముచ్చటిస్తూ పాఠశాలలో బోధన విధానం, సమస్యలు ఏమైనా ఉన్నాయా, పాఠశాలలో ఇంకా కావాల్సిన వసతులు, జీవితంలో ఏలాంటి ఉద్యోగం చేయాలి, ఏం అవ్వాలి అనుకుంటున్నారు, తల్లిదండ్రుల ఆశయం మొదలగు వివరాలను కలెక్టర్, పిల్లలను అడిగి తెలుసుకున్నారు. డిజిటల్ లాబ్ లో పిల్లలతో కలెక్టర్ నేలపై కూర్చొని డిజిటల్ క్లాస్ ను వీక్షించారు. కంప్యూటర్ యొక్క ప్రయోజనాలు, మారుతున్న టెక్నాలజీ వలన పిల్లలకు మంచి, చెడు గురించి కలెక్టర్ వివరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జీవితంలో నిర్దేశించుకున్న లక్ష్యాల సాధన దిశగా విద్యార్థులు ఇప్పటి నుంచే కృషి చేయాలని అన్నారు. పాఠశాల విద్యార్థులు తాము నిర్దేశించుకున్న గమ్యాలను ప్రతి రోజూ ఉదయం లేవగానే ఒకసారి డైరీలో రాసుకోవాలని అన్నారు. లక్ష్యం సాధన దిశగా మన ప్రయాణం చేరుకునేందుకు మనల్ని మనం సన్నద్ధం చేసుకోవాలని కలెక్టర్ విద్యార్థులకు సూచించారు. విద్యార్థులు వారి ఆరోగ్యం, ఎదుగుదల పట్ల కూడా శ్రద్ధ వహించాలని, పౌష్టికాహారం తీసుకోవాలని, జంక్ ఫుడ్ తినే అలవాట్లు తగ్గించుకోవాలని అన్నారు. జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు రెండు జతల ఏకరూప దుస్తులు, పాఠ్య పుస్తకాలు, నోట్ బుక్స్ ఇచ్చామని, నాణ్యమైన పౌష్టికాహారం అందించేందుకు ముందుగా జిల్లాలోని 50 ప్రభుత్వ పాఠశాలలో కిచెన్ గార్డెన్ ఏర్పాటు చేసి కూరగాయలు పండిస్తున్నామని విద్యార్థులు వాటిని సంరక్షణించే బాధ్యత తీసుకోవాలని తెలిపారు.విద్యార్థులు ఆంగ్ల భాషలో సంభాషించే దిశగా వారిని టీచర్ లు ప్రోత్సహించాలని తెలిపారు. ప్రస్తుత తరుణంలో ఇంగ్లీషు భాష అవసరం గురించి పిల్లలకు కలెక్టర్ వివరించారు.కలెక్టర్ తనిఖీ సందర్భంగా పాఠశాల హెచ్ఎం, టీచర్లు తదితరులు ఉన్నారు.

# చేపల మార్కెటింగ్ పై మత్స్యకారులు దృష్టి సారించాలి

- కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్
- ఘనంగా ప్రపంచ మత్స్యకార దినోత్సవ వేడుకలు



ఖమ్మం, నవంబర్ 21(మనం న్యూస్): చేపల మార్కెటింగ్ పై మత్స్యకారులు దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. గురువారం కలెక్టర్, ఖమ్మం ఎంబీ గార్డెన్స్ లో నిర్వహించిన ప్రపంచ మత్స్యకార దినోత్సవ వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూవ్యవసాయ ఉత్పత్తుల కంటే ఎక్కువగా మత్స్యకారులు అందించే చేపలు ఆరోగ్యానికి చాలా మంచివని అన్నారు. దేశం ఎదిగే కొద్దీ ప్రజల అవసరాలు కూడా పెరుగుతున్నాయని, పౌష్టిక ఆహారంలో అతి కీలకమైనవి చేపలని, ఇది సైన్స్ నిర్ధారించిందని కలెక్టర్ తెలిపారు. ఆర్థికంగా కూడా చిన్న ప్రాంతంలో మంచి అభివృద్ధి మత్స్యకార రంగంలో లభిస్తుందని అన్నారు. రైతులు తమ దగ్గర ఉన్న పొలాలలో ఫిష్ పాండ్ పెట్టుకోవాలని కలెక్టర్ సూచించారు. అడవులు తగ్గడం, వ్యవసాయంలో అధికంగా రసాయనాలు, ఎరువులు వాడకం వల్ల పర్యావరణంలో మార్పులు వస్తున్నాయని శాస్త్రవేత్తల అధ్యయనం చెబుతోందన్నారు. మత్స్యకారుల వల్ల ఇటువంటి ప్రమాదం ఉండదని అన్నారు. వైరా రిజర్వాయర్ పర్యటన సందర్భంగా మత్స్య కారులతో గడిపినప్పుడు వారిలో సంకల్పం, ధైర్యం కనిపించిందని, ఇది చాలా శ్రమతో కూడుకున్న పని అని, దీని వల్ల సమాజంలో అనేక మందికి ఆరోగ్యం, పౌష్టికాహారం లభిస్తుందని అన్నారు. చేపల ఉత్పత్తిని పెంచేందుకు ప్రభుత్వం ఉచితంగా చేప పిల్లల పంపిణీ వంటి కార్యక్రమాలు అమలు చేస్తుందని అన్నారు. మన చేపలకు మార్కెటింగ్ చేసుకోవడంపై దృష్టి సారించాలన్నారు. చేపలకు ఎక్కడ డిమాండ్ ఉంటుందని, ఎక్కడ విక్రయిస్తే అధిక లాభాలు ఉంటాయనే వాటిని పరిశీలించాలన్నారు. మత్స్యకార సంఘాలలో సభ్యత్వ నమోదు, కుంటలు, చెరువులలో వాటాలపై ఎంత దృష్టి సారిస్తామో, లాభం పొందడంపై అంతే దృష్టి సారించాలని అన్నారు.

# సైన్స్ పై విద్యార్థులు పట్టు కలిగి ఉండాలి

- **జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**



**వనపర్తి విద్యావిభాగం, నవంబర్ 21 (మనం న్యూస్):** గ్రామీణ ప్రాంతంలో చదువుకునే విద్యార్థులకు సరైన సైన్స్ కిట్ లేకపోవడం వల్ల సైన్స్ సబ్జెక్ట్ లో వెనుకబడి పోతుంటారని, అందువల్ల వారిలోని సాంకేతిక నైపుణ్యాన్ని వెలికి తీసేందుకు జిల్లాలోని అన్ని ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు సైన్స్ కిట్లు మంజూరు చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అన్నారు. జిల్లా విద్యా శాఖ ఆధ్వర్యంలో వనపర్తి జిల్లా కేంద్రంలోని సూర్య చంద్ర ప్యాలెస్ హైస్కూల్ లో గురువారం నుండి మూడు రోజుల పాటు నిర్వహించనున్న 52వ రాష్ట్ర బాల వైజ్ఞానిక దర్శిని, 12వ ఇన్స్పిరేషన్ అవార్డుల కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ లాంఛనంగా ప్రారంభించారు. పాఠశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కలెక్టర్ మాట్లాడుతూ సైన్స్ అంటే నిజం అని ఇది జీవితంలో చాలా ముఖ్యమైనదని అన్నారు. చాల సంవత్సరాల ముందు నుంచే విద్యా పరంగా వనపర్తి ముందు ఉంటుందని, పాలిటెక్నిక్ కళాశాల, పి.జి కళాశాల తదితర కళాశాలలు ఇక్కడ ఉన్నాయని ఇలాంటి ప్రాంతంలో వైజ్ఞానిక పరంగా కూడా ముందు ఉంచాడానికి జిల్లా యంత్రాంగం కృషి చేస్తుందన్నారు. గ్రామీణ విద్యార్థులకు సైన్స్ పట్ల ఆకర్షితులను చేయడానికి జిల్లా యంత్రాంగం నుండి అన్ని పాఠశాలలకు సైన్స్ కిట్లు మంజూరు చేయడం జరిగిందన్నారు. భారత రాజ్యాంగంలో సైతం వైజ్ఞానిక రంగాన్ని అభివృద్ధి చేయాలని సూచించబడిందని గుర్తు చేశారు. విద్యార్థులు ఈ వైజ్ఞానిక ప్రదర్శనలో పాల్గొని స్ఫూర్తి పొంది భవిష్యత్తులో ఐ.ఐ.టి, ఎయిమ్స్ వంటి గొప్ప కళాశాలల్లో సీట్లు సంపాదించి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా విద్యా శాఖ అధికారి గోవింద రాజులు మాట్లాడుతూ నేటి నుంచి 3 రోజుల పాటు సైన్స్ ఫెయిర్ తో పాటు కేంద్ర ప్రభుత్వ 12 వ ఇన్స్పిరేషన్ అవార్డు కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. జూనియర్ స్థాయిలో 6 నుండి 10 వ తరగతి విద్యార్థులు, సీనియర్ స్థాయిలో ఇంటర్మీడియట్ విద్యార్థులకు సైన్స్ ప్రదర్శన పోటీలు నిర్వహించడం జరుగుతుందన్నారు.పాఠశాలల్లో ఉన్న వనరులను సద్వినియోగం చేసుకొని విద్యార్థిలోని నైపుణ్యాన్ని వెలికి తీసేవిధంగా ఉపాధ్యాయులు కృషి చేయాలని కోరారు. వనపర్తి జిల్లాకు ఉన్న విద్యాపర్తి జిల్లా పేరును మరింత బలోపేతం చేయాలని కోరారు. ఈకార్యక్రమం అనంతరం కలెక్టర్ విద్యార్థులు తయారు చేసిన విజ్ఞాన ప్రదర్శనలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో వనపర్తి మార్కెట్ యార్డు చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, జిల్లా సైన్స్ ఆఫీసర్ శ్రీనివాస్, మండల విద్యా అధికారులు, ఉపాధ్యాయ సంఘాల నాయకులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# దివ్యాంగుల పట్టుదల చూసి సవ్యాంగులు స్ఫూర్తి పొందాలి

- **కలెక్టర్ ఆదర్శ్**

**వనపర్తి ప్రతినిధి, నవంబర్ 21 (మనం న్యూస్):** దివ్యాంగుల పట్టుదల, కృషిని చూసి సవ్యాంగులు స్ఫూర్తి పొందాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి సూచించారు. డిసెంబర్ 3న ప్రపంచ దివ్యాంగుల దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం వనపర్తి జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో దివ్యాంగుల క్రీడా పోటీలను నిర్వహించగా జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ట్రై సైకిల్ పరుగు, చేస్, క్యారమ్, షార్ట్ పూట్ ఆటల పోటీలు నిర్వహించగా కలెక్టర్ ట్రై సైకిల్ పోటీలను జెండా ఊపి ప్రారంభించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి వ్యక్తి ఏదో ఒక సమయంలో వైకల్యంతో బాధ పడతారని, లక్ష్య సాధనలో అది వైకల్యం మాత్రమే తప్ప అసాధ్యమైనది కాదని కలెక్టర్ పేర్కొన్నారు. దివ్యాంగుల పట్టుదల, ఆత్మస్థైర్యాన్ని సవ్యాన్గులు సైతం స్ఫూర్తిగా తీసుకోవాలని అన్నారు. సంక్షేమ శాఖ ద్వారా పార ఒలింపిక్ మాదిరి జిల్లాలో దివ్యాన్గులకు క్రీడా పోటీలు నిర్వహించడం జరుగుతుందని, గెలుపొందిన క్రీడాకారులకు, క్రీడల్లో పాల్గొన్న వారందరికీ డిసెంబర్ 3 న జరిగే ప్రపంచ దివ్యాంగుల దినోత్సవ కార్యక్రమంలో బహుమతులు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. జిల్లా సంక్షేమ శాఖ అధికారి లక్ష్మమ్మ, జిల్లా యువజన క్రీడల అధికారి సుధీర్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ పూర్ణచందర్, తహసిల్దార్ రమేష్ రెడ్డి, జిల్లా దివ్యాంగుల సంఘం సభ్యులు, దివ్యాంగులైన క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

# రైతు సంబరాలకు అనుమతివ్వాలి



**గద్వాల ప్రతినిధి, నవంబర్ 21 (మనం న్యూస్):** జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండల కేంద్రంలోగల శ్రీలక్ష్మీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్స వాల సందర్భంగా నిర్వహించు రైతు సంబురాలో భాగంగా ఎద్దుల బండ లాగుడు పోటీలు నిర్వహించేం దుకు అనుమతివ్వాలని గురువారం జిల్లా కలెక్టర్ బిఎం సంతోష్ కు కాంగ్రెస్ నాయకులు వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు రాముడు, అల్వాల రాజశేఖరరెడ్డి, పెదొడ్డి రామకృష్ణ, గోనుపాడు శ్రీనివాస్ గౌడ్, కురువ శ్రీనివాసులు, ఆనంద్ ఆనంద్ గౌడ్, జమ్మిచేడు సురేష్, తిమోతి,గుడ్డెందొడ్డి నర్సింహులు, మాజీ సర్పంచ్ జయన్న,రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అన్ని వర్గాల్లో ఆర్థిక అక్షరాస్యత కల్పించాలి

- **కలెక్టర్ ఆదర్శ్**



**వనపర్తి ప్రతినిధి, నవంబర్ 21 (మనం న్యూస్):** సమాజంలోని అన్ని వర్గాల్లో ఆర్థిక అక్షరాస్యత కల్పించాల్సిన బాధ్యత బ్యాంకర్లపై ఉందని జిల్లా కలెక్టర్ అన్నారు.కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్లో గురువారం జిల్లా స్థాయి బ్యాంకర్ల సంప్రదింపుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అందరూ బ్యాంకర్లు సమాజంలో విభిన్న వర్గాల్లో ఆర్థిక అక్షరాస్యత కల్పించే దిశగా క్యాంపులను ఏర్పాటు చేయాలి అని సూచించారు. ప్రధానంగా ప్రభుత్వ కార్యాలయాలు, స్కూల్స్, కాలేజీలలో ఆర్థిక అక్షరాస్యత క్యాంపులను నిర్వహించాలని సూచించారు. ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ కార్పొరేషన్ల ద్వారా ఇప్పటికే మంజూరు అయిన రుణాలను పూర్తిస్థాయిలో గ్రౌండింగ్ అయ్యేవిధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఎస్సీ కార్పొరేషన్ రుణాలపై మాట్లాడుతూ 2018-19 లో స్వయం ఉపాధి కొరకు ఎస్సీ శాఖ ద్వారా మంజూరు అయిన 39 రుణాలను వేగంగా గ్రౌండింగ్ అయ్యేవిధంగా చర్యలు తీసుకోవాలన్నారు. అదేవిధంగా గిరిజనులకు సంబంధించి ట్రైకార్ రుణాలను, మైనారిటీ కార్పొరేషన్ ద్వారా మంజూరైన రుణాలను కూడా వేగంగా గ్రౌండింగ్ చేయాలని ఆదేశించారు. ఆయా శాఖల అధికారులు బ్యాంకర్లతో సమన్వయం చేసుకుంటూ ముందుకు వెళ్లాలని సూచించారు. కేంద్ర బీమా పథకాలైన ప్రధానమంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన, సురక్ష బీమా యోజన పథకాలను ప్రజలందరికీ చేరువ చేయాలన్నారు. ప్రధానమంత్రి జీవన్ జ్యోతి పథకానికి కేవలం సంవత్సరానికి రూ.430 కడితే రూ.2 లక్షల జీవిత భీమా వస్తుందని, అదే ప్రధానమంత్రి సురక్ష భీమా యోజన పథకంలో సంవత్సరానికి కేవలం రూ.20 చెల్లిస్తే ప్రమాదం జరిగినప్పుడు పాక్షిక అంగవైకల్యం ఏర్పడితే రూ.లక్ష, శాశ్వత అంగ వైకల్యం ఏర్పడితే రూ.2 లక్షల భీమా వస్తుందని అవగాహన కల్పించాలన్నారు. ప్రధానమంత్రి ఎంప్లాయిమెంట్ జనరేషన్ ప్రోగ్రామ్ (పీఎంఈజీపీ) కింద నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించి, స్థిర ఆదాయం వచ్చే నూతన యూనిట్లను స్థాపించి ప్రజల జీవన ప్రమాణాలు పెరిగేలా చూడాలని అన్నారు. నిర్దేశించిన లక్ష్యాల మేరకు ప్రాధాన్య రంగాలకు బ్యాంకు రుణాలు మంజూరు చేయాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారి గోవింద నాయక్, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ మల్లిఖార్జున్, లీడ్ బ్యాంక్ మేనేజర్ కౌశల్ కిషోర్ పాండే, ఇండస్ట్రీస్ ప్రమోషన్ ఆఫీసర్ నగేష్, బ్యాంకర్లు తదితరులు పాల్గొన్నారు.

# వడ్ల కొనుగోలు సెంటర్ లో ఘర్షణ



- **ఇరువర్గాల తోపులాట**
- **ఆధిపత్యం కోసం పట్టు పట్టిన ఇరు వర్గాలు**

**గద్వాల ప్రతినిధి, నవంబర్ 21 (మనం న్యూస్):** వడ్ల కొనుగోలు సెంటర్ లను ఐ కేపీ సెంటర్ ద్వారా రైతుల నుండి వడ్ల కొనుగోలు ప్రభుత్వం నిర్వహిస్తుండగా గద్వాల మండలం బీరోల్లి గ్రామం లో అధికార పార్టీ నేతలు రెండు వర్గాలుగా విడిపోయి వడ్ల కొనుగోలు సెంటర్ లో గొడవకు దిగారు. వడ్ల కొనుగోలు సెంటర్ తమ వర్గానికే ఇవ్వాలని కొనుగోలు సెంటర్ ప్రారంభం కాకుండా ఇరువర్గాలు ఘర్షణకు దిగారు. గత సంవత్సరం మహిళా సంఘాల వారికే వడ్ల కొనుగోలు సెంటర్ ను ఈ సంవత్సరం కూడా ఇవ్వాలని కొందరు పట్టు పడగా....రాజకీయ కారణంగానే బీరోల్లి గ్రామ కొనుగోలు సెంటర్ ను ఈ సంవత్సరం వేరే మహిళా గ్రూప్ లకు ఇచ్చారాని గత సంవత్సర మహిళా సంఘాల గ్రూప్ వారు ఆరోపిస్తున్నారు. ఏదేమైనా గద్వాల నియోజకవర్గం లో అధికార పార్టీ లోని నాయకులు రెండు వర్గాలుగా విడిపోవడం తో గ్రామాలలో కూడా రెండు వర్గాలుగా కార్యకర్తలు, నాయకులు విడిపోయి ఆధిపత్య పోరుతో గ్రామాలలో ఘర్షణ వాతావరణం నెలకొంది.

## పాఠశాలలో సమస్యలను వెంటనే పరిష్కరించాలి


- **కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**



**రంగారెడ్డి,నవంబర్ 21(మనం న్యూస్) :** దారుషిఫా లోని ప్రాథమిక పాఠశాలలో గల సమస్యలను వెంటనే పరిష్కరించాలని జిహెచ్ఎంసి అధికారులకు హైదరాబాద్ జిల్లా మేజిస్ట్రేట్, జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి సూచించారు. బుధవారం హైదరాబాద్ విద్యాశాఖ అధికారి రోహిణి తో కలిసి ప్రభుత్వ అందుల ప్రాథమిక పాఠశాల, దారుషిఫా, బహదూర్పురా మండల్ ను సందర్శించి పాఠశాలలో సమస్యలను ప్రధానోపాధ్యాయులు మందాడి వెంకట్ రెడ్డి, ఇతర ఉపాధ్యాయులు , విద్యార్థుల ద్వారా తెలుసుకొని వాటిని పరిష్కరించవలసిందిగా జిహెచ్ఎంసి అధికారులకు సూచించారు.

# పొరపాట్లకు తావులేకుండా డేటా ఎంట్రీ ప్రక్రియ జరగాలి

- **జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ**



**గద్వాల ప్రతినిధి, నవంబర్ 21 (మనం న్యూస్):** సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే వివరాల డేటా ఎంట్రీ ప్రక్రియలో ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా అత్యంత జాగ్రత్తగా వ్యవహరించాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) లక్ష్మి నారాయణ ఆదేశించారు. గురువారం జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో మాస్టర్ ట్రైనర్లకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ సర్వే పూర్తయిన తర్వాత సర్వే ఫారాలలోని అన్ని వివరాలను కంప్యూటర్లలో నమోదు చేయాల్సి ఉంటుందని, వివరాల నమోదు విషయంలో ఆపరేటర్లు ఎలాంటి తప్పులకు ఆస్కారం ఇవ్వరాదన్నారు. సూపర్ వైజర్లు, ఎన్యుమరేటర్లు ఫీల్ విసిట్ పూర్తిచేసిన వెంటనే, వారి సమక్షంలోనే డేటా ఎంట్రీ ప్రారంభించాలని అన్నారు. డేటా ఎంట్రీ ఆపరేటర్లను ఇప్పటికే గుర్తించి, వారికి అవసరమైన అన్ని సదుపాయాలు సమకూర్చడం జరిగిందని తెలిపారు. మండల స్థాయిలో కంప్యూటర్లు, ల్యాప్టాప్లు, ఇతర సౌకర్యాలను కల్పించడం జరిగిందన్నారు. ఆపరేటర్లు కంప్యూటర్లో నమోదు చేసేటప్పుడు ఒకటికి రెండు సార్లు జాగ్రత్తగా పరిశీలించాలని,ఆ ఫారాలలో ఏం ఉంటే ఆ వివరాలనే నమోదు చేయాలని తెలిపారు. కుటుంబ వివరాల నమోదును గోప్యంగా ఉంచాలని అన్నారు. మండలాల లాగిన్లకు యూజర్ ఐడీలు, పాస్వర్డులు అందజేస్తామని అన్నారు.డేటా ఎంట్రీ ఆపరేటర్లు సర్వే సాఫ్ట్వే పూర్తి అవగాహన కలిగి ఉండాలని అన్నారు.మండల స్థాయిలో మాస్టర్ ట్రైనర్లు డేటా ఆపరేటర్లకు శిక్షణ ఇవ్వాలని సూచించారు.శిక్షణలో డేటా ఎంట్రీ విధానాన్ని పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా మాస్టర్ ట్రైనర్లకు వివరించినట్లు పేర్కొన్నారు. ఈ సర్వేను ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకుందని, అందువల్ల ప్రతి ఒక్కరూ బాధ్యతగా పనిచేయాలని,సర్వే విజయవంతం కోసం తగిన చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ సి.ఈ.ఓ కాంతమ్మ, తహసీల్దార్లు, ఎంపీడీవోలు, పంచాయత్ రాజ్, మున్సిపాలిటీ కార్యాలయాల సిబ్బంది పాల్గొన్నారు.

# క్షయ వ్యాధిని నివారించవచ్చు



**పెన్ పహాడ్, నవంబర్ 21 (మనం న్యూస్):** క్షయ నివారించదగిన వ్యాధే అని ఎంపీహెచ్ఈఓ బి. శ్రీనివాసులు అన్నారు. గురువారం మండల పరిధిలోని గాజులమల్కాపురం గ్రామంలోని పల్లె దావాఖాన వద్ద క్షయ వ్యాధి నిర్ధారణ పరీక్షల ( ఏ సి ఎఫ్)క్యాంప్ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్షయ వ్యాధికి సరైన చికిత్స పొందితే ప్రాణాపాయం నుంచి బయటపడవచ్చని అన్నారు. కానీ వ్యాధిగ్రస్తులు చికిత్స పొందడంలో అలసత్వం వహించడంతో వ్యాధి వ్యాప్తి చెందుతుందని తెలిపారు. క్షయ వ్యాధిగ్రస్తులు దగ్గినప్పుడు, తుమ్మినప్పుడు నోటి ద్వారా బయటికి వచ్చే వ్యాధి కారక మైక్రో బాక్టీరియా ఇతరులలోకి ప్రవేశిస్తుందని , వ్యాధి నిరోధక శక్తి తక్కువగా ఉన్న వారికి వ్యాధి సోకే అవకాశాలు ఎక్కువని అన్నారు. రెండు వారాల కంటే ఎక్కువ రోజులు దగ్గు, సాయంత్రం వేళల్లో జ్వరం, ఏ కారణం లేకుండా బరువు తగ్గడం, ఆకలి లేకపోవడం వంటి లక్షణాలు కనిపిస్తాయని ఇలాంటివారికి కళ్లె పరీక్ష, ఛాతి ఎక్స్రే ద్వారా వ్యాధిని నిర్ధారిస్తామని అన్నారు.ఈ క్యాంప్ నందు 16 మంది అనుమానితు లను గుర్తించి వారినుండి స్పుటము నమూనాలు సేకరించి పరీక్షల నిమిత్తం ల్యాబ్ కు పంపించడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం ఆర్. సైదమ్మ, సెకండ్ ఏఎన్ఎం ఆర్. సైదమ్మ, హెచ్ ఏ బి. ప్రేమ్ కుమార్, ఎల్ టి ఎల్. రాజు, ఆశాలు రమాదేవి, లలిత, రమణ, శారద, అలీవేలు గ్రామప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ మీటింగ్ హై డ్రామా



- **మీటింగ్ ను బహిష్కరించి ప్లకార్డులను ప్రదర్శించిన కాంగ్రెస్ కౌన్సిలర్లు**
- **ఎమ్మెల్యే కు చెప్పలేదని మండిపాటు**

**మిర్యాలగూడ, నవంబర్ 21 (మనం న్యూస్):** మిర్యాలగూడ మున్సిపల్ కౌన్సిల్ మీటింగ్ లో హైడ్రామా చోటు చేసుకుంది. గురువారం ఏర్పాటు చేసిన మున్సిపల్ కౌన్సిల్ మీటింగ్ ను పలువురు కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లు బహిష్కరించి ప్లకార్డులను ప్రదర్శించి నిరసన వ్యక్తం చేసింద్రు. బీఆర్ఎస్ కౌన్సిలర్ల గైర్హాజర్ తో కోరం లేక మీటింగ్ వాయిదా పడింది. ఈ సందర్భంగా పలువురు కాంగ్రెస్ కౌన్సిలర్లు మాట్లాడారు. ఎమ్మెల్యే కు చెప్పకుండా ఎలా మీటింగ్ నిర్వహిస్తారని మండిపడ్డారు. ప్రస్తుత మున్సిపల్ చైర్మన్ తిరునగర్ భార్గవ్... పదిహేనేళ్ల పాటు మున్సిపల్ అక్రమ కట్టడాల పేరిట లక్షలు దోచి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే మళ్లీ కాంగ్రెస్ లో చేరి... మున్సిపాలిటీలోని అక్రమ నిర్మాణాలను వెల్లడించాలని... ఆర్టీఏ వేసి దొంగే దొంగ అన్నట్లుగా వ్యవహరిస్తున్నారని తక్షణమే భార్గవ్ ను కాంగ్రెస్ పార్టీ నుండి బహిష్కరించాలని డిమాండ్ చేశారు. మున్సిపల్ కాంప్లెక్స్ షాపుల పై టెండర్స్ ప్రకటన చేసి, బ్లాక్ మెయిల్ చేసి భారీగా వసూళ్ల చేస్తున్నారని ఆరోపించారు. ఇదే విషయమై మున్సిపల్ చైర్మన్ తిరునగర్ భార్గవ్ మీడియాతో మాట్లాడారు. నేను ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డికి ప్రత్యర్థినని ఎవరూ అనుకున్న... నాకు ఎలాంటి సంబంధం లేదు. నాకు కాంగ్రెస్ కండువా కప్పింది తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ఇంచార్జ్ దీప్ దాస్ మున్షీ... అనంతరం వివాదం ముగియడంతో ఎంపీ ఆఫీస్ లో ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, తనకు, ఇతర కౌన్సిలర్ల కు పార్టీ కండువా వేసింద్రు. మున్సిపల్ కాంప్లెక్స్ షాపుల టెండర్ల ప్రక్రియ తీర్మానం వాయిదా పడితే... కౌన్సిల్ మీటింగ్ కు టైమ్ కు రాకుండా బహిష్కరించామని చెప్పటం హాస్యాస్పదమన్నారు. ఇసుక, ఇతర దందాలు నడుస్తున్నాయి... ఎవరూ చేస్తుంద్రని ప్రశ్నించారు. ఆఫీస్ సర్క్యులర్ కు... ఆర్టీఐ కు తేడా తెలియని వాళ్లు మాట్లాడుతుంద్రన్నారు. ఎమ్మెల్యే సూచన మేరకే మీటింగ్ పెట్టినం. కోరం లేక మీటింగ్ వాయిదా వేసినం. అవినీతిని ప్రశ్నించేందుకే వివరాలు కోరినం.

# వడ్ల కొనుగోలు కేంద్రం ప్రారంభం

- **సిపిఎం చేవెళ్ల డివిజన్ కన్వీనర్ అల్లి దేవేందర్**



**చేవెళ్ల, నవంబర్ 21(మనం న్యూస్):** మండల పరిధి లోని సర్దార్ నగర్ మార్కెట్లో వడ్లు కొనుగోలు కేంద్రం ప్రారంభం పట్ల హర్షం వ్యక్తం చేసిన సిపిఎం చేవెళ్ల డివిజన్ కన్వీనర్ అల్లి దేవేందర్, సోమవారం నాడు సిపిఎం ఆధ్వర్యంలో సర్దార్ నగర్ మార్కెట్ కమిటీని సందర్శించడం జరిగింది. ప్రభుత్వం వెంటనే షాబాద్ మండలం సర్దార్ నగర్ మార్కెట్ లో వడ్లు కొనుగోలు కేంద్రం ప్రారంభించాలని సూచించడం జరిగింది. ఈ ప్రాంత రైతులు చాలా తీవ్రంగా నష్టపోతారని తాము పండించిన వడ్లను ఎక్కడ అమ్ముకోవాలో తెలియని దిక్కుతోచని స్థితిలో ఉన్నారని ప్రభుత్వాన్ని కోరడం జరిగింది దీనిపై స్పందించిన స్థానిక ఎమ్మెల్యే కాలే యాదయ్య గురువారం వడ్లు కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిం చారు. కొనుగోలు కేంద్రాని ప్రారంభించినందుకు సిపిఎం పార్టీ తరపున ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేశారు.

## మహిళా శక్తి వారోత్సవాలు- మహిళా సంఘం పుస్తకాలు అందజేస్తున్న సిబ్బంది



**చేవెళ్ల, నవంబర్ 21 (మనం న్యూస్):** మండల కేంద్రంలో గురువారం మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో మహిళా శక్తి వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నవంబర్ 19 నుండి డిసెంబర్ 9 వరకు ప్రతి రోజు చేయాల్సిన పనులు సంఘంలో లేని మహిళలను సంఘంలో చేర్పించడం వంటి కార్యక్రమాలు నిర్వహించారు. వారికి మహిళా సంఘం పుస్తకాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలో మొత్తం 197 మందిని మహిళా సంఘంలో చేర్పించడం జరిగిందన్నారు. ప్రభుత్వం అందజేస్తున్న పథకాలు అందాలంటే మహిళా సంఘంలో ఉండాలని పేర్కొన్నారు. ఉచిత రుణబీమా, ప్రమాద బీమా తదితర వంటి పథకాలు వర్తింపజేస్తాయని , మహిళా సంఘం లో లేకపోతే ఎలాంటి పథకాలు వర్తింపజేయవన్నారు.ఈ కార్యక్రమంలో మహిళా సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# గడ్డం పండ్ల మార్కెట్ చిరు వ్యాపారులకు న్యాయం చేయాలి



**రంగారెడ్డి,నవంబర్ 21 (మనం న్యూస్):** గడ్డి అన్నారం పండ్ల మార్కెట్ చిరు వ్యాపారుల సమస్యలను పరిష్కరించి తగిన న్యాయం చేయాలని గురువారము గడ్డి అన్నారం పండ్ల మార్కెట్ హకర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డిని కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మొహం జాహి మార్కెట్ నుండి గడ్డి అన్నారం మార్కెట్లో గత 35 సంవత్సరాలుగా చిరు వ్యాపారం చేసుకుం టున్నామని తెలిపారు. ట్రాఫిక్ ఇబ్బంది వల్ల మార్కెట్లో 2004లో మార్కెట్ అధికారులు తమ కు డి క్లాస్ దుకాణాల ముందు స్థలం కేటాయిం చడం జరిగిందన్నారు. 2006లో అకస్మాత్తుగా అగ్నిప్రమాదం చోటు చేసుకుందని, అంతలోనే మార్కెట్ యార్డ్ కు కొత్త కార్యదర్శి నీ నియమించడంతో అక్కడ చిరు వ్యాపారులు వ్యాపారం చేయవద్దని చెప్పడంతో 2010లో కోర్టును ఆశ్రయించడం జరిగిందన్నారు. కోర్టు ఎటువంటి ఆదేశాలు జారి చేయ ముందే మార్కెట్ అధికారులు మా దుకాణాలను కూల్చి వేశారన్నారు. అధికారులు సద్ది చెప్పడంతో కోర్టు కేసు విత్ డ్రా చేసుకున్నామని తెలిపారు. ఇప్పటివరకు తమకు ఎలాంటి దుకాణాలు కేటాయించలేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా మా సమస్యలు పరిష్కరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గడ్డి అన్నారం ఫ్రూట్ మార్కెట్ హాకర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు మహమ్మద్ మోహినుద్దీన్, సెక్రటరీ కసిరెడ్డి కృష్ణయ్య, ఉపాధ్యక్షులు ఎల్ రాజు, ప్రధాన కార్యదర్శి కృష్ణ, కోశాధికారి శంషుద్దీన్, మహమ్మద్ ఇస్మాయిల్ మహ్మద్ షరీఫ్ తదితరులు ఉన్నారు.

# విరాట్ మాటలే స్ఫూర్తి.. యశస్వి జైస్వాల్



అడుగుపెట్టిన కొద్ది రోజుల్లోనే జట్టులో అత్యంత కీలక ప్లేయర్గా మారాడు. ఈ ఏడాది టెస్టుల్లో1000+ స్కోరు సాధించిన ఇద్దరు బ్యాటర్లలో అతడిది రెండో స్థానం. ఫార్మాట్ ఏదైనా దూకుడే ఆయుధంగా బరిలోకి దిగే యువ క్రికెటర్ యశస్వి జైస్వాల్కు మార్గదర్శిగా నిలిచిన వ్యక్తి స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లి. జాతీయ జట్టులోకి వచ్చిన తొలి నాళ్లలో ఎక్కువగా కోహ్లితోనే సంభాషించేవాడినని.. అప్పుడు అతడు చెప్పిన మాటలు ఎంతో స్ఫూర్తి నింపాయని తాజాగా యశస్వి జైస్వాల్ వెల్లడించాడు. ఆస్ట్రేలియా పర్యటనకు తొలిసారి వచ్చిన తాను ఎంతో ఉత్సాహంగా ఉన్నట్లు వెల్లడించాడు. యశస్వి మాట్లాడిన వీడియోను బీసీసీఐ తన సోషల్ మీడియా ఖాతాలో పోస్టు చేసింది. ''సీనియర్ క్రికెట్ ఆడటం ప్రారంభించిన తర్వాత ఒకసారి విరాట్తో మాట్లాడా. మూడు ఫార్మాట్లలో ఇన్నేసి మ్యాచ్లు ఆడటాన్ని ఎలా మేనేజ్ చేస్తున్నావని అడిగా. దానికి అతడు ఇచ్చిన సమాధానం ఎప్పటికీ మరిచిపోలేను. 'నేను మూడు ఫార్మాట్లలో ఆడాలని కోరుకుంటున్నా, కాబట్టి, నా రోజువారీ దినచర్య కూడా ఓ పద్ధతిలో ఉండాలి. క్రమశిక్షణ అత్యంత కీలకం' అని అన్నాడు. అప్పట్నుంచి కోహ్లి ఏం చేస్తున్నాడనేది రోజూ చూస్తూ ఉండేవాడిని. అలా చూసినా నాపై ఎంతో ప్రభావం పడిందనిపించేది. నా అలవాట్లలోనూ చాలా మార్పులు వచ్చాయి. నాకు ఎంత అత్యంత ముఖ్యమనే విషయాలను తెలుసుకోగలిగా. రోజు రోజుకూ మెరుగవుతూ వచ్చా'' అని యశస్వి తెలిపాడు. ''ఇది నాకు తొలి ఆస్ట్రేలియా ట్రిప్. ఇక్కడ ఆడాలని చానాళ్లుగా ఎదురు చూస్తూ ఉన్నా, నాణ్యమైన క్రికెట్ ఆడేందుకు ప్రయత్నిస్తా. భారత్లోని పరిస్థితులకు, ఇక్కడికి చాలా వ్యత్యాసం ఉంటుంది. నేను మానసికంగానూ సన్నద్ధమయ్యా. అక్కడ అలా ఉంటుంది.. ఆ పిచ్లు చాలా కఠినమనే మాటలను చాలా విన్నా, ఇప్పుడు ప్రత్యక్షంగా ఆడే అవకాశం వచ్చింది. ఆ సవాళ్లను ఎదుర్కొంటూనే ఆటను ఆస్వాదిస్తా. ఇక్కడ వచ్చిన ప్రతి అవకాశాన్ని నేర్చుకొనేందుకు సద్వినియోగం చేసుకుంటా'' అని భారత యువ బ్యాటర్ వెల్లడించాడు.

# మైదానంలో ఫ్రెండ్స్ ఉండరు



భారత ప్రధాన కోచ్ గౌతమ్ గంభీర్ అప్రోచ్ బాగుందని.. కీలక సిరీస్ కోసం బరిలోకి దిగే ముందు దూకుడుగా ఉండటం అత్యవసరమని ఆసీస్ మాజీ కెప్టెన్ మైకెల్ క్లార్క్ వ్యాఖ్యానించాడు. ఇదేమీ లీగ్ క్రికెట్ కాదని, మైదానంలోకి దిగాక ఎవరూ స్నేహితులు కారని తెలిపాడు. అయితే, ప్రత్యర్థి జట్టు ఆటగాళ్లతో కలిసి ఆడుతున్న రోజుల్లో మైదానంలో దూకుడు ప్రదర్శించడం కాస్త కష్టమేనని పేర్కొన్నాడు. ''ఇప్పుడు ప్రపంచమంతా లీగ్ క్రికెట్ వచ్చేసింది. ఐపీఎల్, బిగ్బాష్, కరీబియన్ లీగ్ల హడావుడి ఎక్కువైంది. గతంలో మేం ఆడేటప్పుడు (ఐపీఎల్కు ముందు) ప్రత్యర్థులుగానే చూసేవాళ్లం. ఎందుకంటే మేం ఎప్పుడూ కలిసి ఆడే అవకాశం ఉండేది కాదు. కానీ, ఐపీఎల్ సహా లీగ్లు విస్తరించాక ఇప్పుడు ఆటగాళ్లందరూ కలిసి ఆడుతున్నారు. కానీ, దేశం కోసం ఆడేటప్పుడు ఆ మాత్రం దూకుడు ఉండాల్సిందే. ఎందుకంటే మైదానంలో స్నేహితులు ఎవరూ ఉండరని తెలుసుకోవాలి. ఆఫ్ ది ఫీల్ ఎలా ఉన్నా ఫర్వాలేదు. జాతీయ జట్టు తరఫున ఆడేటప్పుడు దూకుడు ప్రదర్శించాలి. ఎందుకంటే అందరూ కలిసి ఒకే ఐపీఎల్ జట్టులో ఆడటం లేదనే సంగతిని గుర్తుంచుకోవాలి'' అని తెలిపాడు.''గౌతమ్ గంభీర్ దూకుడుగా ఉండటం భారత జట్టుకు ప్రయోజనమే. ఆసీస్ కూడా ఇదే యాటిట్యూడ్తో ఉంది. నేను స్లెడ్జింగ్ గురించి ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. గంభీర్ విధానం బాగుంది. కానీ, ఆస్ట్రేలియా ఇంకా ఆ మోడ్లోకి రాకపోవడం ఆశ్చర్యమేస్తోంది. తప్పకుండా ఈ సిరీస్ గొప్పగా మారతుందని ఆశిస్తున్నా. ఆస్ట్రేలియా సొంత గడ్డపై విజయం సాధించాలని గట్టి పట్టుదలతో ఉంది. భారత్ కూడా హ్యాట్రిక్ లక్ష్యంగా బరిలోకి దిగనుంది'' అని మైకెల్ క్లార్క్ వ్యాఖ్యానించాడు.

## బీసీసీఐ అనుకుంటే చేసేస్తుంది: ఆరోన్ ఫించ్

తొలి టెస్టు శుక్రవారం నుంచి పెర్త్ వేదికగా ప్రారంభం కానుంది. టెస్టు జరుగుతున్న సమయంలోనే ఐపీఎల్ మెగా వేలాన్ని బీసీసీఐ నిర్వహించనుంది. దీంతో కొందరు ఆసీస్ మాజీలు మొదటి మ్యాచ్ కామెంట్రీకి దూరం కానున్నారు. ఒకే సమయంలో కాకుండా.. తొలి టెస్టు అయిపోయిన తర్వాత వేలం పెడితే బాగుండేదన్న అభిప్రాయమూ వ్యక్తమైంది. ''టెస్టు మ్యాచ్ జరుగుతున్నప్పుడే ఐపీఎల్ వేలం నిర్వహించడం వెనక కారణం ఉండే ఉంటుంది. బీసీసీఐ దేనినైనా చేయాలని అనుకుంటే ఆ మార్గంలో వెళ్లిపోతుంది'' అని మాజీ క్రికెటర్ ఆరోన్ ఫించ్ వ్యాఖ్యానించాడు. అయితే, ఇది క్రికెట్ ఆస్ట్రేలియాకు నిరుత్సాహం కలిగించే అంశమేనని.. టైమింగ్స్ వేరుగా ఉన్నప్పటికీ టెస్టు మ్యాచ్ ముగిసిన తర్వాత పెడితే బాగుండేదని మాజీ ఆటగాడు కల్లమ్ ఫెర్గూసన్ తెలిపాడు.

## ఆస్ట్రేలియాతో తొలి టెస్టు.. భారత జట్టులో యువ బ్యాటర్

బోర్డర్-గావస్కర్ ట్రోఫీ లో భాగంగా రేపటి (నవంబర్ 22) నుంచి పెర్త్ వేదికగా మొదటి టెస్టు మ్యాచ్ ప్రారంభంకానుంది. మరికొన్ని గంటల్లో మ్యాచ్ ప్రారంభం అవుతుందనగా టీమ్ఇండియా మేనేజ్మెంట్ కీలక నిర్ణయం తీసుకుంది. తొలి టెస్టు కోసం యువ బ్యాటర్ దేవ్దత్ పడిక్కల్ ను భారత జట్టులో చేర్చుకుంది. ఈ విషయాన్ని తెలియజేస్తూ సామాజిక మాధ్యమాల్లో పడిక్కల్ జట్టుతో కలిసిన వీడియోను పోస్టు చేసింది. గాయపడిన శుభ్మన్ గిల్ స్థానంలో పడిక్కల్ను తీసుకున్నారు. ఇంట్రా స్క్వాడ్ వార్మప్ మ్యాచ్ సమయంలో గిల్ వేలికి గాయమైంది. స్కానింగ్లోనూ చీలికలు వచ్చినట్లు క్రికెట్ వర్గాలు పేర్కొన్నాయి. ఇటీవల ఆస్ట్రేలియా 'ఎ'తో జరిగిన తొలి అనధికార టెస్టులో పడిక్కల్ అదరగొట్టాడు. నాలుగో స్థానంలో బ్యాటింగ్ చేసిన అతడు.. తొలి ఇన్నింగ్స్లో 36 పరుగులు చేసి టాప్ స్కోరర్గా



నిలిచాడు. రెండో ఇన్నింగ్స్లో పడిక్కల్ 88 పరుగులతో రాణించాడు. పెర్త్ టెస్టులో పడిక్కల్ను తుది జట్టులోకి తీసుకుని మూడో స్థానంలో ఆడించే అవకాశాలున్నాయి. 24 ఏళ్ల ఈ కేరళ కుర్రాడు ఈ ఏడాది ఆరంభంలో ఇంగ్లాండ్తో ధర్మశాలలో జరిగిన టెస్టు మ్యాచ్తో అరంగేట్రం చేశాడు. తొలి మ్యాచ్లోనే 65 పరుగులు చేసి ఆకట్టుకున్నాడు.

## ఆస్ట్రేలియాకు వెళ్లనున్న రోహిత్ శర్మ!

ఆస్ట్రేలియా, భారత్ మధ్య నేటి నుంచి బోర్డర్-గావస్కర్ ట్రోఫీ సిరీస్ ప్రారంభంకానుంది. పెర్త్ వేదికగా తొలి టెస్టు జరగనుంది. తొలి టెస్టుకు కెప్టెన్ రోహిత్ శర్మ లేకుండానే టీమ్ఇండియా బరిలోకి దిగనుంది. భార్య రెండో బిడ్డను ప్రసవించడంతో అతను స్వదేశంలోనే ఉండిపోయాడు. రెండో టెస్టు ఆరంభానికి ముందు రోహిత్ ఆస్ట్రేలియాలో భారత జట్టుతో కలుస్తాడని మొన్నటివరకు ప్రచారం జరిగింది. అయితే, తొలి టెస్టు జరుగుతున్న సమయంలోనే అతను ఆసీస్కు బయలుదేరనున్నాడని సమాచారం. మొదటి టెస్టు, రెండో టెస్టుకు మధ్య చాలా రోజుల సమయం ఉండటంతో ముందుగానే జట్టుతో కలుస్తానని బీసీసీఐకి రోహిత్ సమాచారమిచ్చాడట. ''రోహిత్ నవంబర్



23న ముంబయి నుంచి బయలుదేరాల్సి ఉంది. అతను 24న పెర్త్ చేరుకుంటాడు. తర్వాత అడిలైడ్లో జరిగే డే-నైట్ (పింక్ బాల్) టెస్టుకు ఎలా సన్నద్ధం కావాలనే దానిపై కోచింగ్ స్టాఫ్తో చర్చిస్తాడు.కాన్బెర్రాలో జరగనున్న ప్రాక్టీస్ మ్యాచ్కు రోహిత్ అందుబాటులో ఉంటాడు'' అని బీసీసీఐ వర్గాలు వెల్లడించాయి. తొలి టెస్టు ముగిసిన అనంతరం ఆస్ట్రేలియా దేశవాళీ జట్టయిన ప్రైమినిస్టర్స్ ఎలెవన్తో భారత్ 'ఎ' జట్టు తలపడనుంది. రెండు రోజులపాటు జరిగే ఈ వార్మప్ మ్యాచ్ నవంబర్ 30న ప్రారంభమవుతుంది. మ్యాచ్ ప్రాక్టీస్ కోసం రోహిత్ ఈ మ్యాచ్లో ఆడతాడు. డిసెంబరు 6 నుంచి ఆసీస్, భారత్ మధ్య పింక్ బాల్ టెస్టు మొదలవనుంది.



సోషల్ మీడియాలో ఎప్పుడూ యాక్టివ్గా ఉంటారు నటి సమంత. తాజాగా సామ్ తనకు ఇష్టమైన పద్యాన్ని షేర్ చేశారు. జీవితంలో ఎన్ని సవాళ్లు ఎదురైనా ఈ పద్యం తనలో స్ఫూర్తినింపుతుందని పేర్కొన్నారు. ''మిమ్మల్ని అందరూ నిందిస్తున్నప్పుడు.. మీరు తలెత్తుకొని నిలబడితే.. పురుషులందరూ మిమ్మల్ని అవమానించినప్పుడు, మిమ్మల్ని మీరు నమ్మితే..''

## ఎన్ని సవాళ్లు ఎదురైనా ఇది నాలో స్ఫూర్తి నింపుతుంటుంది

అంటూ సాగే పద్యాన్ని సమంత షేర్ చేశారు. దీన్ని మీ అందరితో పంచుకోవాలని ఉందని క్యాప్షన్ పెట్టారు. ''విజయాలన్నింటినీ పక్కనపెట్టి ఒక్కసారి రిస్క్ చేసినప్పుడు.. అక్కడ ఓడిపోతే మళ్లీ కొత్తగా ప్రయాణాన్ని మొదలుపెట్టాలి. అంతేగానీ, ఆ ఓటమి గురించే ఆలోచిస్తూ కూర్చోకూడదు. మన హృదయాన్ని మరింత కఠినంగా మార్చుకుని సుదీర్ఘ ప్రయాణం కోసం ధైర్యంగా ముందుకు కదలాలి. మీ దగ్గర ఏమీ లేనప్పుడు సంకల్పం అనేదాన్ని గట్టిగా పట్టుకోండి.. అప్పుడు మనల్ని నిందించేవారికి సరైన సమాధానం చెప్పొచ్చు'' అనే అర్థంలో ఉన్న పద్యాన్ని సమంత షేర్ చేశారు. ఇక సినిమాల విషయానికొస్తే.. సమంత ప్రస్తుతం 'మా ఇంటి బంగారం' అనే సినిమాను ప్రకటించారు. సొంత నిర్మాణంలోనే ఆ చిత్రం రూపుదిద్దుకోనుంది. ఇటీవలే ఆమె ట్రాలాలా మూవింగ్ పిక్చర్స్ పేరుతో ఓ నిర్మాణసంస్థని ప్రారంభించిన విషయం తెలిసిందే. అందులోనే ఈ సినిమా తెరకెక్కనుంది. చిత్ర దర్శకుడు ఎవరు? ఇతరత్రా విషయాలేమిటనేది త్వరలోనే వెల్లడించనున్నారు. మరోవైపు సమంత నటించిన యాక్షన్ థ్రిల్లింగ్ వెబ్సిరీస్ 'సిటాడెల్: హనీ బన్ని' అమెజాన్ వేదికగా స్ట్రీమింగ్ అవుతూ అందరి ప్రశంసలు అందుకుంటోంది.

మనం మూవీ+ manammovie

# ఇది భారతీయ సినిమా గొప్పతనం

గోవాలోని పనాజీలో భారతీయ అంతర్జాతీయ సినిమా పండుగ (ఇఫ్ఫీ) వేడుకగా జరుగుతోంది. ఈ సినీ పండుగకు అగ్ర కథానాయకుడు నాగార్జున, అమలతో పాటు మరికొందరు కుటుంబసభ్యులు హాజరయ్యారు. ఈ సందర్భంగా నాగార్జున అక్కడి మీడియాతో మాట్లాడుతూ.. వేడుకలో పాల్గొనడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. 'ఈ కార్యక్రమంలో మా నాన్నగారికి నివాళి అర్పించనున్నారు. నేను ఈ ఈవెంట్కు రావడానికి ప్రధాన కారణమిదే. ఈ ఏడాది ఆయన శతజయంతిని ఇక్కడ చేయాలని నిర్ణయించడం ఆనందం కలిగించింది. నాన్న గారు నటించిన సినిమాల్లో ఏది రీమేక్ చేస్తారని నన్ను అడిగితే సమాధానం చెప్పలేను. ఆయన 251 సినిమాల్లో నటించారు. వాటిలో ఏది ఇష్టం అని అడిగినా చెప్పలేను. ఆయన సినిమాను ఏదో ఒకదాన్ని రీమేక్ చేయడానికి ప్రయత్నిస్తాను. నాకు అన్నితరాల్లోనూ అభిమానులున్నారు. అది నా గొప్పతనం కాదు.. భారతీయ సినిమా గొప్పతనం. ఇండియన్ సినిమా సంస్కృతికి పెద్దపీట వేస్తుంది' అని నాగార్జున అన్నారు. ఇక ఈ ఏడాది జరుగుతోన్న భారతీయ అంతర్జాతీయ సినిమా పండుగ (ఇఫ్ఫీ) తెలుగు వారందరికీ ప్రత్యేకం కానున్న



విషయం తెలిసిందే. భారతీయ సినిమాపై చెరగని ముద్ర వేసిన నలుగురు ప్రముఖుల శత జయంతుల సందర్భంగా వారికి నివాళులర్పిస్తూ పలు కార్యక్రమాలు నిర్వహించనున్నారు.

# రెండు సన్నివేశాలు.. మూడు రోజుల డబ్బింగ్..



రామ్చరణ్ కథానాయకుడిగా శంకర్ దర్శకత్వంలో రూపొందుతున్న పొలిటికల్ యాక్షన్ డ్రామా 'గేమ్ ఛేంజర్' కియారా అడ్వాణీ కథానాయిక ఇప్పటికే చిత్రీకరణ పూర్తి చేసుకున్న ఈ మూవీ సంక్రాంతి కానుకగా జనవరి 10న తెలుగు, తమిళ, కన్నడ, మలయాళ, హిందీ భాషల్లో విడుదల కానుంది. ఎస్జే సూర్య, శ్రీకాంత్, అంజలి కీలక పాత్రలు పోషించారు. ప్రస్తుతం నిర్మాణానంతర కార్యక్రమాలు జరుగుతున్నాయి. ఈ సందర్భంగా డబ్బింగ్ పూర్తి చేసినట్లు నటుడు ఎస్జే సూర్య పేర్కొన్నారు. ''ఇప్పుడే డబ్బింగ్ పూర్తయింది. 'గేమ్ ఛేంజర్'లోని రెండు కీలక సన్నివేశాలు చాలా ఇబ్బంది పెట్టాయి. ఒకటి గ్లోబల్స్టార్ రామ్చరణ్ గారు, మరొకటి శ్రీకాంత్ గారితో నేను చేసిన రెండు కీలక సన్నివేశాలకు డబ్బింగ్ చెప్పడానికి మూడు రోజుల సమయం పట్టింది. ఇక అవుట్ పుట్ చూస్తే.. 'దిమ్మ తిరిగి బొమ్మ కనపడింది. థియేటర్లో సినిమా చూసే ప్రేక్షకుడు పిచ్చి పిచ్చిగా ఎంజాయ్ చేస్తాడు. 'పోతారు మొత్తం పోతారు' ఈ అవకాశం ఇచ్చిన దర్శకుడు శంకర్, నిర్మాత దిల్ రాజుకు ధన్యవాదాలు. 'రామ్'పింగ్ సంక్రాంతికి కలుద్దాం'' అని ఎక్స్ వేదికగా పోస్ట్ చేశారు. ఇటీవల విడుదల చేసిన గేమ్ ఛేంజర్ టీజర్కు మంచి స్పందన వస్తోంది. ఇందులో రామ్చరణ్ రెండు విభిన్న పాత్రల్లో కనిపించనున్నట్లు ప్రచార చిత్రం చూస్తే అర్థమవుతోంది. శంకర్ ఇప్పటివరకూ టచ్ చేయని సబ్జెక్ట్తో రానున్నట్లు చిత్ర వర్గాలు చెబుతున్నాయి. ఆయన గత చిత్రాలకు ఏమాత్రం తీసిపోని విధంగా భారీదనం ప్రతి సన్నివేశంలోనూ కనిపిస్తోంది. ఇక తమన్ స్వరాలు సమకూర్చిన ఈ మూవీలో ఇప్పటికే విడుదల చేసిన 'జరగండి..', 'రా మచ్చా మచ్చా' పాటలు ట్రెండ్ అవుతున్నాయి. శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ పతాకంపై దిల్ రాజు ఈ మూవీని నిర్మిస్తున్నారు. ప్రకాష్రాజ్, నాజర్, సముద్రఖని, జయరామ్, నవీన్ చంద్ర, సునీల్, సత్య తదితరులు నటిస్తున్నారు.



# రామ్ సరికొత్తగా..

మన టాలీవుడ్ ఎనర్జిటిక్ స్టార్ రామ్ పోతినేని హీరోగా ఇపుడు తన నెక్స్ట్ సినిమాకి సిద్ధం అయ్యిన సంగతి తెలిసిందే. తన కెరీర్ 22వ చిత్రాన్ని అయితే యువ దర్శకుడు మహేష్ బాబుతో చేయనున్నాడు. మరి మేకర్స్ రీసెంట్ గానే అనౌన్స్ చేయగా నేడు ఈ చిత్రం ముహూర్త కార్యక్రమాలతో స్టార్ట్ అయ్యింది. హైదరాబాద్ లోనే చిత్ర యూనిట్ సహా టాలీవుడ్ ప్రముఖ దర్శకుల హాజరుతో ఈ కార్యక్రమాన్ని మేకర్స్ అట్టహాసంగా చేశారు.మరి ఇందులో రామ్ కొత్త లుక్స్ అదిరాయని చెప్పొచ్చు. మాస్ నుంచి మళ్ళీ చాలా రోజులకి క్లాస్ లుక్ లోకి తాను మారాడు అలాగే యంగ్ హీరోయిన్ భాగ్యశ్రీ బోర్స్ కూడా ఈ కార్యక్రమంలో పాల్గొంది. మరి ఓ ఇంట్రెస్టింగ్ సబ్జెక్టుతో తెరకెక్కనున్న ఈ చిత్రంని టాలీవుడ్ భారీ చిత్రాల నిర్మాణ సంస్థ మైత్రి మూవీ మేకర్స్ నిర్మాణం వహిస్తున్నారు. ఇక అతి త్వరలోనే షూటింగ్ మొదలు కానుండగా మరిన్ని డీటెయిల్స్ ముందు రానున్నాయి.

## 'పుష్ప-2' నుండి 'కిసిక్' సాంగుకు టైమ్ ఫిక్స్




ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ ప్రెస్టీజియస్ మూవీ 'పుష్ప-2' ప్రస్తుతం టాక్ ఆఫ్ ది నేషన్గా మారింది. ఈ సినిమాను దర్శకుడు సుకుమార్ డైరెక్ట్ చేస్తుండగా అల్లు అర్జున్ మరోసారి బాక్సాఫీస్ రికార్డులను బద్దలు కొట్టడం ఖాయమని చిత్ర యూనిట్ ధీమా వ్యక్తం చేస్తోంది. ఇక ఈ సినిమాలో ఎంతో ఆసక్తిని క్రియేట్ చేసిన స్పెషల్ ఐటెం సాంగ్లో యంగ్ బ్యూటీ శ్రీలీల డ్యాన్స్ చేస్తుండటంతో ఈ పాట కోసం ప్రేక్షకులు ఎంతో ఆతృతగా చూస్తున్నారు. అయితే, కాగా, 'కిసిక్' అనే ఈ స్పెషల్ సాంగ్ను నవంబర్ 24న సాయంత్రం 7.02 గంటలకు రిలీజ్ చేసేందుకు చిత్ర యూనిట్ రెడీ అయ్యినట్లు తాజాగా ఓ స్పెషల్ పోస్టర్ ద్వారా అనౌన్స్ చేశారు.

WANTED

రెండు తెలుగు రాష్ట్రాల్లో తనకంటూ ఓ ప్రత్యేకతను సంతరించుకున్న 'మనం' తెలుగు దినపత్రికకు ఈ క్రింది జిల్లా కేంద్రాల్లో పనిచేసేందుకు బ్యూరో, జిల్లా ఇంఛార్జీలు కావలెను. వెంటనే సంప్రదించగలరు.

జగిత్యాల ✦ పెద్దపల్లి ✦ వరంగల్ ✦ కొమురంభీం ఆసిఫాబాద్
హన్మకొండ ✦ నిజామాబాద్ ✦ ములుగు ✦ నిర్మల్
కామారెడ్డి ✦ మేడ్చల్ మల్కాజ్‌గిరి ✦ యాదాద్రి భువనగిరి

సంప్రదించాల్సిన ఫోన్‌నెంబర్
9391285007

Printed and Published by VUPPARI RAMESH KUMAR on behalf of Navatharam Publications Private Limited, Printed at Sree Seshasai Enterprises Plot No: 98/1, CIE Phase II, Gandhinagar, Quthabullapur Mandal, Medchal-Malkajgiri, Hyderabad-500037.Telangana state and Published From : Samrat Complex, Block A , Flat No : 8A, Saifabad, OPP : A G Office, Beside: Aranya Bhavan, Hyderabad, Pin : 500004, Telangana State, EDITOR: VUPPARI RAMESH KUMAR. RNI Reg No.TELTEL/2016/72952.